4th ANNIVERSARY CELEBRATIONS
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు


ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 02 ఆగస్టు, 2025 | సంపుటి : 04 / సంచిక : 181/ పేజీలు : 12 / వెల : రూ.5/-




# రాబడులు శుభసూచికం

### ఏ జులైలోనూ రానంతగా గత నెలలో జీఎస్టీ వసూళ్లు
### మొత్తం జీఎస్టీలో 14% వృద్ధి
### నికర జీఎస్టీ వసూళ్లలో 12.12% పెరుగుదల

**అమరావతి:** రాష్ట్రం ఈ ఏడాది జులైలో గతంలో ఏ జులైలోనూ లేనంత జీఎస్టీ రాబడి సాధించింది. అటు స్థూలంగా పరిశీలించినా, ఇటు నికరంగా లెక్కలు పరిగణనలోకి తీసుకున్నా ఇదే రికార్డు. 2018 నుంచి 2025 వరకు చూస్తే జీఎస్టీ స్థూల వసూళ్లు రూ.3,803 కోట్లు రాబట్టడం ఇదే మొదటిసారి. నికర జీఎస్టీ వసూళ్లు రూ.2,930 కోట్లు సాధించడమూ రికార్డే. దక్షిణాది రాష్ట్రాల్లో ఇదే అత్యధికం అని రాష్ట్ర వాణిజ్య పన్నులశాఖ ప్రధాన కమిషనర్ ఎ.కె.బాబు తెలియజేశారు. పెద్ద రాష్ట్రాలలో మనం మూడో స్థానంలో ఉన్నామన్నారు. తొలి త్రైమాసికంలో వచ్చిన ప్రతికూల ఫలితాలతో పోలిస్తే ఇది ప్రతికూలతను నిరోధించడమే కాకుండా 14% వృద్ధితో ఎగువకు దూసుకువెళ్లామని ఆయన విశ్లేషించారు. ఇవీ మైలు రాళ్లు: జీఎస్టీ నికర వసూళ్లు 2024 జులైతో పోలిస్తే గత జులైలో 12.12% మేర అధికంగా వచ్చాయి. జీఎస్టీ మొత్తం వసూళ్లలో 14% మేర వృద్ధి ఉంది. 2024 జులైతో పోలిస్తే ఈ జులైలో ఎస్‌జీఎస్‌టీ వసూళ్లు రూ.1,226 కోట్లు సాధించారు. కిందటేడాదితో పోలిస్తే ఇది 14.47% అధికం. వస్తు, సేవల వినియోగం పెరగడంతో పాటు తగిన పర్యవేక్షణ వల్ల ఈ ఫలితాలు వచ్చాయని వాణిజ్య పన్నుల శాఖ విశ్లేషిస్తోంది. ఐజీఎస్‌టీ సర్దుబాటు తర్వాత రూ.1,704 కోట్లు రాష్ట్రానికి వచ్చాయి. కిందటి ఏడాది జులైతో పోలిస్తే ఇది 10.69% అధికం. జీఎస్టీ, పెట్రోలియం ఉత్పత్తులు, లిక్కర్‌పై వ్యాట్, వృత్తి పన్ను.. ఇలా అన్నీ కలిపి 2024 జులైలో రూ.4,044 కోట్ల రాబడి సాధించగా, ఈ ఏడాది జులైలో రూ.4,493 కోట్లు వసూలయ్యాయి. అంటే 11.11% మేర వృద్ధి నమోదైంది. ఇలాంటి

..2వ పేజీలో

## చెడగొట్టడం.. పడగొట్టడం ఈజీ..

# నిలబెట్టడమే కష్టం..!!

రాష్ట్రం ఏపీ అని సీఎం చంద్రబాబు

అర్హులైన వితంతువులకు సాయం చేస్తున్నాం

- పింఛన్ల విషయంలో మన తర్వాత తెలంగాణ, కేరళ ఉన్నాయి
- పేదలకు సాయం చేస్తే కలిగే తృప్తి మరిదేంట్లోనూ రాదు
- జగన్, వైకాపా నేతల తీరుపై సీఎం ఆగ్రహం వ్యక్తం
- మందలించాల్సింది పోయి ఇంకా రెచ్చగొడతారా?
- మహిళా ఎమ్మెల్యేపైనా దూషణలకు దిగుతున్నారు



**జమ్మలమడుగు:** దేశంలోనే ఎక్కువ పింఛను ఇచ్చే రాష్ట్రం ఏపీ అని సీఎం చంద్రబాబు అన్నారు. అర్హులైన వితంతువులకు సాయం చేస్తున్నామని చెప్పారు. పింఛన్ల విషయంలో మన తర్వాత తెలంగాణ, కేరళ ఉన్నాయన్నారు. పేదలకు సాయం చేస్తే కలిగే తృప్తి మరిదేంట్లోనూ రాదని చెప్పారు. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలోని గూడెం చెరువులో చేనేత కార్మికురాలు అలివేలమ్మ ఇంటికి వెళ్లి ఆమెకు సీఎం పింఛను అందజేశారు. కుటుంబసభ్యులతో మాట్లాడి వారి బాగోగులు తెలుసుకున్నారు. అనంతరం ప్రజావేదిక వరకు సీఎం ఆటోలో వెళ్లారు. అక్కడ నిర్వహించిన సభలో చంద్రబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా జగన్, వైకాపా నేతల తీరుపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.
**మందలించాల్సింది పోయి ఇంకా రెచ్చగొడతారా?..** "మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య జరిగితే మాపై విషం చిమ్మారు. అనేక మాటలు మారుస్తూ నాపై అభాండాలు వేసి అసత్యాలు రాశారు. మహిళా ఎమ్మెల్యేపైనా దూషణలకు

..2వ పేజీలో

## హైకోర్టు న్యాయమూర్తిగా

# తుహిన్ కుమార్ గేదెల



### నియామకానికి రాష్ట్రపతి ఆమోదముద్ర
### నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్ర న్యాయశాఖ

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా న్యాయవాది తుహిన్ కుమార్ గేదెల నియమితులయ్యారు. ఈ నియామకానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదముద్ర వేయడంతో కేంద్ర న్యాయశాఖ శుక్రవారం నోటిఫికేషన్ జారీచేసింది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని కొలీజియం గత నెల 2న సమావేశమై తుహిన్ కుమార్ పేరును హైకోర్టు న్యాయమూర్తిగా నియమించే నిమిత్తం కేంద్రానికి సిఫారసు చేసింది. తుహిన్ కుమార్ నియామకంతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 30కి చేరనుంది. తుహిన్ కుమార్ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా (ప్రస్తుతం పార్వతీపురం మన్యం జిల్లా) వీరఘట్టం మండలం, కత్తులకవిటి గ్రామానికి చెందినవారు. తల్లిదండ్రులు సరోజినినాయుడు, కృష్ణమూర్తినాయుడు. తుహిన్ కుమార్ విశాఖపట్నంలో సెయింట్ ఎలోషియస్‌లో పాఠశాల విద్య, అక్కడే కృష్ణా కళాశాలలో ఇంటర్ చదివారు. న్యాయశాస్త్రం ప్రవేశాల నిమిత్తం నిర్వహించిన లాసెట్‌లో రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు పొందారు. విశాఖపట్నం ఎన్‌బీఎం న్యాయ కళాశాల నుంచి ఎల్‌ఎల్‌బీ పట్టా అందుకున్నారు. 1994 మార్చి 9న బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకున్నారు. విశాఖలోని సీనియర్ న్యాయవాది మంగు రామదాసు (ఎంఆర్‌డీ) వద్ద జూనియర్ న్యాయవాదిగా పనిచేశారు. ఏడాదిన్నర తర్వాత ప్రాక్టీసును హైదరాబాద్ హైకోర్టుకు మార్చారు. సీనియర్ న్యాయవాది కౌతూరు వినయ్‌కుమార్ ఆఫీసులో జూనియర్‌గా చేరారు. 2000-04 మధ్య హైకోర్టులో ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా పనిచేశారు. ఆ తర్వాత సీనియర్ న్యాయవాది సరసాని సత్యంరెడ్డి, న్యాయవాది సి.శ్రీనివాసబాబా ఆఫీసులకు సంబంధించిన కేసులను హైకోర్టులో వాదించారు. 2010-14 మధ్య గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ తరఫున హైకోర్టులో స్టాండింగ్ కౌన్సెల్‌గా పనిచేశారు. 2016-17లో హైకోర్టు న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సెల్‌గా పనిచేస్తున్నారు. ఆయనకు అన్ని విభాగాలకు సంబంధించిన కేసులను వాదించిన అపార అనుభవం ఉంది.



## 7 నుంచి చేనేతలకు...

# ఉచిత విద్యుత్తు

### పవర్ లూమ్స్‌కు 500, హ్యాండ్‌లూమ్స్‌కు 200 యూనిట్లు

- తాజాగా 1,08,499 మందికి వితంతు పింఛన్లు
- చెడగొట్టడం.. పడగొట్టడమే వైకాపా నైజం
- ఐదేళ్లపాటు రాష్ట్రంలో విధ్వంసానికి పాల్పడింది
- గూడెంచెరువు ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**కడప:** మగ్గాలున్న చేనేతకారులకు ఈ నెల 7 నుంచి ఉచిత విద్యుత్తు పథకాన్ని అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. పవర్ లూమ్స్‌కు 500, హ్యాండ్‌లూమ్స్‌కు 200 యూనిట్ల వరకు ఉచితంగా అందిస్తామని వివరించారు. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు మండలం గూడెం చెరువులో శుక్రవారం ప్రజావేదికలో ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు, బ్రాండ్ ఇమేజ్ పెంచేందుకు సింగపూర్ వెళ్లానని, పేదల పింఛన్ల పంపిణీలో పాల్గొనడం కోసం ముందుగానే తిరిగి వచ్చేశానని చెప్పారు. పింఛన్ల పంపిణీకి అత్యంత ప్రాధాన్యమిస్తున్నట్లు చెబుతూ.. రాష్ట్రంలో 64 లక్షలమందికి ఏటా రూ.33,000 కోట్లు వెచ్చిస్తున్నట్లు పునరుద్ఘాటించారు. తాజాగా 1,08,499 మంది వితంతు పింఛన్లకు రూ.43.40 కోట్లు ఇస్తున్నామని తెలిపారు. మహానాడు వేదికగా ఇచ్చిన హామీ మేరకు జిందాల్ ద్వారా కడపలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలిపారు. గండికోట ప్రాజెక్టును ఎన్టీఆర్ ప్రారంభించగా తాను పూర్తి చేశానని గుర్తు చేస్తూ.. హంద్రీ- నీవాను శరవేగంగా పూర్తి చేయడంతో పాటు గాలేరు- నగరి ప్రాజెక్టును కడప వరకు పొడిగిస్తామన్నారు. 'చెడగొట్టడం, పడగొట్టడం చాలా తేలిక. నిలబెట్టడమే చాలా కష్టం' అని ముఖ్యమంత్రి అన్నారు. వైకాపా పాలనలో ఐదేళ్లపాటు విధ్వంసానికి పాల్పడ్డారని విమర్శించారు. కేంద్రం అమలు చేసిన 95 ప్రాయోజిత పథకాలను నిలిపేసి రాష్ట్రానికి అన్యాయం చేశారని, వాటిని సరిచేయడానికి ఎంతో కష్టపడుతున్నామని తెలిపారు. గ్రామంలో పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి స్థితిగతులు తెలుసుకున్నారు. ఉల్సాల అలివేలమ్మకు పింఛను అందించి కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. వారింట్లో చేనేత మగ్గాన్ని పరిశీలించారు.
**సీమ పారిశ్రామికాభివృద్ధికి ప్రణాళిక...** పారిశ్రామికంగా సీమ అభివృద్ధికి పూర్తిస్థాయి ప్రణాళిక తయారు చేశామని చంద్రబాబు

..2వ పేజీలో





**వృద్ధురాలికి ఓదార్పు:** జమ్మలమడుగు మండలం వేమకుంట గ్రామానికి చెందిన వృద్ధురాలు బోయపాటి వెంకట సుబ్బమ్మ తన మనవరాలు లక్ష్మీదేవి దివ్యాంగురాలని, పింఛన్ రూ.4 వేల నుంచి రూ. 15 వేలకు పెంచి ఆదుకోవాలని సీఎంకు విన్నవించారు. కుటుంబ పోషణకు పడుతున్న కష్టాలను వివరిస్తూ చంద్రబాబును పట్టుకుని విలపించారు. ముఖ్యమంత్రి ఆమెను ఓదార్చి.. తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శ్రీధర్‌కు సూచించారు.



సూర్య



# 7 నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్తు

**(మొదటిపేజి తరువాయి)** తెలిపారు. సీమలోని ప్రాజెక్టులన్నీ నీటితో కళకళలాడుతున్నాయని, ఈ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా మార్చడానికి శ్రీకారం చుట్టామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఆర్థిక సాయాన్ని శనివారం చెల్లిస్తామని, కేంద్రం ఇచ్చే రూ.2 వేలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.5 వేలు కలిపి జమ చేస్తామని చెప్పారు.

**గండికోటలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన...** గండికోట ప్రాంతంలో అభివృద్ధి పనులకు సాస్కీ కింద రూ.78 కోట్లతో చంద్రబాబు శంకుస్థాపన చేశారు. గండికోటను అద్భుతమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేసిందని వివరించారు. ఈజ్ మై ట్రిప్, హిల్టన్ హోటల్స్ సహా వివిధ సంస్థలు ఏపీ టూరిజం కార్పొరేషన్‌తో రూ.500 కోట్ల విలువైన ఒప్పందాలు చేసుకున్నాయి. గండికోట, శ్రీశైలం, మంత్రాలయం, తిరుపతి తదితర ప్రాంతాల్లో హోటళ్ల నిర్మాణం, సాహస క్రీడలు, హైరోప్, కయాకింగ్, జెట్‌స్కీయింగ్ వంటి ఒప్పందాలు ఇందులో ఉన్నాయి. అనంతరం చంద్రబాబు గండికోట సందర్శించి పర్యాటకులతో ముచ్చటించారు. మంత్రులు సవిత, కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు ఆదినారాయణరెడ్డి, కృష్ణ చైతన్యరెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, తెదేపా కడప జిల్లా అధ్యక్షుడు



శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

**సొంత ఇలాకాలో జగన్‌కు ఝలక్...** పులివెందుల, న్యూస్‌టుడే: మాజీ సీఎం జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో పలువురు వైకాపా నాయకులు ఆ పార్టీని వీడి తెదేపాలో చేరారు. వైకాపా జిల్లా అధికార ప్రతినిధి మోడెం పుష్పనాథరెడ్డి జమ్మలమడుగు పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబు సమక్షంలో తెదేపాలో చేరారు. ఆయనతో పాటు కొత్తపల్లె సర్పంచి ప్రసాద్‌యాదవ్, పులివెందుల కౌన్సిలర్ కమలమ్మ, ఆమె భర్త శేషు కూడా తెదేపాలో చేరారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక నేపథ్యంలో తెదేపాలోకి వలసలు పెరగనున్నాయని ఆ పార్టీ నాయకులు తెలిపారు.

**ఆటో ఎక్కిన ముఖ్యమంత్రి...** ముఖ్యమంత్రి చంద్రబాబు ఆటోలో ప్రయాణించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. పింఛన్ల పంపిణీ కోసం గూడెం చెరువు గ్రామానికి వచ్చిన ఆయన తొలుత డ్రైవర్ జగదీష్ ఇంటికి వెళ్లారు. అతని కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. జగదీష్ ఆటో నడుపుతున్న విషయం తెలిసి తనకు బాడుగకు వస్తావా? అని అడిగారు. అతను సరేనడంతో తన కాన్వాయ్‌ను వదిలి ఆటోలో కూర్చున్నారు. 2 కి.మీ దూరంలోని ప్రజావేదిక వద్దకు చేరుకున్నారు. ప్రయాణ సమయంలో జగదీష్‌తో కుటుంబ పరిస్థితి గురించి ఆరా తీశారు. ఆటో దిగాక ఛార్జీ చెల్లించారు. ఉద్యోగానికి గురైన జగదీష్.. చంద్రబాబుకు పాదాభివందనం చేశారు.

## చెడగొట్టడం.. పడగొట్టడం ఈజీ..

# నిలబెట్టడమే కష్టం..!!

**(మొదటిపేజి తరువాయి)** దిగుతున్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గురించి ఇష్టానుసారంగా నోరుపారేసుకున్న వ్యక్తిని మందలించాల్సింది పోయి ఇంకా రెచ్చగొట్టేలా వ్యవహరించిన వ్యక్తి జగన్. పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే కట్టడి చేయాలి.. ఖండించాలి. నాయకుడే రెచ్చగొడితే ఇక కిందిస్థాయి నేతలు ఇష్టారాజ్యంగా మాట్లాడతారు. ప్రతిచోటా డ్రోన్లు పర్యవేక్షిస్తున్నాయి.. జాగ్రత్తగా ఉండాలి. మభ్యపెట్టి, మోసం చేసి ప్రజలకు అపోకార్యం కలిగిస్తే చర్యలు తప్పవు. సాక్షి పత్రికలో వచ్చిందని నమ్మితే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్లే.

**ఆటోలో వెళ్తున్న సీఎం చంద్రబాబు.. స్టీల్‌ప్లాంట్‌తో జమ్మలమడుగు అభివృద్ధి**

కడప స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభమయ్యాయి. 2028 డిసెంబర్ నాటికి తొలి దశ పనులను పూర్తిచేయాలని స్పష్టంగా ఆదేశాలిచ్చా. స్టీల్‌ప్లాంట్‌తో జమ్మలమడుగు ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. మంచి కార్యక్రమాన్ని చెడగొట్టడం.. పడగొట్టడం ఈజీ.. నిలబెట్టడమే కష్టం. వైకాపా హయాంలో ఐదేళ్ల పాటు విధ్వంసం చేశారు.. కేంద్ర పథకాలను నిలిపివేశారు. తల్లికి వందనం హామీని నిలబెట్టుకున్నాం.. ఏడుగురు పిల్లలున్నా ఇచ్చాం. అమెరికాకు గ్రాండ్ క్యానియన్‌లా మనకు గండికోట ఉంది. దాన్ని ఆకర్షణీయ ప్రాంతంగా తయారు చేస్తాం. అక్కడ రూ.85కోట్లతో పనులు ప్రారంభిస్తాం. శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు చేస్తాం. గతంలో గండికోట ప్రాజెక్టును ఎన్టీఆర్ ప్రారంభిస్తే నేను పూర్తిచేశా. హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు చేపట్టాం. 2024 ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి ఏడు సీట్లు గెలిచాం. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి పది సీట్లు గెలిపించేందుకు ఇక్కడి ప్రజలు సిద్ధంగా ఉన్నారు"అని చంద్రబాబు అన్నారు.

# రాబడులు శుభసూచికం

**(మొదటిపేజి తరువాయి)** సానుకూల ఫలితాలు రావడానికి పన్నులు ఎగ్గొట్టకుండా నిఘా పెంచడం, ఐజీఎస్‌టీ సర్దుబాట్లను గాడిలో పెట్టడంతో పాటు పెట్రోలియం ఉత్పత్తులపై రాబడి పెరగడం కూడా కారణమని వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కమిషనర్ బాబు విశ్లేషించారు. వృత్తి పన్నులో 55% వసూళ్లు సాధించామని పేర్కొన్నారు.

## ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం..

ఏం ఉండాలి.? ఏం ఉండకూడదు.?

**ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఆగస్టు 15 నుంచి చేపట్టబోతున్న మరో పథకం.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. దానికి సంబంధించిన గైడ్ లైన్స్ అవి.. ఇంకా ప్రభుత్వం అధికారికంగా విడుదల చేయాల్సి ఉండగా.. ఆ వివరాలు ఏంటో ఇప్పుడు ఈ స్టోరీలో తెలుసుకుందామా..**

ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులోకి రానుంది. ఇది కేవలం బస్సుల్లో ఫ్రీ ప్రయాణమే కాదు%ా% జీవన ప్రయాణంలో కొత్త




దారులు తెరవబోతున్న సంకల్పం. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల మహిళలకు ఇది ఉపశమనం. రోజూ ఉద్యోగం కోసం బయలుదేరే వర్కింగ్ ఉమెన్‌కి, గ్రామాల నుంచి వస్తున్న ప్రయాణికులకి ఇది ఒక ఊరట. నెలకు వెచ్చించే రవాణా ఖర్చు తగ్గడం ద్వారా కుటుంబ బడ్జెట్‌లో తేడా కనిపించనుంది. ఈ పథకం పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో వర్తిస్తుంది. ప్రత్యేకంగా ఎలాంటి పాస్ తీసుకోవాల్సిన అవసరం లేదు. సాధారణ గుర్తింపు కార్డు చూపించడం చాలు. ఎక్కడి నుంచి ఎక్కడికైనా ు రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణానికి అనుమతి ఉంది. అన్ని వయసుల మహిళలకూ ఇది వర్తిస్తుంది.

**ఏం చూపించాలి? ఎలా ప్రయాణించాలి?..** ఈ పథకాన్ని వినియోగించాలంటే రాష్ట్రం లేదా కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డు ఏదైనా ఒక్కటి చూపించాలి. ఆధార్, ఓటరు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు ు వీటిలో ఏదైనా చాలని అధికారులు తెలిపారు. ప్రయాణ సమయంలో టికెట్ ఇచ్చే అవకాశం ఉంది కానీ ప్రయాణికుల నుంచి చార్జ్ మాత్రం తీసుకోరు. చిన్నారులు, విద్యార్థినులు, వృద్ధుల వరకు అన్ని వయసుల మహిళలూ ఈ పథకాన్ని వినియోగించుకోవచ్చు.

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..

## సచివాలయంలో ఇకపై వాటి వాడకం నిషేధం?

**ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను**



**నిషేధించేందుకు మార్గదర్శకాలను రూపొందించింది. ఇందులో భాగంగానే ఈనెల 10 నుంచి సచివాలయానికి వాటర్ బాటిళ్ల ప్రవేశాన్ని నిషేధిస్తుంది. వాటి స్థానంలో రీయూజబుల్ స్టీల్ బాటిల్స్‌ను ప్రభుత్వమే అందజేయనుంది.**

ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించేందుకు మార్గదర్శకాలను రూపొందించింది. మొదటగా ఆంధ్రప్రదేశ్ పరిపాలన కేంద్రం రాష్ట్ర సచివాలయం నుంచే దీనికి తొలి అడుగుపడాలని నిర్ణయించింది. ఆ దిశగా కార్యాచరణను ప్రకటించింది. ఈనెల 10 నుంచి సచివాలయానికి వాటర్ బాటిళ్ల ప్రవేశాన్ని నిషేధిస్తుంది. బయట నుంచి వచ్చే వాహనాలను కూడా పూర్తిస్థాయిలో స్క్రీన్ చేసి వాటర్ బాటిల్ ఉంటే సెక్యూరిటీ సిబ్బంది వాటిని తీసేసుకుంటారు. వాటి స్థానంలో సచివాలయంలో ప్రతి ఉద్యోగికి ఒక రీ యూజబుల్ స్టీల్ వాటర్ బాటిల్ ని ప్రభుత్వమే ఇవ్వాలని నిర్ణయించింది. అలాగే క్యాంటీన్ తో పాటు అన్ని ప్రాంతాల్లో ఈ స్టీల్ బాటిల్స్ ఉంచబోతున్నారు. ఆగస్టు 15 నుంచి పూర్తిస్థాయిలో సచివాలయంలో ప్లాస్టిక్ బాటిల్ నిషేధం అమలు కాబోతోంది.

**ప్లాస్టిక్‌కు అలవాటు.. కానీ ప్రత్యామ్నాయం తప్పదు**

ప్రజలు ప్లాస్టిక్ వాడకానికి బాగా అలవాటుపడిపోయారు. చిన్న దుకాణాల నుంచి, ఆఫీసుల వరకూ ప్లాస్టిక్ లేనిదే పని జరగదన్న స్థితి. అయినా, దాని పర్యావరణ ప్రభావం దృష్టిలో ఉంచుకుని ఇప్పుడు క్రమంగా నిషేధించాలనే నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. ఒక్కసారిగా ఆపేయడమే కాదు. ప్రతిసారీ ప్రత్యామ్నాయం చూపిస్తూ అలవాట్లను మార్చే ప్రయత్నం మొదలవుతోంది. ఈ ప్రక్రియ రాష్ట్ర సచివాలయం నుంచే మొదలుకానుంది.

**సచివాలయం నుంచే మొదటి అడుగు..** ఈ ఆగస్టు 10 నుంచి ఏపీ సచివాలయంలో ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లపై నిషేధం అమలులోకి రానుంది. ఆగస్టు 15 నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించనున్నారు. వచ్చే ఏడాది జూన్ 5న పర్యావరణ దినోత్సవ సమయానికి ప్లాస్టిక్ లేని సచివాలయం, ప్లాస్టిక్ లేని రాష్ట్రం లక్ష్యంగా నిర్ణయం ఈ తీసుకున్నట్టు అధికారులు వివరించారు. ఉద్యోగులందరికీ స్టీల్ వాటర్ బాటిళ్లు పంపిణీ చేయనున్నారు. డిపార్ట్‌మెంట్స్ అంతటా రీయూజబుల్ బాటిళ్లు అందుబాటులో ఉంచుతారు. విజిటర్లు ఎక్కువగా వచ్చే ప్రాంతాల్లో భద్రతా పరిశీలనలతోపాటు %ా% ప్లాంట్లు ఏర్పాటు మీద దృష్టి పెట్టనున్నారు. బయట నుంచి నీళ్ల బాటిళ్లు తీసుకురావడాన్ని పూర్తిగా నియంత్రించనున్నారు. కట్టుదిట్టమైన స్క్రీనింగ్ అమలవుతుంది.

**ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా ఉద్యమం కావాలి...** మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ "ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ వ్యతిరేక ఉద్యమాలు నడుస్తున్నాయి. మన రాష్ట్రం ఆ దిశగా ముందడుగు వేస్తోంది. ప్లాస్టిక్ వల్ల జరిగే హాని అందరికీ అర్థమైంది. ప్రజలు మార్పు వైపు అడుగుపెట్టి తీరాల్సిందే. ప్రత్యామ్నాయాలు చూపిస్తే వారూ సహకరిస్తారు. వచ్చే సంవత్సరం పర్యావరణ దినోత్సవానికి 'ప్లాస్టిక్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్'ని లక్ష్యంగా పెట్టుకున్నాం" అని తెలిపారు. ఇప్పటికే ఈ ఏడాది జనవరి నుంచి ప్రతి మూడో శనివారం 'స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం జరుగుతోందని తెలిపారు. ఇదే తాత్త్వికతతో ప్లాస్టిక్ నిషేధానికి జాగ్రత్తలు ప్రారంభించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.

## 71వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను

# ప్రకటించిన కేంద్రం..

**71 జాతీయ చలనచిత్ర పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది**

**తాజాగా 71వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను ప్రభుత్వం అనౌన్స్ చేసింది**

**ఉత్తమ చిత్రంగా భగవంత్ కేసరి**

నాన్ ఫీచర్ ఫిల్మ్స్ కేటగిరి.. 115 ఫిల్మ్స్ 22 లాంగ్వేజ్, 15 అవార్డ్ కేటగిరీస్

స్పెషల్ మెన్షన్.. క్రానికల్ ఆఫ్ ది ప్యాడీ మ్యాన్ (మలయాళం) ఎమ్ కే రామ్ దాస్ ది సీ అండ్ సెవెన్ విలేజెస్ (ఒడియా).. హిమన్షు శేఖ్రా ఖౌతా డైరెక్టర్

బెస్ట్ స్క్రిప్ట్.. సన్ ఫ్లవర్స్ వర్ ది ఫస్ట్ వన్స్ టు నో (కన్నడ) చిదానంద నాయక్

బెస్ట్ వాయిస్ ఓవ 71 జాతీయ చలనచిత్ర పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. గత ఏడాది ప్రతిభ కనబరిచిన నటులకు, దర్శకులకు, చిత్రాలకు కేంద్ర ప్రభుత్వం అవార్డులను ప్రకటించింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ నటుడు/నటి, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ సంగీత దర్శకుడు, ఉత్తమ సహాయ నటుడు/నటి, ఉత్తమ బాల నటుడు, ఉత్తమ రచయిత, ఉత్తమ




సాంకేతిక విభాగాలకు అవార్డులను ప్రకటించింది కేంద్రం.

ప్రతి ఏడాదిలానే ఈ ఏడాది కూడా జాతీయ చలనచిత్ర పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. చలన చిత్రాల్లో ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకున్న సినిమాలకు అవార్డులు అనౌన్స్ చేశారు. ఈ అవార్డులను డైరెక్టరేట్ ఆఫ్ ఫిల్మ్ ఫెస్టివల్స్ నిర్వహిస్తుంది. 1954లో ప్రారంభమైన ఈ అవార్డులు సినిమాల్లో వైవిధ్యం, సృజనాత్మకత, సాంస్కృతిక ప్రాముఖ్యత బట్టి అందజేస్తారు. తాజాగా 71వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను ప్రభుత్వం అనౌన్స్ చేసింది. 2023లో విడుదలైన సినిమాలకు అవార్డులు 71జాతీయ చలనచిత్ర పురస్కారాలను ప్రకటించింది కేంద్రం. 22 భాషల్లో 115 సినిమాలు వీక్షించిన జ్యూరీ అవార్డులను అనౌన్స్ చేసింది. బెస్ట్ తెలుగు మూవీ : భగవంత్ కేసరి, బెస్ట్ తమిళ్ మూవీ : పార్కింగ్ , బెస్ట్ పంజాబీ మూవీ: గొడ్డే గొడ్డే చా, బెస్ట్ ఒడియా మూవీ : పుష్కర్, బెస్ట్ మలయాళం మూవీ: ఉల్లొజుకు, బెస్ట్ కన్నడ మూవీ : కాందీలు , బెస్ట్ హిందీ మూవీ : కథల్ , బెస్ట్ గుజరాతీ మూవీ : వాష్ , బెస్ట్ బెంగాలీ మూవీ : డీప్ ఫ్రిడ్జ్, బెస్ట్ యాక్షన్ డైరెక్షన్ : హనుమాన్ ( తెలుగు ). బెస్ట్ సాంగ్ : బలగం (తెలుగు). బెస్ట్ స్క్రీన్ ప్లే రైటర్ : బేబీ మూవీ ( సాయి రాజేష్ ), బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్‌గా డైరెక్టర్ సుకుమార్ కూతురు సుకృతి వేణి ఎంపికైంది. ఉత్తమ నటి : రాణీముఖర్జీ.

**నాన్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరి..** 115 ఫిల్మ్స్ 22 లాంగ్వేజ్, 15 అవార్డ్ కేటగిరీస్

స్పెషల్ మెన్షన్.. క్రానికల్ ఆఫ్ ది ప్యాడీ మ్యాన్ (మలయాళం) ఎమ్ కే రామ్ దాస్ ది సీ అండ్ సెవెన్ విలేజెస్ (ఒడియా).. హిమన్షు శేఖ్రా ఖౌతా డైరెక్టర్

బెస్ట్ స్క్రిప్ట్.. సన్ ఫ్లవర్స్ వర్ ది ఫస్ట్ వన్స్ టు నో (కన్నడ) చిదానంద నాయక్

**బెస్ట్ వాయిస్ ఓవర్:** ది క్రీక్డ్ జాక్ (ఇంగ్లీష్).. ఎక్స్‌ప్లోరింగ్ ది ట్రీ ఆఫ్ విషెస్ (హరికృష్ణన్ ఎస్)

**బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్:** ది ఫస్ట్ ఫిల్మ్ (హిందీ) ప్రణీల్ దేశాయ్

**ఎడిటర్:** మూవింగ్ ఫోకస్ (ఇంగ్లీష్) నీలాద్రి రాయ్

**బెస్ట్ సౌండ్ డిజైన్:** ధున్దగిరి కే ఫూల్ (హిందీ) శుభరన్ సేన్ గుప్తా

**బెస్ట్ సినిమాటోగ్రఫీ:** లిటిల్ వింగ్స్ (తమిళ్) శరవణముత్తు సౌందరపాండి, మీనాక్షి సోమన్

**బెస్ట్ డైరెక్షన్:** ది ఫస్ట్ ఫిల్మ్ (హిందీ) డైరెక్టర్ పియూష్ ఠాకూర్

**బెస్ట్ షార్ట్ ఫిల్మ్:** గిద్ధ్ ది స్కావెంజర్ (హిందీ) మనిష్ సైని డైరెక్టర్

**బెస్ట్ నాన్ ఫీచర్ ఫిల్మ్ ఎన్విరాన్మెంటల్:** ది సైలెంట్ ఎకాడిమిక్ (హిందీ) డైరెక్టర్ అక్షత్ గుప్తా

**బెస్ట్ డాక్యుమెంటరీ:** గాడ్ వల్చర్ అండ్ హ్యూమన్ (ఇంగ్లీష్, తెలుగు, హిందీ) రిషిరాజ్ అగర్వాల్

**బెస్ట్ ఆర్ట్స్ కల్చర్ ఫిల్మ్:** టైమ్ లెస్ తమిళనాడు (ఇంగ్లీష్) కామాఖ్య నారాయణ్ సింగ్ డైరెక్టర్, నిర్మాత సెలబ్రిటీస్ మేనేజిమెంట్ ప్రై లిమిటెడ్, సంజిబ్ పరసార్

**బెస్ట్ బయోగ్రాఫికల్/హిస్టారికల్:** మా బౌ మా గాన్ (ఒడియా) లెంటినా ఓ (ఇంగ్లీష్)

**బెస్ట్ డెబ్యూ డైరెక్టర్:** మా: ది స్పిరిట్ డ్రీమ్స్ ఆఫ్ ఛ్రా (మిజో) శిల్పిక బోర్డోలోయ్

బెస్ట్ నాన్ ఫీచర్ ఫిల్మ్: ఫ్లవరింగ్ మ్యాన్ (హిందీ) సౌమ్యాజిత్ ఘోష్ దస్తిదార్

## నర్సరీ స్కూల్ ఫీజులు రూ. 2.5 లక్షలు..!


**జోక్ కాదు ఈ ప్రూఫ్ చూడండి..**

హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ పాఠశాల నర్సరీ విద్యార్థులకు రూ.2.5 లక్షల ఫీజు విధించడం తీవ్ర వివాదానికి దారితీసింది. ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ట్యూషన్, అడ్మిషన్, ఇతర ఫీజుల తో కలిపి మొత్తం రూ.2.5 లక్షలకు పైగా చెల్లించాల్సి ఉంటుంది.

**నర్సరీ స్కూల్ ఫీజులు రూ. 2.5 లక్షలు..!**

**జోక్ కాదు ఈ ప్రూఫ్ చూడండి..**


మంచి విద్య కోసం ఎంత ఖర్చు చేసినా అయినా పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చేరుస్తున్నారు తల్లిదండ్రులు. కానీ ఇటీవలి రోజుల్లో, ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీ



విపరీతంగా పెరిగిపోతుంది. ఫీజుల సాకుతో భారీగా డబ్బులు వసూలు చేస్తున్నాయి. ప్రైవేట్ పాఠశాలల ఫీజులు ఏటా పెరుగుతున్నాయి. తాజాగా నర్సరీ విద్యార్థికి ఏకంగా రూ.2.5 లక్షల ఫీజుకు సంబంధించిన రసీదు వైరల్ అవుతోంది. అది కూడా మన హైదరాబాద్‌లోని ఓ స్కూల్ ఇంత భారీ ఫీజు కేవలం నర్సరీ విద్యార్థులకు వసూలు చేస్తోంది. @talk2anuradha అనే ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో పోస్ట్ చేసిన ఫోటోలో నర్సరీ పిల్లల ఫీజుల గురించి ప్రస్తావించబడింది. 2025–26 విద్యా సంవత్సరానికి నర్సరీ పిల్లలకు వార్షిక పాఠశాల ఫీజులు రూ.2.5 లక్షలు. %ారిజుణ% నేర్పుకోవడానికి నెలకు రూ.21,000 చెల్లించాలని శీర్షిక చెబుతోంది. పోస్ట్‌లో పాఠశాల ఫీజుల గురించి వివరంగా ప్రస్తావించబడింది. ట్యూషన్ ఫీజు: రూ.47,750, అడ్మిషన్ ఫీజు: రూ.5,000, ప్రారంభ ఫీజు: రూ.12,500, తిరిగి చెల్లించదగిన డిపాజిట్: రూ.10,000 అని ఉంది. మొత్తం కలిపి నాలుగు వాయిదాలలో మొత్తం రూ.2,51,000 ఫీజు చెల్లించాలి. మిగిలిన ఫీజు ఫ్రీ–ప్రైమరీ %××%: రూ.2,72,400, తరగతులు %×% నుండి %××% వరకు: రూ.2,91,460, తరగతులు %×××% నుండి %ు% వరకు: రూ.3,22,350 ఫీజులు ఉన్నాయి. జూలై 30న ఈ ఫోటో పోస్ట్ చేశారు. దీనిపై తల్లిదండ్రులు, నెటిజన్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పింఛన్ పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న
# టీడీపీ ఇంచార్జ్ కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి

రైల్వే కోడూరు ఆగస్టు01 సూర్య న్యూస్: పుల్లంపేట మండలం రెడ్డిపల్లి గ్రామంలో రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్



ముక్కా రూపానంద పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రూపానంద రెడ్డి లబ్ధిదారులకు పింఛన్ కార్డులు అందజేశారు ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వృద్ధులు వికలాంగులు వితంతువులు లాంటి వారికి నిత్యం ఉపాధి సహాయంగా ఈ పింఛన్లు అందుతాయని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ నిజమైన అవసరంలో ఉన్న ప్రతి అర్హుడికి భరోసా అందేలా చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడతాయి అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నేతలు గ్రామస్తులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గండి క్షేత్రం మార్గంలో భక్తులకు
# పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం

**మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు**

వేంపల్లె ఆగస్టు 01సూర్య న్యూస్ : శ్రావణ మాసం రెండవ శనివారం సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వేంపల్లి మానవత స్వచ్ఛంద సేవా



సంస్థ మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు తెలిపారు. గండి క్షేత్రంలోని వీరాంజనేయ స్వామి దేవస్థానము నందు శ్రావణమాసం రెండవ శనివారం సందర్భంగా ఆలయానికి వేలాదిమంది భక్తులు తరలివస్తారని తెలిపారు. వందలాది మంది భక్తులు ఆంజనేయ స్వామి ని దర్శించుకునేందుకు భక్తి, శ్రద్ధలతో కాలినడకన గండిక్షేత్రం కు చేరుకుంటారని తెలిపారు. భక్తుల ఆకలి తీర్చేందుకు గండి క్షేత్రం మార్గ మధ్యలోని వీరన్నగట్టుపల్లె క్రాస్ రోడ్డు వద్ద ఉన్న కాశిరెడ్డి నాయన గుడి వద్ద మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తన సొంత నిధులతో శనివారం మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మానవత మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర్ బాబు తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అన్నదాన కార్యక్రమంలో వేంపల్లె మానవతా చైర్మన్ చక్రపాణి రెడ్డి, కో - చైర్మన్ కావలి కృష్ణ తేజ , రీజినల్ చైర్మన్ చల్లా బాలాజీ , కార్యవర్గ సభ్యులు, మానవతా డైరెక్టర్ బోర్డు సభ్యులు, అడ్వైజర్ బోర్డు సభ్యులు, మానవత కుటుంబ సభ్యులు పాల్గొంటారని మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు తెలిపారు.

## మదర్స్ మిల్క్ బ్యాంకును...
# సద్వినియోగం చేసుకోండి

**:పి.పి.యూనిట్ వైద్యులు**

గుంతకల్లు ఆగస్టు 01 సూర్య న్యూస్: ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు -2025 ఆగస్టు 01 నుండి 07 వరకు జరుగును ఇందులో భాగం గా ఏరియా ఆసుపత్రి , పీపీ యూనిట్



వైద్యులు డాక్టర్ గంగాధర్ , అరుణ, హరిత , లక్ష్మీ దేవి హెల్త్ సూపర్వైజర్,ఆశ కార్యకర్తలు మరియు వేణు గోపాల్ ఆరోగ్య విద్యా బోధకులు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.పి.పీ యూనిట్ వైద్యులు మాట్లాడుతూ తల్లి పాలలో ఉన్న పోషక విలువలు మరియు తల్లి పాల ప్రాముఖ్యతను బాలింతలు మరియు గర్భవతులకు పీపీ యూనిట్ గుంతకల్లు వైద్యులు వివరించారు. బిడ్డ పుట్టిన గంటలో తల్లి యొక్క పసుపు పాలు (ముర్రు పాలు) అమృతం లాంటివి.మొదటి 6 నెలలు తల్లి పాలు మాత్రమే శిశువుకు సంపూర్ణ ఆహారం అని, తల్లి పాలు బిడ్డను వ్యాధుల నుండి కాపాడుతుంది అని తెలియజేశారు. జిల్లా సర్వజన ఆసుపత్రిలో ప్రతిష్ఠాత్మకంగా మదర్స్ మిల్క్ బ్యాంక్ ను ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించాలని,అవసరమైన ఉపయోగించు కోవాలని తెలిపారు. మరియు బ్రెస్ట్ ఫీడింగ్ ప్రమోషన్ చేస్తాము అని ఆరోగ్య సిబ్బంది మరియు ఆశ కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన
# 19 వార్డ్ ఇంచార్జ్ కోడూరు జగదీష్

నంద్యాల ఆగస్టు 01 సూర్య న్యూస్ : మంత్రివర్యులు నంద్యాల ఎమ్మెల్యే ఎన్ఎండి ఎమ్మెల్యే ఫరూక్ ఆదేశాలతో 19వ వార్డు పొన్నాపురం లో చేపట్టిన ఎన్టీఆర్ భరోసా





పింఛన్ల పంపిణీ కార్యక్రమం నంద్యాల నియోజకవర్గంలో శుక్రవారం ఉదయం మంత్రివర్యులు ఫరుక్ ఆదేశాల ప్రకారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని 19 వార్డ్ లో ఇన్చార్జ్ కోడూరు జగదీష్ ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని సచివాలయం సిబ్బంది ఉదయం 6 గంటల నుండి పెన్షన్ దారుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. పెన్షన్ తీసుకుంటూ భర్త మరణించిన తరువాత మరణించిన వ్యక్తి యొక్క పెన్షన్ భార్యకు ఇవ్వడం జరిగిందన్నారు. పెన్షన్ తీసుకున్న ప్రతి ఇంటి దగ్గర పెన్షన్ దారుడు ప్రభుత్వ పనితీరును అభినందించారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు కంభగొని తిరుమలగౌడ్ కత్తి నాగభూషణం జగతి శేఖర్ రాముడు నాగార్జున రాఘవ సుబ్రమణ్యం టీడిపి నాయకులు కూటమి నేతలు కార్యకర్తలు, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా లక్ష మందికి స్పౌజ్ పింఛన్లు మంజూరు :యార్లగడ్డ

గన్నవరం ఆగస్టు 01 సూర్య న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 1.09 లక్షల మంది వితంతువులకు స్పౌజ్ పింఛన్లను ఈనెల నుండి పంపిణీ చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం మండలం ముస్తాబాద గ్రామంలో శుక్రవారం ఉదయం కొత్తగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా స్పౌజ్ పింఛన్ లను ఎమ్మెల్యే యార్లగడ్డ చేతుల మీదుగా లబ్ధిదారులు అందించారు. పింఛన్ల పంపిణీ సందర్భంగా గ్రామానికి వచ్చిన యార్లగడ్డకు నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. లబ్ధిదారులను, స్థానికులను ఆప్యాయంగా పలకరించిన యార్లగడ్డ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నెల ఒకటో తేదీనే పింఛన్లను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఒకటవ తేదీ పబ్లిక్ హాలిడే అయితే ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము ఇంటి వద్దకు వెళ్లి అందిస్తూ వారికి ఆసరాగా నిలుస్తున్నామన్నారు. ఆగస్టు నెలలో 2,750 కోట్ల రూపాయలు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల రూపంలో లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు ఆయన వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, సింగపూర్ పర్యటన ద్వారా రాష్ట్రానికి పెద్ద





ఎత్తున పెట్టుబడులను తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్ష వైసీపీ కుట్రలు చేయడం శోచనీయమన్నారు. అభివృద్ధి నిరోధకులుగా మారిన ప్రతిపక్ష పార్టీ నాయకులను రాజకీయాల నుంచి బహిష్కరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అన్ని రంగాల్లో గన్నవరం నియోజకవర్గాన్ని ముందుకు తీసుకు వెళ్ళేందుకు శక్తి వంచన లేకుండా ప్రయత్నిస్తున్నట్లు ఈ సందర్భంగా యార్లగడ్డ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యనారాయణ ప్రసాద్ (సూర్యం), నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణ, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, పిఏసిఎస్ అధ్యక్షులు మేడేపల్లి రమ, బోడపాటి రవికుమార్, గ్రామ టీడీపీ అధ్యక్షులు కడియాలా రాజశేఖర్, మల్లికార్జునరావు, జనసేన నాయకులు చీమట రవివర్మ, ఎండిఓ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పథకం పింఛన్ల పంపిణీ

హిందూపురం ఆగస్టు01సూర్య న్యూస్ : స్థానిక పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద వితంతు స్పౌస్ కేటగిరీలో పింఛన్లు 221 విడుదలైనాయి. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్



పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ శ్రీకంఠపురం, మోడల్ కాలనీ 1 %డ% 2 నందు ఒక్కొక్కరికి రూ.4 వేల చొప్పున నగదు అందజేసారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ పింఛన్ తీసుకునే భర్తలను కోల్పోయిన మహిళలను ఈ కొత్త లబ్ధిదారులు స్పౌస్ పెన్షన్ కేటగిరీ జాబితాలో చేర్చడం వలన ఎంతో మంది నిరుపేద వితంతు మహిళలకు ఆర్థికంగా అండగా నిలవనుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే క్రొత్త పెన్షన్ లను విడుదల చేయనుంది. క్రొత్త పెన్షన్ ల ద్వారా మరింత మంది లబ్ధిపొందనున్నారని పేర్కొన్నారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు గిరీష్ కుమార్, అంజలి రెడ్డి, రహమత్ బీ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, తిమ్మయ్య, కదిరప్ప, మంగేష్, వెంకటేష్, అంజి, గంగాధర్, లింగేష్, మహేష్, లోకేష్, మజీద్ ఖాన్, నాగేష్, దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ చేసిన మాజీ పార్లమెంటు కార్యదర్శి
# అనుమలగుండం చంద్రమోహన్


రైల్వే కోడూరు ఆగస్టు 01 సూర్య న్యూస్: ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామంలో మాజీ రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి అనుమలగుండం చంద్రమోహన్



తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కల్లా చలపతి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ పెన్షన్ గ్రామస్తులకు ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రూపానంద రెడ్డి సతీమణి వరలక్ష్మి సాయి విశాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్ పంచాయతీ సెక్రెటరీ భాను నారదాను సుబ్బరాయుడు మంగరాపు గంగయ్య, వార్డ్ మెంబర్ పుల్లగంటి శ్రీనివాసులు,ఐతల సుబ్బరాజు, స్కూల్ చైర్మన్ మణి, తెలుగుదేశం పార్టీ కూటమి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## తులసిరెడ్డి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు

వేంపల్లె ఆగస్టు 01సూర్య న్యూస్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి 75 వ పుట్టిన రోజు సందర్భంగా వేంపల్లె పట్టణంలోని ఆయన స్వగృహంలో తులసి రెడ్డి ని



కలిసి జర్నలిస్టులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువ, పూలదండలతో తులసిరెడ్డి ని సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే గొప్ప నాయకుడు తులసిరెడ్డి అని వారు అన్నారు. తులసిరెడ్డి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో జర్నలిస్టులు ఓబులరెడ్డి రాజశేఖర్ రెడ్డి , గఫార్ , కేపి వెంకట రమణ, బీగాల రామకృష్ణ , సింగపూర్ సుబ్బారెడ్డి ,అమర్ నాథ్ రెడ్డి ,దొంతు సతీష్ ,శ్రీనివాసులు రెడ్డి తదితరులు ఉన్నారు.

## సిపిఐ 24వ జిల్లా మహాసభలను
# జయప్రదం చేయండి

నందవరం ఆగస్టు 01 సూర్య న్యూస్ : ఆగస్టు 9 10 తేదీలలో కర్నూలులో జరుగు 24 వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన గౌడ్ ,మండల కార్యదర్శి గిడ్డయ్య, అన్నారు. శుక్రవారం



నందవరంలో జిల్లా మహాసభలకు సంబంధించిన గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .కమ్యూనిస్టు పార్టీ ప్రజా సమస్యల కోసం నిత్యం పోరాటం చేస్తూ ప్రజల పక్షాన నిలుస్తుందని, మన భారత దేశంలో సాగునీరు త్రాగునీరు విద్యుత్ రోడ్లు మొదలైన మౌలిక సమస్యలతో పాటు విద్యా వైద్యం పలు రంగాల అభివృద్ధి కోసం పోరాటం చేస్తుందని వారు తెలిపారు . దున్నేవానికి భూమి హక్కు రావాలని మిగులు భూములు పంచిన ఘనత సిపిఐదే అని, ఇండ్ల స్థలాలు లేని నిరుపేదల కోసం ఇవ్వాలని ఇంటి స్థలాలు ఇవ్వాలని పోరాటాలు చేస్తుందని అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వానికి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని పోరాటాలు చేస్తూనే ఉందని వారు తెలిపారు సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కర్నూలు జిల్లాలో 24వ జిల్లా మహాసభలు జయప్రదం కోసం రైతులు వ్యవసాయ కూలీలు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మునిస్వామి, రామలింగడు ,మల్లేష్, తిమ్మప్ప, బడే సాబ్, రామాంజిని, తదితరులు పాల్గొన్నారు.

## సి.సి.ఆర్.టి. ప్రశంస పత్రం అందుకున్న
# ఉపాధ్యాయురాలు

**కన్నూరి కళ్యాణికి అభినందనలు తెలిపిన ఎంఈఓ, ఉపాధ్యాయ బృందం**

తూర్పుగోదావరి /సీతానగరంజూలై 31సూర్య న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలానికి చెందిన కూనవరం మోడల్ ప్రాథమిక పాఠశాలలో పి.ఎస్.హెచ్.ఎం.గా విధులు నిర్వహిస్తున్న స్కూల్



అసిస్టెంట్ (ఇంగ్లీషు) కన్నూరి కళ్యాణి సి.సి. ఆర్.టి. (సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కల్చరల్ రిసోర్సెస్ అండ్ ట్రైనింగ్) నుంచి ప్రశంస పత్రం అందుకున్నారు. హైదరా బాద్లోని సి.సి.ఆర్.టి. ప్రాంతీయ శిక్షణా కేంద్రంలో జూలై 9వ తేదీ నుండి 29వ తేదీ వరకు నిర్వహించిన శిక్షణలో దేశవ్యాప్తంగా ఏడురాష్ట్రాలకు చెందిన సుమారు 40 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సంగీతం, నాటకం, చేతివృత్తులు, హస్తకళలు తదితర సాంస్కృతిక అంశాలపై శిక్షణ పొందారు. ఈ శిక్షణలో కళ్యాణి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేతి వృత్తి కళాకారుల జీవన స్థితిగతులు అనే అంశంపై ప్రాజెక్టు సమర్పించగా, ఢిల్లీలోని సి.సి.ఆర్.టి. శాఖాధిపతి రాహుల్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ భారతదేశ సాంస్కృతికవారసత్వపరిరక్షణలో"ఉపాధ్యాయుల పాత్ర కీలకం. విద్యార్థుల్లో ఆసక్తి రేకెత్తించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది" అని పేర్కొన్నారు.కళ్యాణిని అభినందించిన ఎంఈఓ, స్వామినాయక్, కూనవరం హైస్కూల్ హెడ్మాస్టర్ వెంకన్న, ఉపాధ్యాయ బృందం, ఎస్ఎంసి సభ్యులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన కూటమి నాయకులు

**అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందజేస్తున్న కూటమి ప్రభుత్వం**

**ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలతో సీతారామపురం మండలంలో చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం**

సీతారామపురం ఆగస్టు 01 సూర్య న్యూస్: మండలంలో శుక్రవారం ఉదయం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల ప్రకారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని సీతారామపురం మండల కూటమి నాయకులు ప్రారంభించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్నిఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు సచివాలయం సిబ్బంది ఉదయం 6 గంటల నుండి పెన్షన్ దారుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. పెన్షన్ తీసుకుంటూ భర్త మరణించిన తరువాత మరణించిన వ్యక్తి



యొక్క పెన్షన్ భార్యకు ఇవ్వడం జరిగిందన్నారు. పెన్షన్ తీసుకున్న ప్రతి ఇంటి దగ్గర పెన్షన్ దారుడు ప్రభుత్వ పనితీరును అభినందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయిప్రసాద్, మండల క్లస్టర్ ఇంచార్జ్ వెంగళ శెట్టి వెంకటేశ్వర్లు,మాజీ మండల ఉపాధ్యక్షుడు సోమనబోయిన రాజశేఖర్, మండల జనసేన నాయకులు భోగినేని కాశిరత్తయ్య (గాంధీ), టిడిపి మండల యువ నాయకుడు పసుపులేటి వికాస్ బాబు (విక్కీ), టిడిపి సీనియర్ నాయకులు పెద్ద గౌస్,దేవర వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి రమణయ్య, తోట ఏడుకొండలు, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## రాష్ట్ర వ్యాప్తంగా చంద్రన్న

# పెన్షన్ల పండుగ

**చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన ఎమ్మెల్యే విజయచంద్ర**

**నూతనంగా మంజూరు చేసిన 80 వితంతు పెన్షన్లు**

**పార్వతీపురం ఆగస్టు 01 సూర్య న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా చంద్రన్న పెన్షన్ల పండుగ వైభవంగా జరుగుతోందని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పేర్కొన్నారు. ప్రభుత్వం పార్వతీపురంకు నూతనంగా మంజూరు చేసిన 80 వితంతు పెన్షన్లను శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఉదయం ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. లబ్ధిదారులతో మాట్లాడి ప్రభుత్వం అందించిన సంక్షేమ కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులతో కలిసి చంద్రబాబు చిత్రపటానికి ఎమ్మెల్యే విజయచంద్ర క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1 న ఒక్కరోజే లక్ష మందికి కొత్తగా వితంతు పెన్షన్లు మంజూరు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా పెద్ద మొత్తంలో పెన్షన్ డబ్బులు అందజేస్తున్నామని చెప్పారు. 2021 నుండి వైసిపి ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన వితంతులకు కూడా కూటమి ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే ప్రపంచంలో ఏ దేశంలోనూ లేని విధంగా పి 4 విధానం ద్వారా పేదలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పించారని ఆ ప్రక్రియ మంచి ఫలితాన్ని ఇస్తుందని వెల్లడించారు. గత వైసిపి ప్రభుత్వం అన్ని వర్గాలను వేధిస్తే చంద్రబాబు ప్రభుత్వం అన్ని వర్గాలను ఆదరిస్తుందని స్పష్టం చేశారు అభివృద్ధి సంక్షేమ రంగాలను సమపాళ్లల్లో అమలు చేస్తూ దేశంలోనే ఏపీని, నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,మెప్మా ఎండి, కౌన్సిలర్స్, టిడిపి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు






## వైఎస్ఆర్ కాంగ్రెస్ పాలనలో మాఫియా రాజ్యం

**ఇసుక మద్యం దోపిడీపై దేవినేని ఉమా సంచలన ఆరోపణలు**

**ఎన్టీఆర్ బ్యూరో ఆగస్టు 01సూర్య న్యూస్ :** జిల్లా లోని విజయవాడ టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు గత ఐదేళ్ళ జగన్ రెడ్డి హయాంలో జరిగిన ఇసుక, మద్యం మాఫియా మళ్లీ విరుచుకుపడ్డారు. ఆయన మీడియాతో మాట్లా డుతూ ఇసుక, మద్యం రంగాల్లో గత ఐదేళ్లలో చోటు చేసుకున్న భారీ అవినీతిని ఆవిష్కరించారు. వైసీపీ హ యాంలో స్కాములు దాపరికం లేకుండా జరిగాయంటూ, వాస్తవాలతో కూడిన ఆరోపణలు చేశారు. ఒకవైపు ఇసుక దోపిడీ, మరోవైపు మద్యం దందా... ఇది వైఎస్ జగన్ హయాంలో జరిగిన రాజకీయ మాఫియాకు స్పష్టమైన ఉదాహరణ. ఇసుక అక్రమ తవ్వకాలపై సిట్, ఉపగ్రహ చిత్రాల ఆధారంగా వెల్లడి జరిగింది. ఇప్పటి వరకు 1.22 కోట్ల టన్నుల అక్రమ తవ్వకాలు బహిర్గతమయ్యాయి. ఇంకా 2.69 కోట్ల టన్నుల వివరాలు తేలాల్సి ఉంది.మొత్తం విలువ రూ. 4,000 కోట్లకు పైగా ఉంటుంది.అని ఉమా పేర్కొన్నారు.వైవీ సుబ్బారెడ్డి పై బాంబు ఆరోపణలు:ఇసుక దోపిడీకి వైవీ సుబ్బారెడ్డి, అతని కుమారుడు, వారి ముఠా కీలక పాత్ర పోషించారని ఆరోపించారు. వీరిపై సిట్ విచారణ జరిపించాలని, వారి అమెరికాలో ప్రారంభించిన రియల్ ఎస్టేట్ వ్యాపారాలు విచారించాలని ఉమా డిమాండ్ చేశారు.హైదరాబాద్ నుండి విశాఖ వరకూ స్కామ్ ల వలయం.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌లో ప్రభుత్వ భూములు కారుచౌకగా కొట్టేసి విల్లాలు, అపార్ట్‌మెంట్లు కట్టారు. గత ఐదేళ్లు జగన్ అండతో విశాఖలో వందల ఎకరాలు కొని ఇసుక, లిక్కర్ స్కాములు చేసారన్నారు. ఒక్క కృష్ణా జిల్లాలోనే నెలకు రూ. 22 కోట్లు తాడేపల్లి ప్యాలెస్‌కు కప్పం కట్టారు అంటూ ఉమా తీవ్రంగా విమర్శించారు.కంటైనర్ల ఖరారు ఏదీ పెట్టెలు పెట్టెలుగా డబ్బు తరలించారు. ఆ డబ్బు కంటైనర్లు ఎక్కడికి వెళ్లాయి? బెంగళూరు ప్యాలెస్‌లో ఎంతెంత నల్లధనం దాచారో తేలాలి. ప్రజల ఆస్తులను దోచిన వారిని శిక్షించాల్సిన అవసరం ఉంది,అని ఉమా పేర్కొన్నారు.



**జగన్ వ్యాఖ్యలపై తీవ్ర స్పందన:** దేవినేని ఉమా జగన్ మోహన్ రెడ్డి చేసిన కొన్ని వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. “మంత్రుల ఇళ్ళపై మా వాళ్ళను పంపిస్తాం, హత్యలు మొదలుపెడతాం అంటూ జగన్ మాటలు మాట్లాడతారా? ప్రజాస్వామ్యంలో ఇటువంటి మాటలు ఓ నాయకుడికి తగవన్నారు. ఇలాంటి పిచ్చి ప్రేలాపనలు మాట్లాడే 11 సీట్లకు పరిమితమయ్యారని విమర్శించారు.ఇసుక, మద్యం స్కాంలపై ఆయన చేసిన ఆరోపణలు తీవ్ర స్థాయిలో చర్చనీయాంశమవుతున్నాయి. ఆయన డిమాండ్ చేసిన విచారణలు జరిగితే, గత ప్రభుత్వ పాలనలో జరిగిన అక్రమాలపై మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## గ్యాస్ బండలు మరియు వాహనాల చోరీ

**కేసులలో ముగ్గురు అరెస్ట్**

**కొవ్వూరు ఆగస్టు 01 సూర్య న్యూస్ :** జిల్లాలోని కొవ్వూరులో మరియు నిడదవోలు మండలంలోని సమిశ్ర గూడెం లో ఉన్న పోలీస్ స్టేషన్ పరిధిలో గ్యాస్ బండలు మరియు వాహనాల చోరీ కేసులలో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సీఐ కె విశ్వం తెలుపుతూ వాళ్ళ నుంచి మూడు గ్యాస్ బండ్లను మరియు నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఈ సందర్భంగా సీఐ నిందితులపై కేసును నమోదు చేసి న్యాయస్థానంలో హాజరు పరచగా వాళ్లకి రిమాండ్ విధించినట్లు చెప్పారు. ఈ మేరకు నిందితులను గురువారం సాయంత్రం నిందితులను రాజమండ్రిలోని కేంద్ర కారాగారానికి తరలించామని సీఐ కె.విశ్వం చెప్పారు.



# వైసీపీ కార్యాలయం పై టీడీపీ మహిళల దాడి

**పోలీసులకు ఫిర్యాదు చేసిన వైసీపీ నేతలు**







**విడవలూరు ఆగస్టు 01 సూర్య న్యూస్:** కోవూరు వైసిపి కార్యాలయం పై శుక్రవారం టిడిపి మహిళలు ఆందోళన చేసి దాడికి పాల్పడ్డారు. నిన్నటి రోజు నెల్లూరులో జరిగిన వైయస్ జగన్ పర్యటన విజయవంతంపై వైసీపీ కార్యాలయంలో స్థానిక వైసిపి నాయకులు విలేకరుల సమావేశం నిర్వహిస్తున్న సమయంలో కార్యాలయం ఎదుట ప్రసన్న గో బ్యాక్ అంటూ, అనుచిత వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలి అని పెద్ద ఎత్తున ప్లాకార్లతో నినాదాలు చేస్తూ నిరసన చేశారు. ఈ నేపథ్యంలో కార్యాలయం నుంచి వైసీపీ నేతలు మహిళలు బయటికి రావడంతో ఇరు వర్గాల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది .ఈ వాగ్ వివాదం ముదరడం తో ఇరు పార్టీల మహిళల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. పోలీసులకు సమాచారం అందడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని ఇరు వర్గాలను చెదరగొట్టారు. అనంతరం వైసిపి నేతలు కార్యాలయం నుంచి జై జగన్ నినాదాలతో ర్యాలీగా పోలీస్ స్టేషన్కు తరలివెళ్లి టిడిపి మహిళా నేతలపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తమ అనుచరులతో ప్రసన్న ఇంటిపై ధ్వంసం చేసింది కాక కార్యాలయం పైకి ప్యాకేజీలు ఇచ్చి రెచ్చగొట్టి దాడులకు పంపుతున్నారని ఆరోపించారు. దాడులకు ప్రతిదాడులు చేయటం పెద్ద పని కాదని , అది మా సంస్కృతి కాదన్నారు. గతంలో ఎందరో కోవూరులో రాజకీయం చేశారు కానీ ఇలాంటి సంఘటనలు ఎప్పుడు సంభవించలేదన్నారు. నేడు ఈమె కొత్త సంస్కృతికి తెరలేపి నియోజకవర్గాన్ని అప్రతిష్టపాలు చేస్తున్నారన్నారు. తాము ప్రతి చర్య చేయాలనుకుంటే డబ్బులు ఇవ్వకుండా వచ్చే అభిమానులు ఎంతమంది ఉన్నారన్నారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు అనుదీప్ కుమార్ , వైసిపి నాయకులు చెర్లో సతీష్, పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి గొల్లపల్లి విజయ్ కుమార్,కాటంరెడ్డి నవీన్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కూటమి నాయకులు చేతుల మీదుగా**

# పెన్షన్లు పంపిణీ

**పామిడి ఆగస్టు 01 సూర్య న్యూస్:** ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం అధికారికంలో వచ్చిన వెంటనే నాలుగు వేల రూపాయలు ఒకేసారి పెన్సిల్ చేస్తామని చెప్పారు అందులో భాగంగానే శుక్రవారం పామిడి పట్టణం మరియు ఓబులాపురం పలు గ్రామాలలో కూటము నాయకుల చేతుల మీదుగా పింఛన్ పంపిణీ చేపట్టారు అనంతరం కూటమి నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరి కాకుండా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కసారి పెన్షన్ ఇస్తున్నాము గతంలో కేవలం పెన్షన్ పంచేదానికే వాలంటరిల ద్వారా ప్రభుత్వ ధనాన్ని వృధా చేశారు మరలా ఇప్పుడు మాత్రం మేము అధికారంలోకి వస్తే ప్రజలకు మంచి చేస్తామని మాయమాటలు చెబుతున్నారు గతంలో ఒకే కుటుంబంలో భర్తలు చనిపోయిన వారికి అదే కుటుంబంలో నూతన పింఛన్లు వచ్చాయి త్వరలో కూడా కొత్త పెన్షన్లు కూడా అవకాశం ఉంటుంది కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల కోసం మంచి చేస్తుంది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కరూర్ శివశంకర్,వడ్డే రాము ,ఆటో సిద్ధ ,లాలు స్వామి, కాజావలి, పలు అధికారులు పాల్గొన్నారు.



## టిడిపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్

**కొవ్వూరు ఆగస్టు 01 సూర్య న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు ప్రతి శుక్రవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమం లో భాగంగా కొవ్వూరు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో పాల్గొన్న కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలను తెలుపుతూ శాసనసభ్యులు కి వివిధ రకాల శాఖలకు చెందిన10 వినతి పత్రాలను , రేషన్ కార్డులను ఇప్పించాలని, కొవ్వూరు మండలం పెనకనమెట్ట గ్రామంలో పైప్ లైన్ మరియు హ్యాండ్ పంపులు ఏర్పాటు చేయాలని, కిడ్నీ పెషేంట్ ఒకరికి పింఛన్ ఇప్పించాలని కోరారు, బర్త్ సర్టిఫికెట్ లో పేరు మార్పు చేయాలని కోరుతూ వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో టూమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, నియోజకవర్గ అబ్జర్వర్, మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.



**శ్రావణ మాసం సేల్ అంటూ...**

# సైబర్ నేరాలు

**సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**


**కర్నూలు ఆగస్టు 01సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శ్రావణ మాసం సేల్ పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆకర్షణీయమైన ఆఫర్లు, డిస్కౌంట్ల పేరుతో వచ్చే సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఉండాలంటే, తెలియని లింక్‌లను క్లిక్ చేయకూడదని, అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లను పట్టించుకోకూడదని సూచించారు. శ్రావణ మాసం సేల్ అంటూ సైబర్ నేరగాళ్లు ఆకర్షణీయమైన ఆఫర్లతో మోసాలకు పాల్పడే అవకాశం ఉంది. ఈ సందర్భంగా, ప్రజలు కొన్ని జాగ్రత్తలు పాటించడం ద్వారా సైబర్ నేరాల బారిన పడకుండా అపరిచిత లింక్‌లను క్లిక్ చేయవద్దు శ్రావణ మాసంలో వచ్చే ప్రత్యేక ఆఫర్లు, డిస్కౌంట్ల పేరుతో వచ్చే అపరిచిత లింక్‌లను క్లిక్ చేయకూడదు. ఇలాంటి లింక్‌ల ద్వారా మీ వ్యక్తిగత సమాచారం తస్కరించే అవకాశం ఉంది అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లను పట్టించుకోకూడదుతెలియని వ్యక్తుల నుండి వచ్చే కాల్స్ లేదా మెసేజ్‌లలో బ్యాంక్ వివరాలు, ఓటీపీలు వంటి వ్యక్తిగత సమాచారం కోరితే, వాటిని పట్టించుకోకూడదు.అధికారిక వెబ్‌సైట్‌లను మాత్రమే సంప్రదించాలి ఏదైనా ఆఫర్ గురించి తెలుసుకోవాలంటే, అధికారిక వెబ్‌సైట్‌లను మాత్రమే సంప్రదించాలి. ఖచ్చితంగా ధృవీకరించుకోవాలి.ఏదైనా కొనుగోలు చేసే ముందు, ఆఫర్ నిజమైనదేనా అని ఖచ్చితంగా ధృవీకరించుకోవాలి.పాస్‌వర్డ్‌లను సురక్షితంగా ఉంచుకోవాలి.మీ పాస్‌వర్డ్‌లను ఎప్పటికప్పుడు మార్చుకుంటూ, సురక్షితంగా ఉంచుకోవాలి. తెలియని ఫోన్ కాల్స్, ఓటిపీల పట్ల అప్రమత్తంగా ఉండాలి.సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలి.ఒకవేళ మీరు సైబర్ మోసానికి గురైతే, వెంటనే సైబర్ క్రైమ్ 1930 హెల్ప్ లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలి.అదేవిధంగా www.cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలి.ఇలాంటి మోసాల గురించి కుటుంబసభ్యులు, స్నేహితులకు తెలియజేసి సైబర్ మోసాల బారిన పడకుండా అవగాహన పెంచాలి.సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతుంటారు, కాబట్టి ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.




# కొత్తగా లక్ష మందికి స్పౌజ్ పింఛన్లు మంజూరు

**తెదేపా ఆలూరు ఇంచార్జి వీరభద్ర గౌడ్**

**ఆలూరు ఆగస్టు 01 సూర్య న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 1.09 లక్షల మంది వితంతువులకు స్పౌజ్ పింఛన్లను ఆగస్టు నెల నుండి పంపిణీ చేస్తున్నట్లు ఆలూరు తెలుగు దేశం పార్టీ ఇంచార్జి వీరభద్ర గౌడ్ అన్నారు నియోజకవర్గ కేంద్రమైన ఆలూరు లో శుక్రవారం ఉదయం కొత్తగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా స్పౌజ్ పింఛన్ లను వీరభద్ర గౌడ్ చేతుల మీదుగా లబ్ధిదారుల ఇంటింటికి తిరిగి అందించారు. పింఛన్ల పంపిణీ సందర్భంగా వీరభద్ర గౌడ్ కు తెదేపా నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. లబ్ధిదారులను, స్థానికులను ఆప్యాయంగా పలకరించిన వీరభద్ర గౌడ్ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నెల ఒకటో తేదీనే పింఛన్లను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఒకటవ తేదీ ప్రభుత్వ సెలవు అయితే ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పింఛన్ డబ్బులు ఇంటి వద్దకు వెళ్లి అందిస్తూ వారికి ఆసరాగా నిలుస్తున్నామన్నారు. ఆగస్టు నెలలో 2,750 కోట్ల రూపాయలు ఎన్టీఆర్ భరోస పింఛన్ల రూపంలో లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు ఆయన వివరించారు. నియోజకవర్గం లో తాగు నీటి సమస్య తీవ్రరంగా ఉందని త్వరలో వేదవతి, నగరడోన రిజర్వ్యాయార్ పనులు చేపట్టేవిధగా చూస్తామని. ముఖ్యమంత్రి చంద్రబాబు, సింగపూర్ పర్యటన ద్వారా రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులను తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్ష వైసీపీ కుట్రలు చేయడం శోచనీయమన్నారు. అభివృద్ధి నిరోధకులుగా మారిన ప్రతిపక్ష పార్టీ నాయకులను రాజకీయాల నుంచి బహిష్కరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అన్ని రంగాల్లో ఆలూరు నియోజకవర్గాన్ని ముందుకు తీసుకు వెళ్ళేందుకు శక్తి వంచన లేకుండా ప్రయత్నిస్తున్నట్లు ఈ సందర్భంగా వీరభద్ర గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ నెట్టప్ప, గుండయ్య, నరసప్ప, కొమ్ము రామాంజనేయులు, మీసేవ రాము, ఐ టీడీపీ మండల అధ్యక్షులు బెట్టింగ్ రాజు, అరికేర బొగ్గుల ఈరన్న, మాసాల జగన్, ఎండిఓ మద్దిలేటయ్య స్వామి, వెలుగు ఏపిఓ ఆంజనేయులు పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు సచివాలయం సిబ్బంది తెదేపా కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### ప్రజా సమస్యలను తెలుసుకునేందుకే

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**ఆలూరు నియోజకవర్గం తెదేపా అబ్జర్వర్ పూల నాగరాజు**

**ఆలూరు (రూరల్) ఆగస్టు 01 సూర్య న్యూస్:** గ్రామాలలోని ప్రజల సమస్యలను తెలుసుకునేందుకే టిడిపి పార్టీ ప్రతిష్టాత్మకంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ బోర్డు రాయలసీమ జోనల్ చైర్మన్ మరియు ఆలూరు నియోజకవర్గ అబ్జర్వర్ పూల నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆలూరు నియోజకవర్గంలోని హత్తిబెళగల్ గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు 1వ తారీఖునే పించను టంఛనుగా ఇవ్వడం ఒక్క చంద్రబాబుకే సాధ్యమని కొనియాడారు. అనంతరం ఆయన గ్రామంలోని ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ముఖ్యమంత్రి మరియు కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన అభివృద్ధి, పెట్టుబడులు ,సంక్షేమ పథకాల గూర్చి ప్రజలకు వివరించారు. అలాగే ప్రజల నుండి వచ్చిన సమస్యలను సైతం మై టిడిపి యాప్ లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్ కుమార్ యాదవ్,హొళగుంద టిడిపి యువ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తెదేపా అనుబంధ సంస్థ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### యువత ఆధునిక వ్యవసాయ పద్ధతులపై...

# అవగాహన పెంచుకోవాలి

**ఎమ్మెల్యే పంతం నానాజీ**

**కాకినాడ బ్యూరో ఆగష్టు 01సూర్య న్యూస్:** యువతకు ఉపాధి కల్పిస్తూ రైతులు ఆధునిక పరికరాలతో వ్యవసాయం చేసే విధంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పేర్కొన్నారు. కాకినాడ రూరల్ మండలం పండురు గ్రామంలో వ్యవసాయ శాఖ సహకారంతో కొనుగోలు చేసిన వ్యవసాయ డ్రోన్ ను రూరల్ ఎం ఎల్ ఎ ఎమ్మెల్యే పంతం నానాజీ ప్రారంభించారు.ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలతో ఆధునిక పరికరాలు వినియోగిస్తూ సాగు లో అభివృద్ధి సాధించేందుకు ఉపయోగపడతాయన్నారు. తిమ్మాపురం యూనియన్ బ్యాంక్ వారి సహకారంతో ఈ డ్రోన్ కొనుగోలు చేసినట్లు ఐదుగురు సభ్యులుగా ఏర్పడి గ్రామ సభ తీర్మానం ద్వారా ఎంపికైన వారు రెండు లక్షలు పెట్టుబడి పెడితే మిగిలిన ప్రభుత్వం ద్వారా అందజేస్తామని తెలిపారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం లో నాలుగు డ్రోన్ లు,రూరల్ మండలం లో ఒకటి మంజూరు అయ్యాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వ్యవసాయశాఖ అదికారులు, బ్యాంకు అధికారులు, కాకినాడ రూరల్ అగ్రికల్చర్ ఆఫీసర్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు

# మెరుగైన సౌకర్యాలు కల్పించండి

**ఆమ్ఆద్మీపార్టీ నాయకులు రహంతుల్లా ఖాన్, దాదాపీర్**


**వేంపల్లె ఆగష్టు 01 సూర్య న్యూస్ :** ఇటీవల కాలంలో పలు రాష్ట్రాలలో ప్రభుత్వ పాఠశాలలు పై కప్పులు కూలి అభం శుభం తెలియని చిన్నారులు, విద్యార్థిని , విద్యార్థులపై పడడం ప్రాణాలు కోల్పోవడం, గాయాల పాలై ఆసుపత్రుల పాలవుతున్నారని ఇటువంటి వాటికి స్వస్తి పలికేలా ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ నాయకత్వం భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ నాయకత్వానికి ప్రభుత్వ పాఠశాలలు తనిఖీలు చేయాలంటూ పిలుపునివ్వడం జరిగిందని ఆమ్ఆద్మీపార్టీ నాయకులు తెలిపారు. వేంపల్లి మండలం లోని మండల పరిషత్ , ఉర్దూ జిల్లా పరిషత్, ఉర్దూ హైస్కూల్ ను ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా , కో- కన్వీనర్ దాదాపిర్ లు విజిట్ చేసి పాఠశాల భవనాలను, తరగతి గదులను పరిశీలించారు. అనంతరం వారు విద్యార్థినీ విద్యార్థులతో విద్యాబోధన పట్ల ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల కొరత, మిడ్ డే మిల్స్, తాగునీరు వంటి మౌలిక వసతుల పట్ల విద్యార్థినీ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు . మండల పరిషత్ ప్రైమరీ ఉర్దూ పాఠశాల యందు ఇద్దరు ఉపాధ్యాయుల కొరత ఉన్నట్టు తెలిపారు. మరియు డిజిటల్ విద్యాబోధన నిర్వహించే డిజిటల్ పరికరాలకు కనెక్షన్లు కూడా ఇవ్వని పరిస్థితి మరియు ప్రభుత్వం పంపిణీ చేసిన స్కూల్ బ్యాగ్స్ తక్కువ ఉండే క్వాలిటీ బ్యాగులు ఇచ్చారని చెప్పారు. విద్యార్థులకు షూస్ సైజులు సరిపోక దిబ్బలా ఒక మూలకు పడేశారని అన్నారు. పాఠశాల పరిసర ప్రాంతాలు అపరిశుభ్రతగా ఉందని, వీటిపట్ల శ్రద్ధ వహించి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ఆమ్ ఆద్మీ పార్టీ తరపున జిల్లా స్థాయి అధికారులను కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి మండల ఆప్ సభ్యులు గౌస్, షఫీ, సమీర్, తదితరులు పాల్గొన్నారు.



### స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజా వేదిక ఆధ్వర్యంలో

# సంతకాల సేకరణ


**చింతలపూడి ఆగష్టు 01 సూర్య న్యూస్ :** స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజావేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న సంతకాల సేకరణ 5,వ రోజు పాత చింతలపూడి గ్రామంలో జరిగింది. గ్రామంలో ఇంటింటికి తిరిగి సంతకాల సేకరణ చేపట్టారు ఆగష్టు 5,వ తేదీన విద్యుత్ కార్యాలయాల వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆర్ వి సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డి సత్యనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి తొర్లపాటి బాబు,సిపిఐ సీనియర్ నాయకులు బోడ వజ్రం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల గురవయ్య, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దంతా కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ముల్లగిరి లాజరు, తదితరులు పాల్గొన్నారు.



### నూతన వధూవరులను ఆశీర్వదించిన...

# తెలుగుదేశం పార్టీ మాజీ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథ నాయుడు

**రైల్వే కోడూరు ఆగస్టు 01 సూర్య న్యూస్:** నియోజకవర్గం లోని చిట్వేలి మండలంలోని మల్లెంపల్లి గ్రామ వాస్తవ్యులు , గురువారం నాడు రైల్వే కోడూరు పట్టణంలోని విజయ కన్వెన్షన్ హాల్ నందు జరిగిన జగదీష్ -శరణ్య వివాహ మహోత్సవానికి రైల్వే కోడలు తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు ,సీనియర్ నేత ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు అదేవిధంగా తిరుపతి శ్రీ కన్వెన్షన్ హాల్ నందు జరిగిన వివాహమునకు హాజరై చందన లక్ష్మీ ప్రసాద్ నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆశీర్వదించారు.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు కాకర్ల సుబ్బరాయుడు, వెంకటేశ్వర్లు, జగత్ పతి, మాజీ సర్పంచ్ ముక్కర శంకరయ్య ,చాకిరేవు కోన నీటి సంఘం అధ్యక్షులు మద్దిన సుబ్బరాఘవులు, రాజంపేట పార్లమెంట్ వాణిజ్య విభాగ కార్యదర్శి కస్తూరి శ్రీధర్, క్లస్టర్ ఇంచార్జ్ కాకర్ల రెడ్డయ్య, రైల్వే కోడూరు నియోజకవర్గ ఆర్టీఎస్ కోఆర్డినేటర్ తుంగా నవీన్ కుమార్, యువ నాయకులు ఏదోటి జ్యోతి, రామ్ ,ఏదోటి సత్య పాల్గొన్నారు.





### ఎన్టీఆర్ భరోసా కొత్త వితంతు పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న

# వై.నాగేశ్వరరావు యాదవ్

**కర్నూలు ఆగస్టు 01సూర్య న్యూస్ :** ముఖ్య మంత్రినారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం స్థానిక టిడిపి ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సహకారంతో కర్నూలు లోని కల్లూరు లో 78,79 సచివాలయల పరిధిలో డీసీఎంస్ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్, 31 వార్డ్ కార్పొరేటర్ మిద్దె చిట్టెమ్మ, వార్డ్ ఇంచార్జి లు శైలజ యాదవ్, పెద్దన్న సచివాలయం సిబ్బంది సంతోష్ రెడ్డి, మొహమ్మద్ ఆరీఫ్, రాముడు మరియు ఇతర సిబ్బంది పాల్గొని పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది.కల్లూరు 78,79 సచివాలయం పరిధిలో 10 మందికి కొత్త పింఛన్లు మంజూరు కావడం జరిగింది.30 సంవత్సరాల లో మొట్టమొదటిసారిగా ఒక్కరోజులో నే రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మందికి 2730 కోట్ల పింఛన్ల మొత్తాన్ని అవ్వ తాతలకు పంపిణీ చేసి, వారిచేత శభాష్ అనిపించుకున్న ఘనత ఒక్క చంద్రబాబు నాయుడు కె దక్కుతుందని ఈ సందర్భంగాతెలియజేశారు.రాఘవేంద్ర నగర్ లో 10 మందికి కొత్త పింఛన్లు అందించడం ఒక్క చంద్రబాబు నాయుడు కే సాధ్యమని చంద్రబాబు నాయుడు మరియు టిడిపి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. 200 పెన్షన్ నుండి 2000లకు 2000 నుంచి 4 వేలకు పెన్షన్లు మంజూరు చేసి అవ్వ తాతలకు,వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు నేనున్నానంటూ భరోసా ఇచ్చి అందరితో శభాష్ అనిపించుకున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే దక్కుతుంది అని ఈ సందర్భంగా తెలియజేశారు.



### పాణ్యం వ్యవసాయ మార్కెట్ యార్డ్...

# అభివృద్ధికి రూ.83 లక్షలు

**పాణ్యం ఆగస్టు01సూర్య న్యూస్:** పాణ్యం వ్యవసాయ మార్కెట్ యార్డుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి చొరవతో మార్కెట్ యార్డ్ చైర్మన్ అంగజాల గీత, వైస్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ పాలక మండలి హయాంలో సాకారం కానుంది.పాణ్యం మార్కెట్ యార్డ్ కార్యాలయ భవన నిర్మాణమునకు 53 లక్షలు,తాగునీటి సౌకర్యం కోసం 10 లక్షలు, మార్కెట్ యార్డ్ విద్యుదీకరణ కోసం 10 లక్షలు,గోడౌన్ల మరమ్మత్తుల కోసం 10 లక్షల రూపాయలు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని మొదటి విడతగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకు వెళ్లడంతో 83 లక్షలు మంజూరు చేయించారు.మార్కెట్ యార్డ్ చైర్మన్ గీత మరియు పాలకమండలి సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సహకారంతో మార్కెట్ యార్డును అన్ని విధాల అభివృద్ధి పరుస్తామన్నారు. మార్కెట్ యార్డ్ లో రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తూ రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు.పాణ్యం వ్యవసాయ మార్కెట్ యార్డును ఆదర్శ మార్కెట్ యార్డ్ గా తీర్చిదిద్దుతామన్నారు. ఎమ్మెల్యే మరియు అధికారుల ఆశీస్సులతో మార్కెట్ యార్డును అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ రెహమాన్,మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు నంద్యాల రవి కుమార్,ఇప్పా, సుధాకర్,ప్రభాకర్, కుమార్ రెడ్డి,ప్రభావతమ్మ,లక్ష్మి, ఉషారాణి,పద్మ లీల మరియు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమం దిశగా చంద్రన్న అడుగులు

**గడపగడపకు పెన్షన్లతో నెల మొదటిరోజే ఆత్మీయ పలకరింపు**

**హొళగుంద ఆగష్టు 01 సూర్య న్యూస్:** దేశ చరిత్రలో సుస్థిర పాలన, సువర్ణ సంక్షేమానికి ఆద్యుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమం దిశగా అడుగులు వేస్తున్నారని,ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికతో సూపర్-6 లో భాగంగా తెల్లవారు జామునే తొలిపిలుపై గడపగడపకు పెన్షన్లతో పలకరింపు చేయడం లబ్దిదారులకు హర్షించదగ్గ విషయమని తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిదానంద,మండల కన్వీనర్ డాక్టర్ తుంబళం తిప్పయ్య వారి బృందం అన్నారు .ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక బీసీ కాలనీ, బుడగ జంగాల కాలని, బుడబుక్కల కాలనీ తదితర ప్రాంతాల్లో ప్రజల వద్దకే పరిపాలన దిశగా ఆత్మీయంగా గడపగడపకు తొలిపిలుపై పెన్షన్ సొమ్మును వారు సచివాలయం సిబ్బందితో కలిసి పంపిణీ చేశారు.పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రజా శ్రేయస్సుకై పరితపించే నాయకులలో చంద్రబాబు నాయుడు శ్రేష్టుడని వాడవాడలా తెలిపారు.పెన్షన్ దారులకు సంకష్టంలోనూ సంక్షేమానికై పట్టు విడవని కూటమి ప్రభుత్వ కార్యనిష్ట, నిబద్ధత, పాలనా బాధ్యతలను ప్రత్యేకంగా వివరించడంతోపాటు వయసు మళ్ళీన వృద్ధులను, వికలాంగులను, వితంతువులను కుటుంబ సభ్యులై ఆత్మీయతతో వారి బాగోగులను తెలుసుకొని ప్రజలందరూ ప్రజా శ్రేయస్సు మరియు రాష్ట్ర ప్రగతికై కూటమి ప్రభుత్వానికి అడుగులో అడుగుగా అండదండగా నిలవాలని వారు ప్రజలకు , కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు బుడగ జంగాల లక్ష్మన్న, బూత్ ఇంచార్జ్ కురువ మల్లికార్జున, బాగోడి రాముడు, తోకా వెంకటేష్,మరియు సచివాలయ సిబ్బంది, పెన్షన్ దారులు, ప్రజలు, కూటమి నాయకులు, తెదేపా అనుబంధ సంస్థ సభ్యులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





### ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో ఆగష్టు 3 న జిల్లా స్థాయి

# యోగాసన ఛాంపియన్ షిప్ పోటీలు

**యోగాసన ఛాంపియన్షిప్ ఏపి అధ్యక్షులు రాధిక, ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా**

**వేంపల్లె ఆగష్టు 01సూర్య న్యూస్ :** జిల్లా స్థాయి యోగాసన ఛాంపియన్షిప్ - 2025 ఆగష్టు 3 వ తేదీన వేంపల్లి మండలం ఇడుపులపాయ ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీ ,ఆర్కె వ్యాలీ క్యాంపస్‌లోని యోగాలయ లో ఘనంగా నిర్వహించనున్నట్లు యోగాసన ఛాంపియన్షిప్ ఏపి అధ్యక్షులు రాధిక , ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా తెలిపారు.అనంతరం ఆయన వారు మాట్లాడుతూ ఈ పోటీలు యువతలో శారీరక దారుఢ్యం,మానసిక శాంతి, శ్రమశీలతను పెంపొందించడమే కాకుండా, యోగాసనాల్లో వారి ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసే వేదికగా నిలవనున్నాయని అన్నారు.పోటీలో పాల్గొనే అథ్లెట్లు మెడల్స్ మరియు సర్టిఫికెట్లు గెలుచుకునే అవకాశాన్ని పొందుతారని అంతేకాకుండా విజేతలకు రాష్ట్ర స్థాయిలో పాల్గొనే అవకాశమూ లభించనుందని తెలిపారు. జిల్లాలోని యోగా క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడంలో ఇది గొప్ప వేదికవుతుందని అన్నారు. ఆసక్తి ఉన్నవారు ముందుగానే పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.నమోదు కోసం 99592 59211, 99636 28927 నంబర్లను సంప్రదించాలని రాధిక తెలిపారు.




# ఈనెల 5న విద్యుత్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**దేవనకొండలో వామపక్ష, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం**

**స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి...అదానీతో జరిగిన విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలి**

**దేవనకొండ ఆగష్టు 01సూర్య న్యూస్:** పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలని, వ్యవసాయ మోటార్లకు, గృహాలకు స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ఆదానితో జరిగిన విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని ఈనెల 5న విద్యుత్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సిపిఐ,సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, బి. వీరశేఖర్ లు డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీల రాష్ట్ర సమితి పిలుపు మేరకు దేవనకొండ సిపిఐ కార్యాలయం నందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్తు సర్దుబాటు చార్జీల పేరుతో 15,485 కోట్ల రూపాయలు భారం ప్రజలపై మోపిందన్నారు. అంతేగాక గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. గతంలో చంద్రబాబునాయుడు గారు ప్రతిపక్షంగా ఉన్నప్పుడు విద్యుత్ చార్జీల పెంపుదలను తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకోవాలని అవసరమైతే పగలగొట్టాలని సూచించారని తెలిపారు. అదానితో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.గత ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని,స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేస్తామని, అక్రమంగా జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు, కానీ ముఖ్యమంత్రి గారు అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలో నాలుగు సార్లు విద్యుత్ బారాలను ప్రజలపై మోపారు, గృహ వినియోగాలకు సంబంధించి విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధమయ్యారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాట్లు ఉపసంహరించుకోవాలని, అదానితో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని తదితర డిమాండ్ల పై ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయడంలో భాగంగా ఈనెల 5న రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలకు పిలుపు నివ్వడం జరిగింది. కావున ఈ ధర్నాలో ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు, సిపిఐ, సిపిఎం పట్టణ కార్యదర్శులు వి. రాజశేఖర్,ఎమ్. అశోక్, వ్యకాస మండల నాయకులు యెస్. ఎమ్. యూసుఫ్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎమ్. రామాంజి, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కె. భాస్కర్, ప్రజాసంఘాల నాయకులు అబ్బాస్, మద్దిలేటి, కోదండ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.






సూర్య



## పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న

# ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

**రాయదుర్గం ఆగస్టు 01 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని74- ఉడేగోళం గ్రామంలో ఎమ్మెల్యే కాలువ పించన్లను పంపిణీ చేశారు.ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ అటు



సమాజంలో ఇటు కుటుంబంలోనూ పేదోళ్ల ఆత్మ గౌరవాన్ని పెంచుతోంది. రాయదుర్గం నియోజకవర్గంలో 637 మందికి కొత్త వితంతు పెన్షన్లు మంజూరయ్యాయి. రాయదుర్గం నియోజకవర్గంలోనే 37,050 మందికి రూ.16 కోట్ల 13 లక్షలు ప్రతినెల ఇవ్వటం జరుగుతొంది. వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు, మంచానబడిన అస్వస్థులకు ఈ సొమ్ము ఎంతగానో ఉపయోగపడుతుంది.ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నా.ఇంత పెద్ద ఎత్తున పెన్షన్లు పంచుతున్న ప్రభుత్వం భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వమేనని గర్వంగా చెబుతున్నాను అని అన్నారు.

## నవంబర్ నెల చివరి నాటికి ఇంటిగ్రేటెడ్ టమోటా ప్రాసెసింగ్ యూనిట్

# నిర్మాణపు పనులు పూర్తి కావాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్

**పత్తికొండ ఆగస్టు01సూర్య న్యూస్:** నవంబర్ నెల చివరి నాటికి ఇంటిగ్రేటెడ్ టమోటా ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణపు పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని



జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు.శుక్రవారం పత్తికొండ మండలం, దూదేకొండ రెవెన్యూ గ్రామం, కోతిరాళ్ళ గ్రామ పంచాయతీ వద్ద ఇంటిగ్రేటెడ్ టమోటా ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణపు పనులను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ శ్యామ్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ టమోటా ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణపు పనులు బేస్మెంట్ లెవెల్ పూర్తయి, పిల్లర్ స్థాయికి వచ్చాయన్నారు.. ఆగస్టు చివరి నాటికి సివిల్ స్ట్రక్చర్ పనులను పూర్తి చేసి, నవంబర్ లోపు మిషనరీ తో సహా యూనిట్ అందుబాటు లోకి రావాలన్నారు.. టమోటా ప్రాసెసింగ్ యూనిట్ వద్దకు వెళ్లేందుకు ఉపాధి హామీ నిధుల కింద సీసీ రోడ్ నిర్మాణం కూడా చేయించాలని కలెక్టర్ పత్తికొండ ఆర్డీఓ ను ఆదేశించారు.కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, తహసిల్దార్ హుస్సేన్ సాహెబ్, ఎంపిడిఓ కవిత, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం

### 38 వార్డు ఇంచార్జ్ దే రెడ్డి శివ నాగిరెడ్డి

**నంద్యాల ఆగస్టు 01 సూర్య న్యూస్:** మంత్రివర్యులు ఎండి ఫరుక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఫిరోజ్ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ





కార్యక్రమం లో పాల్గొన్న 38 వార్డ్ ఇంచార్జ్ దే రెడ్డి శివ నాగిరెడ్డి సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుపేదల ఆశయాలు నెరవేర్చడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలవేళలో ఇచ్చిన వాగ్దానాలను ప్రజలకు అందించడంలో చొరవ చూపిస్తూ ఇచ్చిన హామీలను నెరవేర్చి దిశగా అడుగులు వేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు రాష్ట్రంలోని ప్రతి ఇంటికి నరేంద్ర మోడీ పథకాలు పూర్తిస్థాయిలో అందుతున్నాయన్నారు. సామాజిక పెన్షన్లు, ఉచిత బియ్యము, ఉచిత గ్యాస్, అనేక పథకాలను కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వార్డు నాయకులు కార్యకర్తలు కూటమి నేతలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న

# ఎస్సీ సెల్ అధ్యక్షుడు మురళి

**తొండూరు ఆగస్ట్ 01సూర్య న్యూస్:** రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని తొండూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మిద్దె మురళి



అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన భాగస్వామ్య పింఛన్లను బీటెక్ రవి, ఆదేశాల మేరకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మురాలి మాట్లాడుతూ గతంలో భర్తలు పింఛన్లు తీసుకుంటూ చనిపోయిన కుటుంబాలను ఆదుకునేందుకు భార్యలకు భాగస్వామ్య పింఛన్లు, సీఎం చంద్రబాబు నాయుడు మంజూరు చేయడం గొప్ప బృహత్తర కార్యక్రమాన్ని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ, పథకాలను అందజేసే కూటమి ప్రభుత్వం, ఇది మంచి ప్రభుత్వం అన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా సూపర్ సిక్స్,పథకాలలో ఎన్టీఆర్ భరోసా, పింఛన్ల రూ. 4 వేలుకు పెంపు, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, కుటుంబంలో అర్హులైన ప్రతి విద్యార్థికి తల్లికి వందనం, అమలు చేసిందన్నారు. త్వరలో రైతన్నలకు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఆర్టీసీ, బస్సులో ఉచిత ప్రయాణం పథకాన్ని కూడా ప్రభుత్వం ప్రారంభిస్తుందని, అన్నారు.ఈ కార్యక్రమంలో మదూరి, సచివాలయం సిబ్బంది, మరియు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## బంగారు కలలకు రోజా రంగుల రెక్కలు పీ4లో

# మేము సైతమంటూ ముందుకొచ్చిన రోజ్ సొసైటీ

**ఎన్టీఆర్ బ్యూరో ఆగస్టు 01 సూర్య న్యూస్** జిల్లా పరిధిలో విజయవాడ మా మనసూ బంగారమేనని.రాష్ట్ర ప్రభుత్వ పేదరిక నిర్మూలన మహాయజ్ఞమైన పీ4లో మేమూ భాగస్వాములమవుతామని తమ బాధ్యతగా కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని, ఆ కుటుంబాలకు అండగా ఉంటామంటూ రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సభ్యులు ముందుకొచ్చారు. శుక్రవారం సొసైటీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశతో క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ పీ4 విధానం విశిష్టతను వివరించారు. స్వర్ణాంధ్ర సాకారం దిశగా వేస్తున్న అడుగుల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిన పీ4 విధానంతో పేదల జీవితాల్లో కొత్త వెలుగులు రానున్నాయని, 2029 నాటికి శూన్య పేదరికం లక్ష్యంగా ఈ విధానాన్ని అత్యంత పారదర్శకంగా అమలుచేస్తున్నట్లు తెలిపారు. సమాజంలో పైనున్న పది శాతం మంది సమాజంలోని అట్టడుగున ఉన్న 20 శాతం కుటుంబాలను అన్నివిధాలా పైకి తీసుకొచ్చేందుకు పీ4 విధానాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. సమాజం అండతో ఎదిగిన వారు సామాజిక



బాధ్యతగా తిరిగి సమాజానికి ఏదో ఒకటి చేయాలనే గొప్ప ఆలోచనతో బంగారు కుటుంబాలకు మార్గదర్శులుగా ముందుకొ స్తున్నారన్నారు. జిల్లాలో 86,398 బంగారు కుటుంబాలను గుర్తించామని, ఇప్పటికే 4,279 మంది మార్గదర్శులుగా ముందుకొచ్చి 33,505 కుటుంబాలను దత్తత తీసుకున్నారని వివరించారు. పలువురు పారిశ్రామికవేత్తలతో పాటు రెడ్‌క్రాస్, రోటరీ, ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మ) తదితర సంస్థలూ ముందుకొచ్చాయన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది స్వచ్ఛందంగా ముందుకు రావాల్సిన అవసరముందని.. ప్రభుత్వ పిలుపునకు స్పందించి పీ4లో భాగమయ్యేందుకు ముందుకొచ్చిన రోజ్‌సొసైటీకి అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సొసైటీ అడ్వైజరీ ఛైర్‌పర్సన్ డా. అడుసుమిల్లి సీతామహాలక్ష్మి, ప్రెసిడెంట్ సూరపనేని ఉషారాణి, సెక్రటరీ ఘంటసాల లక్ష్మి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఎ.రత్నలక్ష్మి, కంచర్ల శుభ, అట్లూరి సుమబిందు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డిని కలిసిన గంట నరహరి


**పామిడి ఆగస్టు 01 సూర్య న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని శుక్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి



గంటా నరసింహ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గంలో పార్టీ స్థితిగతులు గురించి అడిగి తెలుసుకోవడమే గాక వర్గాల వీడి పార్టీ కోసం పని చేయండి కచ్చితంగా 2029లో అధికారంలోకి కచ్చితంగా వస్తాం ఎందుకంటే కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేసి కాలయాపన చేసుకున్న సంగతి అందరికీ తెలిసినదే ఎందుకంటే చంద్రబాబు అబద్ధపు హామీలు ఇచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలు నడిపించలేక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు గురిచేస్తున్నారు అనంతరం గంటా నరహరి మాట్లాడుతూ ఎవరిని అడ్డంకులు సృష్టించిన ఎవరు ఎన్ని మాయమాటలు చెప్పినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడానికి వెయ్యికళ్లతో ఎదురుచూస్తున్నారు పార్టీ కోసం అందరు కలిసి కలిసి పని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా తులసి రెడ్డి జన్మదిన వేడుకలు

**వేంపల్లె ఆగష్టు 01సూర్య న్యూస్ :** రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి 75 వ జన్మ దిన వేడుకలు శుక్రవారం



వేంపల్లి లో ఘనంగా జరిగాయి.పార్టీలకతీతంగ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తులసిరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పులివెందుల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధృవకుమార్ రెడ్డి, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తార్, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రమణ్యం, ప్రసాద్ గౌడ్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, పూల నజీర్, బీగాల రామకృష్ణ , అనిల్ కుమార్ రెడ్డి, శంకర్ రెడ్డి,వెంకటేష్, రామాంజనేయ రెడ్డి, సుబ్రమణ్య శర్మ, అత్తింజేరి శ్రీనాథ్, డాక్టర్ భాషా , అమర్ నాథ్ రెడ్డి, సాయి, ఉత్తన్న, జయరామి రెడ్డి, జిలానీ భాషా, రమణమ్మ, స్వజనా రెడ్డి, నాగరాజు ,రమణ,రమేష్, మేదర రవి కుమార్ ,మల్లంగి భాస్కర్ రెడ్డి, డాక్టర్ సుబ్బా రెడ్డి, ఆర్ వి రమేష్, శ్రీనివాస రెడ్డి, మోహన్ రెడ్డి, గఫార్, బద్రి, రవి, వేమయ్య, వేమ రాజా, వినయ్ ,కాంతమ్మ ,హన్సిక రెడ్డి, సంగమేశ్వర రెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని తులసి రెడ్డి కి శుభా కాంక్షలు తెలిపారు.

## పందుల బెడద నుంచి...

# తప్పించండి మహాప్రభో

### తెదేపా టౌన్ వైస్ ప్రెసిడెంట్ కుక్కల తిమ్మయ్య

**దేవనకొండ ఆగస్టు 01సూర్య న్యూస్:** మండల కేంద్రంలో పందుల సమస్య ఎక్కువ కావడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.ముఖ్యంగా పలు కాలనీలలో పందులు



చెత్త కుండీల వద్ద, వీధుల్లో, రోడ్లపై స్వైరవిహారం చేయడంతో పారిశుధ్యం అధ్వానంగా మారి దోమలు విజంభిస్తున్నాయి. అసలే వర్షాకాలం కావడంతో దోమల కారణంగా అంటురోగాలు సోకె అవకాశం ఉందని భయాందో ళనలతో కాలం వెళ్లబుచ్చుతున్నారు.వారం రోజుల కిందట విగ్రహాల ప్రతిష్ట కారణంగా గ్రామ పెద్దలు పందుల పెంపకం దారులకు ఊరికి దూరంగా పందులను ఉంచాలని హెచ్చరికలు జారీ చేశారు. అయితే కొద్దిరోజులు దూరంగా ఉన్నట్లే ఉంచి మళ్లీ మామూలుగానే గ్రామాల మధ్య వదిలేస్తున్నారు.



**పందుల పెంపకదారులపై చర్యలు తీసుకోండి: టిడిపి టౌన్ వైస్ ప్రెసిడెంట్ కుక్కల తిమ్మయ్య**

పందుల పెంపకం దారులపై చర్యలు తీసుకోవాలని టిడిపి టౌన్ వైస్ ప్రెసిడెంట్ కుక్కలు తిమ్మయ్య అధికారులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పందుల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు మరియు పరిసరాల కాలుష్యం గురించి అనేక సార్లు అధికారులకు విన్నవించిన అధికారులు పట్టించుకోవడంలేదని వారు పేర్కొన్నారు. పెంపకం దారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని,తెలిపారు.

# హొలగుంద ఎస్సీ హాస్టల్ ను పున: ప్రారంభించండి

### వైకాపా విద్యార్థి విభాగం అధ్యక్షుడు కొండా అమారేష్

**హొళగుంద ఆగష్టు 01 సూర్య న్యూస్:** మండల కేంద్రములోని నిరుపయోగంగా ఉన్న ఎస్సీ హాస్టల్ ను పున: ప్రారంభించాలని వైకాపా విద్యార్థి విభాగం అధ్యక్షుడు కొండా అమారేష్ అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన కర్నూలులోని జిల్లా పరిషత్ కార్యాలయంలోని జెడ్పీ సీఈవో కలిసి



వినతి పత్రం సమర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక హొలగుంద మండలకేంద్రంలో ఉన్నటువంటి ఎస్సీ హాస్టల్ ను 2017వ సంవత్సరంలో జూన్ నెలలో విద్యార్థులు ఉన్నప్పటికీ కూడా తక్కువ ఉన్నారనే ఉద్దేశంతో హాస్టల్ ను మూసి వేయడం జరిగిందనీ, అప్పటి నుండి విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ఎన్నో అవస్థలు పడుతున్నారనీ, హాస్టల్ లేకపోవటంతో చదువుకోవడానికి వేరే ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఏర్పడిందన్నారు.కాబట్టి అధికారులు విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని హాస్టల్ను పునః ప్రారంభించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు సిద్ధలింగ, దిడ్డి అంజి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

### జనం కోసం,జనంతోనే జనయేత్రి ఫౌండేషన్...జనయేత్రి వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ అహ్మద్ షరీఫ్

**మిర్యాలగూడ ఆగష్టు 01 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణంలో సేవా దృక్పథంతో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ అహ్మద్ షరీఫ్ అన్నారు.ప్రతి నెల మొదటి తారీకున నిర్వహించే ఉచిత వైద్య శిబిరం కార్యక్రమంలో భాగంగా ఈ నెల మిర్యాలగూడ లోని 32 వ వార్డ్ బంగారుగడ్డలో వార్డు పెద్దలు మొయిాజ్,మాజీద్, మౌజం హుస్సేన్,యాదగిరి, వెంకటేశ్వర్లు ముఖ్య అతిదులుగా పాల్గొని జమయేత్రి ఫౌండేషన్ ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించడమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కైరళి కాన్సెప్ట్ స్కూల్ నిర్వాహకులు జనయత్రీ ఫౌండేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు షేక్ అహ్మద్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకొని వైద్యుల సలహాలతో మంచి మందులు వాడుతూ జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని కోరారు.అను







మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులు ప్రముఖ వైద్యులు డాక్టర్ బాలాజీ ఎండి జనరల్ ఫిజీషియన్ మాట్లాడుతూ ప్రజలు ఉచిత వైద్య శిబిరాలలో పాల్గొని తమకు ఉన్న జబ్బులకు సంబంధించి ఉచిత సలహాలు సూచనలు తీసుకొని కొద్దిపాటి మందులతో జీవిత కాలాన్ని మెరుగుపరుచుకోవడానికి జనయేత్రి ఫౌండేషన్ చేస్తున్న సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు.జనయేత్రీ ఫౌండేషన్ కార్య నిర్వాహ అధ్యక్షుడు కొమరోజు యాదగిరి మాట్లాడుతూ ఫౌండేషన్ చేస్తున్న సేవలను గుర్తించి సభ్యులుగా చేరి తమ సంస్థకి చేయూత ఇవ్వాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ వైద్యులు విజేందర్ పల్మనాలజిస్ట్,డాక్టర్ నాగు దంత వైద్యులు,డాక్టర్ వికాస్ కంటి వైద్యులు,డాక్టర్ భవాని రెడ్డి ఆక్యుతెరపిస్ట్ లు రోగులను పరిశీలించి తగిన సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగింది.ల్యాబ్ టెక్నీషియన్లు, నాగరాజు, కృష్ణ ఉచితం గా బీపీ, షుగర్, థైరాయిడ్ పరీక్ష లను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనయేత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ప్రసాదు

**నంద్యాల (రూరల్) ఆగష్టు 01 సూర్య న్యూస్ :** డోన్ పట్టణంలో జులై 30 ,31 నా జరిగిన సిపిఐ పార్టీ జిల్లా రెండవ మహాసభలలో కొవ్వారపు ప్రసాదును పార్టీ కార్యవర్గ



సభ్యులుగా ఎన్నుకున్నందుకు పార్టీ ప్రజా సంఘాల కార్మిక సంఘాల నాయకులు అభినందనలు తెలియజేశారు .అనంతరం వారు మాట్లాడుతూ ఆయన సిపిఐ పార్టీలో ఇంకా పెద్ద నాయకునిగా ఎదిగి పేద కార్మిక కర్షక ల కొరకు నిరంతరం కృషి చేయాలని కోరారు.

## ముత్యపు కవచంలో దర్శనమిచ్చిన
# వాసవి మాత

**వేంపల్లె ఆగష్టు 01సూర్య న్యూస్ :** శ్రావణమాసం 2 వ శుక్రవారం పురస్కరించుకుని వేంపల్లెలోని 121 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో



ముత్యపు కవచంలో వాసవి మాత దర్శనమిచ్చారని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ తెలిపారు. ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో అమ్మవారికి పంచామృతా భిషేకం,కుంకుమార్చన,మంత్రపుష్పం, మహా మంగళ హారతి తదితర విశేష పూజలు నిర్వహిం చారు. అనంతరం ఉత్సవ మూర్తి అమ్మవారిని ముత్యపు కవచంతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. రాత్రి ఆలయంలో అమ్మవారికి ప్రాకారోత్సవం నిర్వహించారు. అలాగే మహిళలు కుంకుమ పూజ,వాసవి అష్టోత్తరం, లక్ష్మీ అష్టోత్తరం పఠించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువ సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు , ఆలయ నిర్వాహకులు మిట్టా మోహన్ రావు, అవోపా మహిళా విభాగ ఉపాధ్యక్షురాలు బైరిశెట్టి నాగలక్ష్మి, మహిళా మండలి కార్యవర్గ సభ్యులు మృధుల, హేమలత, కళావతి, వరలక్ష్మి, కవిత, ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య యువజన సంఘం,శ్రీ వాసవి కళ్యాణ మండపం,మహిళా మండలి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాబా శతజయంతి ఉత్సవాలకు
# ప్రధానమంత్రి మోడీకి ఆహ్వానం


**పుట్టపర్తి ఆగష్టు 01సూర్య న్యూస్ :** భగవాన్ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా రావాలని సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు ప్రధానమంత్రి మోడీకి



ఆహ్వానం పలికారు. శుక్రవారం ఢిల్లీలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీని సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే.రత్నాకర్ ట్రస్టు సభ్యులు జస్టిస్ వి.రామ సుబ్రమణియన్, ర్యుకోహిరా, ఎస్.ఎస్ నాగానంద, సత్యసాయి సేవా సంస్థల అంతర్జాతీయ అధ్యక్షులు నిమిష్ పాండ్యా, కేంద్ర బొగ్గగనులశాఖమంత్రి కిషన్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలుసుకొని పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో భగవాన్ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేయాలని ఆహ్వానం పలికారు. దాదాపు అరగంటసేపు ట్రస్ట్ సభ్యులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా భగవాన్ సత్యసాయిబాబాతో తనకు ఉన్న సాన్నిహిత్యం పై నెమరు వేసుకున్నారు. భగవాన్ బాబా వారితో గడిపిన చిరస్మరణీయ క్షణాలను గుర్తు చేసుకున్నారు. శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలను ప్రధానమంత్రికి ట్రస్ట్ సభ్యులు వివరించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మోడీ శతాబ్ది ఉత్సవాలకు విచ్చేసి భగవాన్ సత్య సాయిబాబా ఆశీస్సులు పొందుతానని ట్రస్టు సభ్యులకు హామీ ఇచ్చినట్లు తెలిసింది.

## పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికకు
# టిడిపి అభ్యర్థుల నామినేషన్ దాఖలు

**పులివెందుల టౌన్ ఆగష్టు 01సూర్య న్యూస్ :** పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికకు తెలుగుదేశం పార్టీ తరపున పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అలియాస్



బీటెక్ రవి సతీమణి లతా రెడ్డి, బీటెక్ రవి సోదరుడు జయ భరత్ రెడ్డి లు శుక్రవారం కడప జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తమ నామినేషన్లను సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి వంగల శశిభూషణ్ కుమార్ రెడ్డి, జోగి రెడ్డి టిడిపి పార్లమెంట్ సెక్రటరీ బొజ్జ మైసూర్ రెడ్డి లతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఎన్నిక తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఎంతో తోడ్పడుతుందని అలాగే పులివెందులలో ఏ చిన్న అవకాశం వచ్చినా కూడా తెలుగుదేశం పార్టీ సద్వినియోగం చేసుకుంటామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం ఏర్పడినప్పుడు నుంచి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత దేశంలోనే తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. పింఛన్లు మూడు వేల రూపాయల పెంపు, రైతులకు డ్రిప్ పైపులు, ఆగస్టు రెండో తేదీన అన్నదాత సుఖీభవ ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సులు కూడా అందుబాటులోకి తెస్తుందని ఇక్కడ గెలిచి ముఖ్యమంత్రి చంద్రబాబు కు కానుకగా ఇస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

# మండల అకడమిక్ ఫోరం ఏర్పాటు

**పార్వతీపురం మన్యం ఆగష్టు 01 సూర్య న్యూస్ :** విద్యా శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పాఠశాలల్లో అకడమిక్ అంశాల పరిశీలనకు మండల అకడమిక్ ఫోరం ఏర్పాటు చేసినట్లు



బలిజిపేట మండల విద్యాశాఖ అధికారి 1 సామల సింహాచలం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల అకడమిక్ ఫోరంలో ఎంఈఓ లు, క్లస్టర్ హెచ్ఎం, హై స్కూల్ సబ్జెక్టు టీచర్లు, ప్రాథమిక పాఠశాల స్థాయి ఎస్జీటీలు,సిఆర్పి ఉంటారని తెలిపారు.అకడమిక్ ఫోరం మండలంలో గల పాఠశాలలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించిన అనంతరం విద్యా ప్రమాణాలు పెంపుదల కోసం ఉపాధ్యాయులకు తగిన సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు.అదే విధంగా ఈ ఏడాది నుండి పరీక్షల నిర్వహణలో కూడా పలు మార్పులు జరిగాయని, ప్రతి విద్యార్థికి అసెస్మెంట్ బుక్ ఇవ్వడం జరుగుతుందని, విద్యార్థులు ఆ బుక్ లోనే పరీక్ష లు రాయాల్సి ఉంటుందన్నారు. ఈ వారంలోనే అసెస్మెంట్ బుక్స్ అన్ని పాఠశాలలకు సరఫరా చేయనున్నట్లు తెలిపారు.

# రసవత్తరంగా పులివెందుల జెడ్పిటిసి ఉప ఎన్నిక

**ప్రధానంగా పోటీ టిడిపి, వైకాపా ల మధ్యనే.. కాంగ్రెస్ పార్టీ కూడా ఎన్నికల బరిలో.. పులివెందుల జెడ్పిటిసి ఉప ఎన్నికల్లో ఐదు నామినేషన్ దాఖలు**

**టిడిపి తరపున 2, వైకాపా తరపున రెండు, కాంగ్రెస్ పార్టీ తరపున ఒకటి**

**పులివెందుల టౌన్ ఆగష్టు 01సూర్య న్యూస్:** రసవత్తరంగా పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికలు ఈ నెల 12 తేదీన జరగనున్నాయి. ఈ నేపథ్యంలో నామినేషన్ల చివరి రోజైన ఆగస్టు ఒకటవ తేది ఐదు గంటలకు నామినేషన్ ప్రక్రియ ముగిసింది. ఈ ఉప ఎన్నికకు జూలై 30 నుండి ఆగస్టు ఒకటి వరకు నామినేషన్ ప్రక్రియ కొనసాగింది. అయితే నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో పులివెందుల జెడ్పిటిసి ఉప ఎన్నికకు ఐదు నామినేషన్లు దాఖలైనట్లు సమాచారం. పులివెందుల జెడ్పిటిసి గా ఉన్న మహేశ్వర్ రెడ్డి రెండు సంవత్సరాల క్రితం తుమ్మలపల్లి లో గంగమ్మ జాతరలో సిరి బండి కింద పడి మృతి చెందాడు. దీంతో పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. నామినేషన్లు జూలై 30 నుండి ఆగస్టు ఒకటో తేదీ వరకు అలాగే నామినేషన్ల పరిశీలన ఆగస్టు 3, ఉపసంహారణ ఆగస్టు 5న, ఎన్నికలు ఆగస్టు 12 జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఉప ఎన్నికను అటు అధికార పార్టీ, ఇటు వైకాపా, మరోవైపు కాంగ్రెస్ పార్టీ తీసుకొని తమ పార్టీల తరపున అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. టిడిపి తరపున పులివెందుల నియోజకవర్గ



ఇన్చార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, అలియాస్ బీటెక్ రవి సతీమణి లతా రెడ్డి, ఆయన సోదరుడు జయ భరత్ రెడ్డి లు శుక్రవారం తమ నామినేషన్ ను దాఖలు చేశారు. అలాగే వైకాపా పార్టీ తరఫున మృతి చెందిన జెడ్పిటిసి సభ్యుడు మహేష్ రెడ్డి సతీమణి ఉమాదేవి, ఆయన తనయుడు హేమంత్ కుమార్ రెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ తరఫున అనిల్ కుమార్ జడ్పిటిసి అభ్యర్థులుగా నామినేషన్లు వేశారు. అయితే ఈ ఉప ఎన్నికలో ఎలాగైనా విజయం సాధించాలని టిడిపి గట్టి పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే వైకాపా తమ జెడ్పిటిసి ని మళ్లీ కైవసం చేసుకుని పులివెందులలో జగన్ సత్తా ఏమిటో నిరూపించాలని కడప ఎంపీ అవినాష్ రెడ్డి ప్రత్యేక వ్యూహాలను రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక కాంగ్రెస్ పార్టీ విషయానికి వస్తే ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఎలాగైనా జెడ్పిటిసి ఉప ఎన్నికలలో విజయం సాధించి ఏపీలో కాంగ్రెస్ పార్టీ ఖాతా తెరవాలని ఆమె ధీమాగా ఉన్నారు. ఏది ఏమైనా పులివెందుల జెడ్పిటిసి ఉప ఎన్నిక రసవత్తరంగా మారనుందని చెప్పవచ్చు.

## స్పౌజ్ పిన్షన్ల పంపిణీ చేసిన
# ఎమ్మెల్యే రోషన్ కుమార్


**చింతలపూడి ఆగష్టు 01 సూర్య న్యూస్** మండల పరిధిలోని రేచర్ల గ్రామంలో ఎమ్మెల్యేకు హారతులతో ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్.టి.ఆర్.



భరోసా పించన్లు సద్వినియోగం చేసుకోవాలని చింతలపూడి ఎమ్మెల్యే సోంగా రోషన్ కుమార్ పేర్కొన్నారు. రేచర్ల గ్రామంలో ఎన్.టి.ఆర్. భరోసా సామాజిక స్పౌజ్ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్దిదారులకు పింఛన్లు అందజేశారు. అనంతరం పించనుదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలను, కుటుంబ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, వ్యాధిగ్రస్థులకు కూటమి ప్రభుత్వం పింఛన్లను పెద్దమొత్తంలో పెంచి అండగా నిలిచిందని అన్నారు. నూతన పెన్షన్ దారులకు ఇంటింటికి వెళ్లి స్వయంగా తానే కొత్త పెన్షన్ అందించడం పట్ల ఎంతో ఆనందం వ్యక్తం చేసిన పెన్షన్ దారులు, ఈ నూతన పెన్షన్ పంపిణి కార్యక్రమం రేచర్ల గ్రామంలో పండుగ వాతావరణం లో సాగింది, చుట్టుపక్కల గ్రామాలనుంచి కూటమి నాయకులు కార్యకర్తలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# కొత్త పెన్షన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే తాతయ్య

**జగ్గయ్యపేట ఆగస్టు01 సూర్య న్యూస్:** పురపాలక సంఘ పరిధిలో క్రొత్తగా మంజూరుకాబడిన 66 సామాజిక భద్రతా పెన్షన్లను స్థానిక శాసనసభ్యులు శ్రీరాం



రాజగోపాల్ (తాతయ్య) చేతుల మీదుగా పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో శు క్రవారం లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 66 నూతన పెన్షన్ల నిమిత్తం రూ 2,64,000 మంజూరు అయినాయి. పట్టణంలో ఇప్పటికి మొత్తం 4,841 పెన్షన్లు మంజూరు అయ్యి ప్రతి నెల మొదటి తారీఖున రూ2 కోట్ల 12 లక్షల వరకు అందజేస్తున్నామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర,మున్సిపల్ కమిషనర్ డీటీవి కృష్ణారావు,కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ బూతుల పరిశీలన

**పులివెందుల టౌన్ ఆగస్టు01సూర్య న్యూస్ :** పులివెందుల జెడ్పిటిసి ఉప ఎన్నికకు ఈనెల 12వ తేదీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం తాసిల్దార్ నజీర్ మహమ్మద్, ఎంపీడీవో కృష్ణమూర్తి, అర్బన్ సీఐ చాంద్ భాషలు పులివెందుల మండలంలోని రాగిమాను పల్లె, అచ్చవెల్లి, ఎర్రిపల్లె, ఎర్రబల్లె, కొత్తపల్లె, కణంపల్లె గ్రామాలలోని పోలింగ్ బూతులను వారు పరిశీలించారు.



పోలింగ్ బూతులలో సౌకర్యాలు ఉన్నాయా లేవా అని వారు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో ఏవైనా సౌకర్యాలు లేకుంటే అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని వారు సూచించారు. ఈ ఉప ఎన్నికలలో ప్రజలు స్వచ్ఛందంగా ఓట్లు వేయాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీల వీఆర్వోలు, బి ఎల్ వో లు, సచివాలయ సిబ్బంది, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతకు శక్తి యాప్
# ఓ రక్షణ కవచం

**ప్రిన్సిపాల్ కె.లక్ష్మీనారాయణ**

**రాయదుర్గం ఆగష్టు 01 సూర్య న్యూస్ :** కే టి ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు కళాశాల మహిళా సాధికారిక విభాగం మరియు జాతీయసేవా పథకం సంయుక్త నేతృత్వంలో



పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'శక్తి యాప్' పై అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డా' కే.లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ, కళాశాలకు విచ్చేసిన పోలీస్ అధికారుల సూచనల మేరకు శక్తి యాప్ పై అవగాహన పెంచుకోవాలని పిలుపుని చ్చారు. ప్రస్తుత సమాజంలో స్త్రీలపై ఎన్నో రకాల దారుణాలు జరుగుతున్నాయని వీటిని అరికట్టడానికి శక్తి యాప్ చాలా ఉపయోగపడుతుందన్నారు. ఏ.ఎస్.ఐ.విజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ నజీర్ ఖాన్లు ఈ యాప్ గురించి అవగాహన కల్పిస్తూ, స్త్రీలపై అకృత్యాలు అఘాయిత్యాలు, దాడులు జరిగినప్పుడు శక్తి యాప్ ను ఉపయోగించడం ద్వారా పోలీస్ కంట్రోల్ రూమ్ నకు మెసేజ్ పంపబడి పోలీసుల ద్వారా రక్షింపబడే తీరును చక్కగా వివరించారు. ఈ యాప్ ప్రపంచంలో ఏ ప్రదేశంలో ఉన్న పని చేస్తుందనీ, శక్తి యాప్ లోని 12 రకాల అంశాల గురించి చెబుతూ, బాల్యవివాహాలు, సైబర్ నేరాలు జరుగుతున్న తీరు, అమ్మాయిలు ప్రేమ వ్యవహారాల్లో పడి మోసాలకు, హత్యలకు గురవుతున్న సంఘటనలు చెప్పి చైతన్య పరిచారు. ముఖ్యంగా అమ్మాయిలు చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తూ చక్కగా చదువుకొని కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా'శ్రీనివాసులు మహిళా సాధికారత విభాగం సమన్వయకర్త పరీషా ఫిర్దోస్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి నారాయణ జి.కోదండరాములు సి.దొడ్డ నాగప్ప,మహిళా కానిస్టేబుల్ అశ్విని అధ్యాపకురాలు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.టి.ఆర్. భరోసా సామాజిక కొత్త పెన్షన్లు...
# పంపిణీ చేసిన ప్రజా ప్రతినిధులు,అధికారులు

**గన్నవరం ఆగష్టు 01 సూర్య న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, దశ దిశ నిర్దేశంతో గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ఆదేశానుసారం బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలో ఈరోజు ఉదయం జీవిత భాగస్వామి విభాగంలో వితంతువులకు కొత్తగా మంజూరైన ఎన్. టి. ఆర్. భరోసా సామాజిక పెన్షన్ లను నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ బెజవాడ వెంకట కృష్ణారావు, ఎం.పి.సి.ఎస్. అధ్యక్షులు మొవ్వ శ్రీనివాసరావు, గ్రామ టి.డి.పి. అధ్యక్షులు పల్లగాని వీరాంజనేయులు, పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు కనకవల్లి శేషగిరిరావు చేతులమీదుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ గత నవంబరులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఇచ్చిన హామీ మేరకు పెన్షన్



తీసుకుంటూ చనిపోయినవారి భార్యలకు మరుసటి నెల నుంచి పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గత వై.సి.పి. ప్రభుత్వంలో 2019 మే నెల నుంచి 2024 అక్టోబరు మధ్య కాలంలో పెన్షన్ తీసుకుంటున్న భర్తను కోల్పోయిన మహిళలకు పెన్షన్ మంజూరు కాలేదని, ఇలా మిగిలిపోయినవారిని గుర్తించి ఈనెల నుంచి వారికి జీవిత భాగస్వామి కేటగిరి క్రింద పెన్షన్ లను మంజూరు చేసినట్లు తెలిపారు. వితంతువులు ఈ పెన్షన్ ను ప్రతి నెల 1వ తారీఖున సరియైన సమయంలో తీసుకుని వారి అవసరాలకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టి.డి.పి. బి.ఎల్.ఎ.లు కసుకుర్తి వేణుబాబు, బత్తిన గంగాధర్, గ్రామ ప్రముఖులు కసుకుర్తి అర్జునరావు, మరీదు తిరుపతిరావు, అలుగుల ఆనందబాబు, బెజవాడ శ్రీనివాసరావు, దువ్వూరి ఏసురాజు, తొమ్మండ్రు ఆనందబాబు, బత్తుల సాంబశివరావు, దేవరపల్లి రవి, కాకరపర్తి వెంకటరత్నం, పంచాయితీ కార్యదర్శి పి. కృష్ణకాంత్, సచివాలయం సిబ్బంది జె.రామకృష్ణ, ఎమ్.శివపార్వతి, ఎస్.సామ్రాజ్యం, ఎమ్.సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శనివారం 02 ఆగస్టు, 2025

### విద్యారంగ మరియు ఆర్థిక సమస్యలపై
# ఫ్యాప్టో పోరాట కార్యక్రమం

**ఆలూరు (రూరల్) ఆగస్టు01 సూర్య న్యూస్:** విద్యారంగ మరియు ఆర్థిక సమస్యలపై ఫ్యాప్టో పోరాట కార్యక్రమాన్ని దశలవారీగా ప్రారంభిస్తున్నట్లు ఫ్యాప్టో ఆలూరు నాయకులు బంటనహాలు నాగరాజు, ఖాసీంలు అన్నారు. ఈ సందర్భంగా వారు ఆలూరు మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయం వద్ద ఫ్యాప్టో నాయకులతో కలిసి ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిర్వహించబోయే కార్యక్రమ వివరాల కరపత్రాలను విడుదల చేసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 18 డిమాండ్లతో కూడిన విషయాలపై ఫ్యాప్టో దశలవారీగా పోరాటాల కోసం పూనుకుందని ఇందులో భాగంగానే ఆగస్టు 2వ తేదీ కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం, ఆగస్టు 12వ తేదీన రాష్ట్రస్థాయి నందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు ఆయన వెల్లడించారు. ముఖ్యంగా ఉపాధ్యాయులకు పీ 4 కార్యక్రమాన్ని ఉపాధ్యాయులకు నిర్బంధించరాదని, ఉపాధ్యాయులకు బోధన తప్ప మరే ఇతర బోధనేతర కార్యక్రమాలను అంటగట్టరాదని వాటితో పాటు మరిన్ని డిమాండ్లను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో ఆలూరు మండల మరియు తాలూకా నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

**దేశయ్ మాధవరావు**

**నందవరంలో 23 నూతన పెన్షన్ లు పంపిణీ**

**నందవరం ఆగష్టు 01 సూర్య న్యూస్:** అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే సాధ్యమని, మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్, క్లస్టర్ ఇంచార్జ్, దేశయ్ మాధవరావు అన్నారు. శుక్రవారం నందవరంలో ఎన్టీఆర్ భరోసా నూతన్ పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందవరం మండలానికి 107,పెన్షన్లు మంజూరు చేసారని, నందవరం కు కొత్తగా 23 పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నెల ఒకటో తేదీనే పింఛన్లను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఒకటవ తేదీ ప్రభుత్వ సెలవు అయితే ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పింఛన్ డబ్బులు ఇంటి వద్దకు వెళ్లి అందిస్తూ వారికి ఆసరాగా నిలుస్తున్నామన్నారు. అలాగే రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్ష వైసీపీ కుట్రలు చేయడం శోచనీయమని,అన్నారు. గత ప్రభుత్వం మాదిరి కాకుండా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కసారి పెన్షన్ ఇస్తున్నామని, గతంలో కేవలం పెన్షన్ పంచేదానికే వాలంటరిల ద్వారా ప్రభుత్వ ధనాన్ని వృధా చేశారని, మరలా ఇప్పుడు మాత్రం మేము అధికారంలోకి వస్తే ప్రజలకు మంచి చేస్తామని మాయమాటలు చెబుతున్నారని,అన్నారు. గతంలో ఒకే కుటుంబంలో భర్తలు చనిపోయిన వారికి అదే కుటుంబంలో నూతన పింఛన్లు వచ్చాయని త్వరలో కూడా కొత్త పెన్షన్లు కూడా అవకాశం ఉంటుంది కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల కోసం మంచి చేస్తుందని తెలిపారు. అలాగే నాగులదిన్నె,కనకవీడు,హాలహర్వి, వివిధ గ్రామాల్లో కూటమి నాయకులు పెన్షన్ పంపిణీ చేశారు.



### చలివెందలలో బాబు షూరిటీ -
# మోసం గ్యారెంటీ కార్యక్రమం

**హిందూపురం ఆగస్టు01సూర్య న్యూస్:** మండల పరిధిలో ని చెలివెందల గ్రామంలో నియోజకవర్గ వైయస్సార్సిపి ఇంచార్జ్ టిఎన్.దీపికమ్మ గుడ్డంపల్లి వేణు రెడ్డి హిందూపురం రూరల్ మండల పరిధిలోని చలివెందుల, బీరేపల్లి, కగ్గళ్ళు పంచాయతీలలో వైసీపీ మండల కన్వీనర్ సి.రామాంజినప్ప ఆధ్వర్యంలో బాబు షూరిటీ– మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో భాగంగాప్రతి గడప గడపకు తిరిగి చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్–6 హామీలను గాలికి వదిలేశారనిఅధికారంలోకి వచ్చి 13 నెలలు కావస్తున్న ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని చంద్రబాబు ని నమ్మి ఓటు వేసినందుకు అన్ని వర్గాల ప్రజలు మోసపోతున్నారని,ఈ విషయాలు అన్నింటిని ప్రజలు అందరూ గమనించి రాబోవు రోజులలో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మధుమతిరెడ్డి, స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి అనంతపురం జిల్లా టాపర్‌గా రాఘవేంద్ర రెడ్డి

**చిలమత్తూరు ఆగష్టు 01సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ పరీక్షలో మండలంలోని లాలేపల్లి గ్రామానికి చెందిన రాఘవేంద్ర రెడ్డి సత్తా చాటాడు. వ్యవసాయ కుటుంబానికి చెందిన జి. రాఘవేంద్ర రెడ్డి 159 మార్కులు సాధించి ఉమ్మడి అనంతపురం జిల్లా టాపర్‌గా నిలిచాడు. జయచంద్ర రెడ్డి, రాధమ్మ దంపతుల కుమారుడైన రాఘవేంద్ర రెడ్డి చిన్ననాటి నుంచి పోలీస్ ఉద్యోగం పట్ల ఆసక్తి చూపిస్తూ తన లక్ష్యాన్ని ముందే నిర్ధారించుకున్నాడు. ఇప్పటికే 2022లో స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ ద్వారా జీడీ పోస్టుకు ఎంపికైన రాఘవేంద్ర, 2023లో తెలంగాణ పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్మెంట్‌లోనూ ఉత్తీర్ణత సాధించాడు. అయితే తన కంటున్న కల ఎస్సై కావాలని స్పష్టంగా తెలుసుకున్న ఈ యువకుడు ఆ ఉద్యోగాల్లో చేరక పోయాడు. అయితే తన లక్ష్యం ఎస్సై కావాలని నిర్ణయించుకున్న రాఘవేంద్ర రెడ్డి గత ఎంపికలను వదులుకున్నాడు. ఇప్పుడు ఏపీ కానిస్టేబుల్ ఉద్యోగంలో చేరి తరువాత ఎస్సై స్థాయికి ఎదగాలనే సంకల్పంతో ఉన్నాడు. రాఘవేంద్ర రెడ్డి ని గ్రామస్థులు, మిత్రులు, హర్షం వ్యక్తం చేస్తూ ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎంపికైన అభ్యర్థులకు సెప్టెంబర్ 1 నుండి శిక్షణ ప్రారంభమవుతుందని హోంమంత్రి తానేటి వనిత వెల్లడించారు.



# గిరిజన విద్యార్థుల మరణాలపై రౌండ్ టేబుల్ సమావేశం

**పార్వతీపురం ఆగష్టు 01 సూర్య న్యూస్:** గిరిజన విద్యార్థుల మరణాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి మొదటి సంతకం మేరకు గతంలో పనిచేసిన ఆదివాసీ ఆరోగ్యం సిబ్బందిని విధుల్లోకి తీసికోవాలని పలువురు గిరిజన, విద్యార్థి,ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేసారు. ఈ మేరకు పార్వతీపురం గిరిజన సామజిక భవనం లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్వతీపురం ఐ టీ డి ఏ నిధులు దారి మళ్ళించారని,ఆ డబ్బులతో వైద్య సిబ్బందిని నియమించవచ్చని తెలిపారు. గిరిజన అని పేరు చెప్పి, మంత్రులు, ఉప ముఖ్య మంత్రులు ఐన వారు గిరిజన విద్యార్థుల ప్రాణాలు కాపాడటానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. కనీసం పరిహారం కూడా ఇవ్వడం లేదని అన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో వసతి గృహాల్లో సరిపడా వంట, బోడనేతర సిబ్బంది లేక పూర్తి స్థాయిలో మెనూ అమలు జరగడం లేదని తెలిపారు. అధికారుల పర్యవేక్షణ సక్రమంగా చేయడం లేదని అన్నారు. గిరిజన విద్యార్థులు మరణిస్తున్న ప్రభుత్వం,అధికారులు,నిర్లక్ష్యంగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు తాడంగి సాయిబాబు,గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు పల్ల సురేష్, గిరిజన అభ్యుదయ సంఘం అధ్యక్షులు ఆరిక చంద్ర శేఖర్, ట్రైబల్ రైట్స్ ఫోరమ్ అధ్యక్షులు ఇంటికొప్పల రామకృష్ణ,కాంగ్రెస్ నాయకులు వంగల దాలి నాయుడు, పి డి ఎస్ ఓ నాయకులు సోమేశ్, ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు బుజ్జి,లిబరేషన్ పార్టీ నాయకులు పి. సంగం, పేరెంట్స్ అసోసియేషన్ నాయకులు శ్రీహరి, ఆదివాసీ సంఘం నాయకులు జగదీష్, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు గణేష్, పకిరు, ప్రజా సంకల్ప వేదిక నాయకులు కృపాకర్, న్యాయవాది వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.




# ఇన్చార్జిని నిలదీసిన ఓ మహిళ

**సమస్యలు పరిష్కరించని ప్రజా ప్రతినిధులు**

**కాలనీలకు త్రాగునీరు సరఫరా చేయాలని మహిళలు నిరసన**

**పెద్దకడబూర్ ఆగస్టు 01 సూర్య న్యూస్:** మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రాలయం తెదేపా ఇంచార్జ్ ఎన్ రాఘవేందర్ రెడ్డి ,కూటమీ నాయకులకుఈ కార్యక్రమంలో ఓచేత అనుభవం ఎదురైందని చెప్పుకోవచ్చు ఇన్చార్జి కార్యక్రమాన్ని ముగించుకొని ఆయన ప్రయాణాన్ని తిరిగి వెళుతున్న మార్గంలో కాలనీవాసులు ఆయన వాహనానికి కాలి బిందెలతో నిరసన తెలిపారు. కాలనీలో ఉన్న సమస్యలను ప్రజా ప్రతినిధులకు సమాచారం చేరివేసిన కూడా ఫలితం లేకుండా పోయిందని కాలనీవాసులు ఇన్చార్జి పై మండిపడ్డారు. కనీసం కాలనీలో త్రానీరు సరఫరా చేయకపోవడంతో కాలనీ మహిళలు ఆవేదనే వ్యక్తం చేశారు. వారి యొక్క సమస్యలు పట్టించుకోకుండా ఇంచార్జ్ వాహనానికి ఎక్కి వెళ్లిపోయారు. అనంతరం కాల్నివాసులు మాట్లాడుతూ మా కాలనీలో చాలా రోజుల నుంచి త్రాగునీరు సరఫరా చేయడం లేదని ఎన్నోసార్లుగా అధికారులకు సమస్యలు వివరించిన కూడా పట్టించుకోవడంలేదని కాలనీ మహిళలు మీడియాతో ఆవేదన వ్యక్తం చేశారు. మా యొక్క సమస్యను ఇంచార్జ్ కు వివరించాము సమస్యను పరిష్కరిస్తాడు లేదో అని కాలనీ మహిళలు గుసగుసలుగా మాట్లాడుకున్నారు. ఈ కార్యక్రమంలో రమాకాంత్ రెడ్డి, బసల దొడ్డి ఈరన్న, మీసేవ ఆంజనేయ, మల్లికార్జున, విజయ్ కుమార్ భాష, సుధాకర్, చిన్న తుంబలం నరసన్న, జనసేన గణేష్, బిజెపి పురుషోత్తం గౌడ్, కూటమీ నాయకులు తదితరు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం

**దేవనకొండ ఆగస్టు 01 సూర్య న్యూస్:** ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న దేవనకొండ బిజెపి సీనియర్ నాయకులు జంగం వీరయ్య. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుపేదల ఆశయాలు నెరవేర్చడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలవేళలో ఇచ్చిన వాగ్దానాలను ప్రజలకు అందించడంలో చొరవ చూపిస్తూ ఇచ్చిన హామీలను నెరవేర్చి దిశగా అడుగులు వేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు రాష్ట్రంలోని ప్రతి ఇంటికి నరేంద్ర మోడీ పథకాలు పూర్తిస్థాయిలో అందుతున్నాయన్నారు. సామాజిక పెన్షన్లు, ఉచిత బియ్యము, ఉచిత గ్యాస్, అనేక పథకాలను కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు బండి గింజల రంగన్న, దేవనకొండ సర్పంచ్ భర్త మాల బండ్లయ్య, మాజీ ఎంపీటీసీ ఆకుల వీరేష్, మలకన్న, జనసేన పార్టీ ఉచ్చిరప్ప, రామాంజనేయులు, వీఆర్వో కౌలుట్లయ్య, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



### నవజాత శిశు మరణాల పై జిల్లా అధికారులు
# వైద్య ఆరోగ్య శాఖ అధికారుల నిర్లక్ష్యం తగదు

**మరణాల మూలలపై అధ్యయనం చేయాలి**

**నివారణకై చర్యలు చేపట్టాలి:గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడా రాధాక్రిష్ణ**

**పాడేరు ఆగస్టు 01సూర్య న్యూస్:** పాడేరు, అరకు నియోజక వర్గల వ్యాపతంగా నవ జాత శిశు మరణాలు సంభవిస్తున్నప్పాటికి కూడా అధికారులు స్పందించక పోవడం బాధాకరమని, ఆదివాసీల పట్ల అధికార్లు ఇంత నిర్లక్ష్యంగా ఉండడం ఎంత వరకు సమంజసమనిగత కొన్ని నెలల వ్యవధిలో నవ జాత శిశు మరణాలు సంభవిస్తున్నప్పా టికి జిల్లా అధికార్లకు గాని, సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గానీ దాని మూలాలు అధ్యాయానికి కనీసం కమిటీ కూడా వేయలేక పోయారని గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడా రాధాక్రిష్ణ అధికార్ల వైఖరిపై తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మీడియా కు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఒకపక్క ఎపిడెమిక్ సీజన్ ప్రారంభం కావడంతో గిరిజనులు వివిధ రోగాల బారిన పడి మృత్యువాత పడుతూన్నారని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల కొరత పుష్కలంగా ఉందని, దానికి తోడు మారుమూల ప్రాంతాల్లో అధికవర్షాల కారణంగా బాలింతలు బయటికి వచ్చే అవకాశాలు లేదని , గ్రామ సందర్శనలో వైద్యది కారులు, సిబ్బంది కూడాసమయానికి వెళ్లకుండా నిరక్ష్యంగా వ్యవహరిస్తూ నవ జాత శిశు సంరక్షణ వైద్య సేవలు అందించపోవడం వల్లె మృత్యువాత పడుతూనే ఉన్నారని భావించాల్సి వస్తుందని, లేదా ఏ ఇతర కారణాల రీత్యా చనిపోతున్నారు వాటి మూలాలు ఎందుకు కనుగొలేదని ప్రశ్నించారు. అధికార్లు జిల్లా కేంద్రంలో కూర్చొని ప్రకటనలకే పరిమితం కావడం కాదని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రలో సందర్శన చేస్తే లోటుపాట్లు తెలుస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక మంది నవ జాత శిశు మరణాలు జరిగి తల్లిదండ్రుల కు శోకాన్ని మిగిల్చిందానీ, ఇతప్పు ఎవరిపై నెట్టలో అధికార్లే చెప్పాలన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, సంబంధిత శాఖ అధికారులు స్పందించి సత్వర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరల ఇదే పునరావృతంజరిగుతే ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు.



# అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి ఆగష్టు 01 సూర్య న్యూస్ :** మండలంలోని కమలపాడు రోడ్డులో గల, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో కటికే రెడ్డి శివరామరెడ్డి 2వ వర్ధంతి సందర్భంగా భార్య అంకాలమ్మ, కుమారుడు శివారెడ్డి,కోడలు వరలక్ష్మి, కూతుళ్లు అమరేశ్వరి, అల్లుడు వెంకటేశ్వర్ రెడ్డి,ప్రసన్న కుమారి, అల్లుడు విశ్వనాథరెడ్డి వీరి కుటుంబము అగాపే ఆశ్రమంలోని నిరాశ్రయులకు అన్నదానం ఏర్పాటు చేశారు. స్నేహితులు ఫక్రుద్దీన్, తిరణాంపల్లిఅంకల్ రెడ్డి పాల్గొన్నారు. కుటుంబమంతా కలిసి ఆశ్రమంలోని వారందరికీ భోజనాలు వడ్డించారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**1వ తేది వస్తే అవ్వా తాతల ముఖాల్లో ఆనందం చూస్తున్నాము**

**నియోజకవర్గ వ్యాప్తంగా 789 స్పౌజ్‌పెన్షన్లు మంజూరయ్యాయి ..అన్నదాతలను ఆదుకునే అన్నదాత సుఖీభవ అమలు**

**ఎన్నికలకు ముందు చేసిన ప్రతి వాగ్ధానం అమలు చేస్తున్నాం: ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**విడవలూరు ఆగస్టు01 సూర్య న్యూస్:** పేదల సంక్షేమమే లక్ష్యంగా సుపరిపాలన అందించే సామర్థ్యం కూటమి ప్రభుత్వానికి మాత్రమే వుందన్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆమె శుక్రవారం నాడు కోవూరు మండలం గుమ్మల దెబ్బ లోని గాంధీ గిరిజన సంఘం కాలనీలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి అవ్వ తాతలకు పెన్షన్ పంపిణీ చేస్తూ ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ రాష్టం ఆర్ధిక సంక్షోభంలో వున్నా ప్రతి నెల క్రమం తప్పకుండా 1 వ తేది పెన్షన్ పంపిణి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. 1 వ తేది ఆదివారం మరేదైనా సెలవు దినం వస్తే ఒక రోజు ముందుగానే పెన్షన్ల పంపిణి చేస్తూ మానవత్వం చాటుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. నాడు అన్న ఎన్టీఆర్ 250 రూపాయలతో పెన్షన్ ప్రారంభిస్తే నేడు చంద్రబాబు గారు 4 వేలకు పెంచారన్నారు. అవ్వా తాతలు మరొకరిపై ఆధార పడకుండా గౌరవప్రదమైన జీవితం గడిపేందుకై 3 వేలున్న పెన్షన్ 4 వేలుకు పెంచారన్నారు. గతంలో ఇస్తున్న 3 వేల రూపాయలున్న పెన్షన్ మొత్తాన్ని 6 వేలకు పెంచి దివ్యాంగులకు ఆర్థిక భద్రత కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా కొత్తగా 789 స్పౌజ్‌పెన్షన్లు మంజూరయ్యాయని కొత్తగా పెన్షన్లకు అర్హులైన వారు సచివాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎన్నికలకు ముందు చేసిన ప్రతి వాగ్ధానం అమలు చేస్తున్నామని రేపే అన్నదాతలను ఆదుకునే అన్నదాత సుఖీభవ పథకం అమలులోకి రానున్నదన్నారు. దీపం పథకం ద్వారా అక్క చెల్లెమ్మలు ఏడాదికి 3 సిలెండర్లు అందిస్తున్నాం, కుటుంబంలో బడి ఈడు పిల్లలు ఎంతమంది వున్నా ఎటువంటి పరిమితులు లేకుండా ప్రతి ఒక్కరికి తల్లికి వందనం పథకం మేలు చేసామన్నారు. ఆగష్టు 15 న మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక గతంలో తట్టెడు మట్టికి నోచుకోని రోడ్ల బాగుచేసున్నాం. రాష్టాన్ని పారిశ్రామిక అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు సుబ్బయ్య, ఎంపీడీఓ శ్రీహరి రెడ్డి, కోవూరు సర్పంచ్ యాకసిరి విజయమ్మ, ఎంపీపీ తుమ్మల పార్వతి, కోవూరు టిడిపి అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి టిడిపి బూత్ కమిటీ కన్వీనర్లు, క్లస్టర్ మరియు యూనిట్ ఇంచార్జీలు పాల్గొన్నారు.





EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# ఎంపీటీసీ ఎన్నికకు మూడు నామినేషన్

**విడవలూరు ఆగస్టు 01 సూర్యన్యూస్ :** మండల కేంద్రమైన విడవలూరు బిట్ వన్ ఎంపీటీసీ ఎన్నికకు మూడు నామినేషన్లు సేకరించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి మోహన్ రావు చెప్పారు. శుక్రవారం ఐదు గంటల వరకు నామినేషన్లో స్వీకరించినట్లు ఆయన తెలిపారు. చలంచర్ల కామేశ్వరమ్మ 2 నామినేషన్లు వేయగా కానూరు ప్రవలిక ఒక నామినేషన్ వేసినట్లు ఆయన తెలిపారు. మొత్తం మూడు నామినేషన్లు ఎన్నికకు దాఖలైనట్లు అని చెప్పారు. నేడు పరిశీలన ఎంపీటీసీ ఎన్నికకు వచ్చిన నామినేషన్లను శనివారం నాడు పరిశీలిస్తామని ఆయన తెలిపారు.

# నేడు బయ్యారం మండలానికి రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు భూమి సునీల్ రాక

**మండల రైతులు సమావేశానికి హాజరు కాగలరు- మండల తాహాశీల్దార్ నాగరాజు**

**మహబూబాబాద్ ఆగస్టు 01 సూర్య న్యూస్:** జిల్లాలోని బయ్యారం మండలంలోని రెవెన్యూకు సంబంధించిన సమస్యలపై,ఇతర వ్యవసాయ సాగు, యాంత్రీకరణ సాగు



సలహాల సూచనల కొరకు రాష్ట్ర రైతు సంఘం కమిషన్ నాయకులు శనివారం బయ్యారం మండలానికి వస్తున్నట్లు మండల తాహాశీల్దార్ నాగరాజు,మండల వ్యవసాయ అధికారి రాంజీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో రైతులకు ఉన్న భూమీ సంబంధించిన సమస్యలపై సలహాలు సూచనలు ఇచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ ధరణి కమిటీ సభ్యుడు వ్యవసాయ చట్టాల నిపుణులు,న్యాయవాది ఎమ్.సునీల్, రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి మండలంలోని బయ్యారం రైతు వేదికలో శనివారం సాయంత్రం 4 గంటలకు రైతులతో సమావేశానికి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల రైతులు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకోగలరని తాహాశీల్దార్ కోరారు.

## బాల గంగాధర్ తిలక్ 100వ వర్ధంతి సందర్భంగా

# ఆయనకు నివాళులు

**మహబూబాబాద్ ఆగస్టు 01 సూర్య న్యూస్:** భారత స్వాతంత్ర్య పోరాట దిగ్గజాలలో ఒకరైన బాల గంగాధర్ తిలక్ 100వ వర్ధంతి సందర్భంగా ఆయనకు మండల కాంగ్రెస్



నాయకులు పెద్దినేని వెంకటేశ్వరరావు నివాళు లర్పించారు.ఆయన తెలివితేటలు, ధైర్యం స్వరాజ్యం అనే ఆలోచన ప్రజలను ప్రేరేపిస్తూనే ఉన్నాయని అన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేయడానికి తిలక్ చేసిన ప్రయత్నాలను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు.ఆయన తెలివితేటలు, ధైర్యం, న్యాయ భావం,స్వయం పాలన అనే ఆలోచన ప్రజలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయన్నారు. తిలక్ ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని ఎలా రేకెత్తించారో, స్వరాజ్యం మన జన్మహక్కు, దానిని నేను సాధించి తీరుతాను అనే నినాదాన్ని ఎలా ఇచ్చారో పెద్దినేని వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

## దేవొక్తి చిడిపి సర్వీస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**కొవ్వూరు ఆగస్టు 01 సూర్య న్యూస్ :** దేవొక్తి చిడిపి సర్వీస్ ఆధ్వర్యంలో 100 మంది పేదవారికి అన్నదాన కార్యక్రమన్ని డాక్టర్ మూర్తి తాళ్ళపూడి మంగన్న సర్జికల్ అండ్



మెటర్నటీ నర్సింగ్ హోమ్ వారి ఆర్థిక సహాయం తో కొవ్వూరు గోష్పద క్షేత్రం దగ్గర ఉన్న పేదవారికి, మరియు రాజమండ్రి పుష్కర్ ఘాట్ దగ్గర ఉన్న పేదవారికి భోజనాలు అందించడం జరిగిందని అని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ప్రతినిధులు ప్రత్తిపాటి నాగరాజు, కిషోర్ లు పాల్గొన్నారు.

## చిలమత్తూరు మండలంలో

# స్పౌజ్ పెన్షన్లు పంపిణీ

**పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపి జనసేన నాయకులు**

**చిలమత్తూరు ఆగస్టు 01సూర్య న్యూస్ :** మండల వ్యాప్తంగా నూతనంగా మంజూరైన స్పౌజ్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు నందమూరి




బాలకృష్ణఆదేశాల మేరకు శుక్రవారం మండలంలో, అర్హులైన పెన్షన్ దారులకు స్వయంగా పింఛన్ అందజేసిన, చిలమత్తూరు టీడీపి. కన్వీనర్ ఎగువింటి శ్రీనివాస్, జనసేన కన్వీనర్ చిన్న ప్రవీణ్ మరియు టీడీపి. జనసేన. నాయకులు ఏ కష్టం వచ్చినా ఎల్లవేళలా మీకు మేమున్నాం అంటూ కొండంత భరోసా ఇచ్చిన కూటమి నాయకులుఈ సందర్భంగా కూటమి టీడీపి జనసేన కన్వీనర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీలో ఏపీ ప్రభుత్వం ఒక పండుగలా నిర్వహిస్తుందని భర్త చనిపోతే వెంటనే భార్యకు పెన్షన్ అందించేలా చర్యలు చేపట్టిందని.. గతంలో 6 నెలలకు ఒకసారి కొత్త పెన్షన్లు మంజూరు చేసేవారని కానీ ఇప్పుడు కొత్తగా పెన్షన్ మంజూరు విధానంలో కీలక మార్పులు తీసుకువచ్చి లబ్దిదారులకు వెంటనే పెన్షన్ అందేలాచేస్తున్నామని అంకితభావం, నిబద్ధత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సొంతమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు గౌరి శంకర్, లక్ష్మీనారాయణ యాదవ్,చంద్ర, నాగేంద్ర, వేణు. ఆటో రామంజి, జగదీష్, నారాయణస్వామి, సచివాలయ ఉద్యోగులు, పాల్గొన్నారు.

## మండలంలో పండుగలా ఎన్టీఆర్ భరోసా ఫించన్ పంపిణీ

**- ఐటిడిపి నాయకులు హనుమంతు**

**హొళగుంద ఆగస్టు 01 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం మాట నిలబెట్టుకున్నారనీ అవ్వ తాతల



ముఖాల్లో చిరునవ్వు చూడాలన్న ఆయన ఆశయం నెల మొదటి రోజు పండుగలా ఎన్టీఆర్ భరోసా ఫించన్ పంపిణీ జరుగుతున్న దృశ్యం చూస్తే తెలుస్తుందని ఐటిడిపి నాయకులు హనుమంతు అన్నారు.ఐ టి డి పి హనుమంతు ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఉదయం ఆరు గంటలకే లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్లి సచివాలయం సిబ్బందితో కలిసి బుత్ నెం. 45 ఇంద్రానగర్ కాలనీలో టీడీపీ, జనసేన,బిజెపి, తెలుగు యువత ఐటీడీపీ నాయకులు, కార్యకర్తలు పింఛన్లను పంపిణీ చేశారు.

# దయనీయ స్థితిలో నిరాశ్రయుల వసతి గృహం

## రేకు షెడ్ లో వేడికి మాడిపోతున్న వృద్ధులు

**పార్వతీపురం ఆగష్టు 01 సూర్య న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఓబీసీ పార్వతిపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలినాయుడు, జిల్లా నాయకులు కోలా కిరణ్ కుమార్ తదితరులు నిరాశ్రయుల వసతిగృహం (నైట్ షెల్టర్) ను పరిశీ లించారు. ఈ సందర్భంగా వారు అక్కడ సిబ్బందితో పాటు ఆశ్రయము పొందుతున్న వృద్ధులు, నిరాశ్రయులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరలు మండిపోతున్న ఈ రోజుల్లో ఒక వ్యక్తికి ఒక రోజుకి 50 రూపాయలు ఏ విధంగా సరిపోతాయని ప్రశ్నించారు. ఒక పూటకి కర్రీ పాయింట్ లో కూరా సాంబార్ కూడా 50 రూపాయలకే వచ్చే పరిస్థితి లేదన్నారు. అటువంటిది నిరాశ్రయుల వసతి గృహంలో ఆశ్రయం పొందుతున్న ఒక వ్యక్తికి రోజుకి మూడు పూటలా ఆహారానికి 50 రూపాయలు ఏ విధంగా సరిపోతాయని ప్రశ్నించారు. అంతేకాకుండా గత 17 నెలలుగా బిల్లులు చెల్లించకపోతే వసతిగృహం నిర్వహణ ఏ విధంగా జరుగుతుందన్నారు. అలాగే వృద్ధులు నిరాశ్రయుల కోసం నిరంతరం పనిచేస్తే సిబ్బందికి కనీస వేతనం ఇవ్వాలన్నారు. పనికి తగ్గ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఉన్నతాధికారులు



నిరాశ్రయుల వసతిగృహం (నైట్ షెల్టర్ ) ను తనిఖీ చేసి, ఆశ్రయం పొందుతున్న వారి సాధక బాధకాల పట్ల స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇటువంటి ఆధారం లేనటువంటి వృద్ధులు అధికంగా ఉన్నారన్నారు. ఉన్న భవనం కూడా సరిపడకపోవడంతో ఆడ మగ ఒకే దగ్గర వరుసగా బెడ్స్ వేసుకొని ఉంటున్నారన్నారు. ఎక్కువ మంది అయ్యేటప్పుడు చాపల పై నేల పడుకునే పరిస్థితి ఉందన్నారు. తక్షణమే భవన వస్తే కల్పించాలన్నారు. అంతేకాకుండా రేకు షెడ్ లో నిరాశ్రయులు మలమల మాడిపోయే పరిస్థితి ఉందన్నారు. ఆశ్రమం పొందుతున్న వారు దాదాపు వృద్ధులే ఎక్కువగా ఉన్నారన్నారు. రేపు షెడ్ లో వారి పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఉన్నతాధికారులు పాలకులు అర్థం చేసుకోవాలన్నారు. అలాగే నిరాశ్రయుల వసతి గృహం పక్కనే పెద్దగా డ్రైనేజీ ఉండడంతో అపారిశుద్ధ్యంతో వారు అవస్థలు పడుతున్నారన్నారు. దీనివల్ల అనారోగ్యానికి కూడా గురవుతు న్నారన్నారు. తక్షణమే మున్సిపల్ యంత్రాంగం స్పందించి పారిశుద్ధ్య మెటీరియల్ అందజేసి, నిర్వహణ చేప ట్టాలన్నారు. అలాగే వైద్య సదుపాయాన్ని సైతం కల్పించాల న్నారు. పండుటాకుల పట్ల దయ చూపించాలన్నారు. నిర్వహణకు సంబంధించి వైసిపి, కూటమి నాయకులు, కుమ్ములాట మానుకొని నిరాశ్రల వసతి గృహం (నైట్ షెల్టర్ )లో ఉన్నవారికి వసతులు కల్పించాలని కోరారు. దీనిపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.

# పరిసరాలను పరిశుభ్రంగా... ఉంచుకోవాలి : ఎంపీడిఓ

**నందవరం ఆగష్టు 01 సూర్య న్యూస్ :** గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ఎంపీడిఓ పుల్లయ్య అన్నారు.శుక్రవారం నందవరం మండలం హాలహర్వి



గ్రామంలో ప్లాసిక్ కవర్లు,ప్లాస్టిక్ గ్లాసులు ప్లాస్టిక్ బాటిల్స్ ప్రజా ఆరోగ్యం పై ఎలాంటి ప్రమాదకరమైన ప్రభా వితం చేస్తున్నయో అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజల ఆరోగ్యం మెరుగుపడాలన్న ఉద్దేశంతో గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుతూ ప్రతి గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ హరిత రాయబారుల ద్వారా సేకరించి సమీపంలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు తరలించి వాటి నుంచి సంపద తయారు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి సందీప్ , పంచాయితీ కార్యదర్శి సుజాత,గ్రామ సర్పంచ్ తిమ్మప్ప గ్రామ పెద్దలు దావీదు , జయరాజు ,దాసు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక పెన్షన్‌లతో లబ్ధిదారులకు భరోసా

**బీజేపీ జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి**

**అరకు /అల్లూరి ఆగష్టు 01 సూర్య న్యూస్:** సామాజిక పెన్షన్ లతో వృద్ధులు, వింతంతు వులకు, దివ్యంగులకు ఆర్థిక భరోసా చేకూరుతుందనీ బీజేపీ జిల్లా అధ్యక్షులు మఠం



శాంత కుమారి అన్నారు, శుక్రవారం స్థానిక కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది తో కలిసి మఠం పంచాయతి లోని ఏం. బొడ్డ పుట్టు, జాకరవలస, సంతోష పురం గ్రామాల్లో సామాజిక పెన్షన్ ల పంపిణి కార్యక్రమం లో పాల్గొనీ నూతనంగా బొడ్డ పుట్టు గ్రామం లో వచ్చిన స్పవుజ్ పెన్షన్ ను వితంతు మహిళకు మిగతా లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు,ఈ కార్యక్రమం లో బీజేవైఎం అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, బీజేపీ సీనియర్ నాయకులు ధనసాని రామలింగం, టీడీపీ నాయకులు భీమ్ బాబు, సింహ చలం నాయుడు, పంచాయతీ కార్యదర్శి శివ కృష్ణ, వెల్ఫేర్ అసిస్టెంట్ కిషోర్ కుమార్ రాజు, సర్వేయర్ మనీషా, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉమా రాణి, కూటమి కార్యకర్తలు,లబ్ధిదారులు పంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ అశోక్ గజపతి రాజును సన్మానించిన...

# ఎంపీ వేమిరెడ్డిప్రభాకర్ రెడ్డి

**విడవలూరు ఆగష్టు 01 సూర్య న్యూస్:** ఇటీవల గోవా గవర్నర్‌గా నియమితులైన మాజీ టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతి రాజు ని నెల్లూరు



పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు సన్మానించారు. కేంద్రం అశోక్ గజపతి రాజును ఇటీ వల గోవా గవర్నర్ గా నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం ఢిల్లీ విమానాశ్రయంలో అశోక్ గజపతి రాజు దంపతులను కలిసిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానిం చారు. గోవా గవర్నర్ గా నియమితులు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. దేశానికి మరిన్ని సేవలు అందించాలని ఎంపీ వేమిరెడ్డి ఆకాంక్షించారు.

# సైబర్ నేరగాళ్ల ముఠా అరెస్ట్

**రాయదుర్గం ఆగస్టు 01 సూర్య న్యూస్:** సైబర్ నేరగాల నుంచి స్వాధీనం చేసుకున్న రూ.41.20 లక్షల నగదు,08 సెల్ ఫోన్ లు,కారు,20 ఏటిఎం కార్డ్స్,15 సిమ్ కార్డ్స్,05






బ్యాంక్ పాస్ బుక్కులు,10 చెక్కు బుక్కులు,02 రూటర్స్ స్వాధీనం.ఐదుగురు సైబర్ నేరగాళ్ల ముఠా అరెస్ట్.కాంబోడియా దేశం నుండీ ఫేక్ యాప్ ల ఆపరేట్ .డిల్లీ కేంద్రంగా ఫ్రాడ్ డబ్బును ఫేక్ అకౌంట్లలోకి బదలాయించిన గుట్టు రట్టు చేసిన అనంతపురం ఎస్పీ పి.జగదీష్ ఆధ్వర్యంలో పోలీసులు రాయదుర్గం మండలం వేపరాళ్లకు చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ను నమ్మించి రూ.1,73,99,333/- లు సైబర్ మోసానికి పాల్పడిన వైనందేశ వ్యాప్తంగా క్రియేట్ చేసిన 13 ఫేక్ అకౌంట్లలోకి సదరు డబ్బు వెళ్లినట్లు దర్యాప్తులో వెల్లడి.కొనసాగుతోన్న సమగ్ర విచారణ.డిల్లీ కేంద్రంగా ఫేక్ అకౌంట్ల ద్వారా పలు అకౌంట్లలోకి ఫ్రాడ్ చేసిన డబ్బు మార్పిడి.క్రిప్టో కరెన్సీ ద్వారా దేశం దాటించేందుకు సిద్ధమైనట్లు పోలీసులకు సమాచారం.జిల్లా చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా సైబర్ నేరగాళ్ల ముఠాను అరెస్టు చేసి భారీగా నగదు,తదితరాలను సీజ్ చేసిన వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్ **అరెస్టు చేసిన సైబర్ నేరగాళ్ల ముఠా వివరాలు :** 1.భావనేష్ గోయల్ శ్యామ్ జి వయసు 48 సం.లు తిలక్ నగర్, వెస్ట్ ఢిల్లీ 2.ధర్మేంద్ర సింగ్ వయసు 43 సం.లు భైసకుర్ గ్రామము,బి బి నగర్ బులంధశాహర్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రము. 3.సాపిరెడ్డి కోదండరామ దుర్గసాయి ప్రసాద్ వయసు 32 సం.లు ఎస్ ర్ నాయక్ నగర్ ఐ డి ఏ జీడిమెట్ల,హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రము.4.కొంగతి కృష్ణ వయస్సు 43 సం.లు చందర్లపాడు మండల కేంద్రం, ఎన్టీఆర్ జిల్లా5.వడ్లమూడి ఫణికుమార్,వయస్సు 39 సం లు చందర్లపాడు మండల కేంద్రం ఎన్టీఆర్ జిల్లా.వీరికి సహకరించిన వారిలో ఓ ప్రయివేట్ బ్యాంకు మేనేజర్ కూడా ఉన్నారు.త్వరలో అరెస్టు చేస్తాం అని అన్నారు.ప్రశంస కాంబోడియా దేశం వేదికగా ఫేక్ యాప్ లు ఆపరేటింగ్.డిల్లీ కేంద్రంగా ఫ్రాడ్ మొత్తాలను ఫేక్ బ్యాంకు అకౌంట్లలోకి బదలాయిస్తూ తీవ్రమైన సైబర్ నేరాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్ల ముఠా గుట్టురట్టు చేసిన రాయదుర్గం సి.ఐ లు జయనాయక్,వెంకటరమణ,షేక్ జాకీర్,ఎస్సైలు నాగమధు, గుర్నాథరెడ్డీల ఆధ్వర్యంలో పోలీసు బృందాలను జిల్లా ఎస్పీ పి జగదీష్ అభినందించారు.

# కామ్రేడ్ బానోత్ జేత్రామ్ కు విప్లవ జోహార్లు

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ

**మహబూబాబాద్ ఆగస్టు01 సూర్య న్యూస్:** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చొక్లా తండ పార్టీ శాఖ సభ్యుడు కామ్రేడ్ బానోత్ జేత్రామ్ గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ అనారోగ్యానికి గురై గురువారం రాత్రి హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో మృతి చెందాడు.కామ్రేడ్ జేత్రామ్ మృతి పట్ల సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం మండల కమిటీ విచారాన్ని వ్యక్తం చేస్తూ శుక్రవారం కామ్రేడ్ బానోతు జేత్రామ్ మృతదేహంపై పార్టీ అరుణపతాకాన్ని కప్పి విప్లవ జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ జేత్రామ్ తండ్రి చంద్యా కామ్రేడ్ దొరన్న నాయకత్వంలో తొలితరం కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా కొనసాగుతూ తన తుది శ్వాస వరకు కూడా పార్టీలోనే కొనసాగాడని చంద్యా మరణాంతరం వారసత్వంగా తన చిన్న కుమారుడైన వెంకట్రాం పార్టీ సభ్యునిగా చేరి తన తుది శ్వాస వరకు పార్టీ సభ్యునిగా శాఖ కార్యదర్శిగా అనేక ప్రజా



ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించాడు.తమ్ముడి వారసత్వంగా కామ్రేడ్ జేత్రామ్ కూడా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలో సభ్యునిగా చేరి తన శక్తి మేరకు పార్టీలో పని చేస్తూ మండల,జిల్లా,రాష్ట్ర,ఢిల్లీలో నిర్వహించిన రైతాంగ పోరాటాల్లో అనేక ప్రజా పోరాటాలలో పాల్గొంటూ నిజాయితీగా పనిచేశాడు. నిరక్షరాసుడైన పార్టీలోఎన్ని ఒడిదుడుకులు వచ్చినా తను నమ్ముకున్న రాజకీయాల కోసమే నిలబడ్డ వ్యక్తి జేత్రామ్ అని నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు.కామ్రేడ్ జేత్రామ్ మరణం వారి కుటుంబానికే కాకుండా ఈ ప్రాంత విప్లవోద్యమానికి తీరని లోటుగా భావిస్తున్నాం. కామ్రేడ్ జేత్రామ్ కు వినమ్రంగా విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి బంధుమిత్రులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాం.ఈ సంతాప కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు తోకల వెంకన్న,రామచంద్ర మురళి,తేజావత్ రామచంద్రు,బానోత్ బాలాజీ,తేజావత్ భక్న్య, లాకవత్ బద్రు. సక్రాం.రాముడు సపవట్ భాస్కర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శనివారం 02 ఆగస్టు, 2025

# జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి

**ఇళ్ళస్థలాలు కూడా వెంటనే ఇవ్వాలి...ఆగస్టు 5న జర్నలిస్టుల డిమాండ్స్ డే**

**జయప్రదం చేయాలని ఏపీయూడబ్ల్యూజే పిలుపు**

**కర్నూలు ఆగస్టు 01సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా అర్హులైన జర్నలిస్టులకు నేటికి కొత్త అక్రిడేషన్లు ఇవ్వలేదని, మూడు నెలలకు ఒక్క సారి పొడిగిస్తూ



వస్తూనే ఉందని, ఈ సారి పొడిగించకుండా కొత్త అక్రిడేషన్లు ఇవ్వాలని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూ డబ్ల్యూజే) రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోరంట్ల కొండప్ప, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎన్వీ సుబ్బయ్య, జిల్లా సలహాదారులు వైవీ క్రిష్ణారెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈ.ఎన్.రాజు, కే శ్రీనివాస్ గౌడ్, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కే నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర సమితి సభ్యులు మధుసుధన్ గౌడ్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సుంకన్న, కోశాధికారి అంజి, జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి, జిల్లా సహాయ కార్యదర్శులు శివ రాజ్ కుమార్, అవినాష్, వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మధు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తుందని ఆశించామున్నారు. అయితే ఆశించిన స్థాయిలో లేదన్నారు. ముఖ్యంగా కొత్త అక్రిడేషన్లు ఇవ్వడంలో వాయిదాల మీద వాయిదాలు వేస్తూ పోతుందన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల ఎంతో మంది అర్హులైన జర్నలిస్టులు అక్రిడేషన్ సౌకర్యం కోల్పోయారని, ఈ ప్రభుత్వం రాకతో అందరికీ కొత్త అక్రిడేషన్లు వస్తాయని ఆశించారన్నారు. అయితే ఏడాది పూర్తి అయినా కొత్త అక్రిడేషన్లు ఇవ్వకుండా పొడిగిస్తూ వస్తోందన్నారు. దీంతో అర్హత ఉండి కూడా చాలా మంది అక్రిడేషన్లకు నోచుకోలేక పోతున్నారన్నారు. ప్రధానంగా హెల్త్ కార్డు కు దరఖాస్తు చేసుకోవాలి అంటే అక్రిడేషన్ కావాల్సి వస్తోందన్నారు. కనుక ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంకా పొడిగించకుండా కొత్త అక్రిడేషన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టులకు యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని, యాంటీ అటాక్ కమిటీలు వెంటనే వేయాలని కోరారు. అలాగే జర్నలిస్టుల కు ఇళ్ల స్థలాలు అందని ద్రాక్షగా మారాయన్నారు. గతంలోని ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తామని జీవో లు విడుదల చేయడం, తీరా ఎన్నికల కోడ్ రావడం తో ఇళ్ల స్థలాల అంశం మరుగున పడుతూ వస్తోందన్నారు. ఈ సారి అలా కాకుండా కూటమి ప్రభుత్వం మానిఫెస్టో లో పేర్కొన్న విధంగా జర్నలిస్టులకు ఎన్నికల సమయంలో కాకుండా తక్షణమే ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు ఇంటి నిర్మాణానికి కూడా సహకరించాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న జర్నలిస్టుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ.. ఆగస్టు 5న జర్నలిస్టు డిమాండ్స్ డే నిర్వహించాలని రాష్ట్ర కమిటీ ఆదేశించిందన్నారు. కనుక జర్నలిస్టులు అన్ని కేంద్రాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## మరకుంటపల్లిలో తలమర్ల రోడ్డు వాసులకు

# నీటి కష్టాలు

**పది రోజులుగా నీటి సరఫరా లేక అవస్థలు - అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**

**కొత్తచెరువు ఆగస్టు 01 సూర్య న్యూస్ :** మరకుంటపల్లి గ్రామంలో తలమర్ల రోడ్డుకు చెందిన వాసులు, గత పది రోజులుగా తాగునీటి సమస్యతో తీవ్రంగా బాధపడుతున్నారు. కొత్తచెరువు రోడ్డుకు పైపులైన్లు వేసి నీటి సరఫరా ప్రారంభించారు. తలమర్ల రోడ్డుకు ఉన్న ఇళ్లకు తమ ప్రాంతానికి నీరు రావడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామస్తుల వివరాల ప్రకారం, పంచాయతీ కార్యదర్శి ఇటీవల కొత్తచెరువు ప్రధాన రోడ్డుకు మాత్రమే పైప్‌లైన్ వేసి నీటి సరఫరా ప్రారంభించారు. అయితే తలమర్ల రోడ్డు వైపు ఉన్న ఇళ్లకు నీటి కనెక్షన్ ఇప్పటికీ ఇవ్వలేదు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్ కి ఫోన్ ద్వారా తెలియజేసినప్పటికీ, సర్పంచ్ కి చెప్పడం జరిగింది. పైప్లైన్ వేపిస్తాను అని అంటున్నారు అని పది రోజుల నుంచి చెప్పడం జరుగుతున్నది కానీ పని మాత్రం పంచాయతీ కార్యదర్శి చేపించడం లేదని కాలనీవాసులు తెలిపారు.వర్షాకాలంలో కూడా తాగునీటి కోసం ఇంత ఆందోళన ఉండడం వల్ల ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మా పక్క కాలనీకు నీళు వస్తున్నా, మాకు మాత్రం రావడం లేదు. అధికారుల మాటలు మాటలుగానే మిగిలిపోతున్నాయి నీటి సమస్య మాత్రం తీర్చడం లేదని ఓ మహిళ వాపోయింది.

## నాయీ ప్రతిభా పురస్కారం 2025

# అవార్డు గ్రహీతలకు ఘణ సన్మానం

**నాయీ పిల్లర్స్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం**

**ఫౌండేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ నాగవెల్లి ఉపేందర్**

**మిర్యాలగూడ ఆగస్టు 01 సూర్య న్యూస్** పట్టణంలో ప్రతిభావంతులైన నాయీ బ్రాహ్మణ విద్యార్థులను ఉన్నత విద్య కై ప్రోత్సహించాలి అనే ఉద్దేశంతో నాయీ పిల్లర్స్ ఫౌండేషన్



ఆధ్వర్యంలో నాయీ ప్రతిభా పురస్కారాలు నిర్వహిస్తున్నాం అని నాయీ పిల్లర్స్ ఫౌండేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ నాగవెల్లి ఉపెందర్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎస్ఎస్సి , ఈపసెట్ ఎంట్రన్స్ లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నాయీ బ్రాహ్మణ విద్యార్థులను ఎంపిక చేసి నాయీ ప్రతిభా పురస్కారాలతో సత్కరిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం నాయీ ప్రతిభా పురస్కారం 2025 కి ఎంపికైన రాయించి భవ్య ను 5000 రూపాయల నగదు బహుమతితో సత్కరించారు.అదేవిధంగా ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన నేరేడు కొమ్ము మీనా,చిత్తలూరీ స్వాతి లను ఘణంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆలగడప గిరిధర్ మాట్లాడుతూ ప్రతిభావంతులైన నాయీ బ్రాహ్మణ విద్యార్థులను ఎంపిక చేసి వారిని నాయీ ప్రతిభా పురస్కారాలతో ప్రోత్సహించడం హర్షణీయం అన్నారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత విద్య కై ప్రోత్సహిస్తూ నగదు బహుమతితో చేయూతనిస్తున్న నాయీ పిల్లర్స్ ఫౌండేషన్ వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు ఎలుగుబెల్లి కృష్ణమూర్తి,నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రాయించి నర్సింహా, ప్రధాన కార్యదర్శి మేడిపల్లి సైదులు,కేతెపెల్లి యాదగిరి,గోలి యాదగిరి, నాగవెల్లి యాదగిరి హనుమంతు,కడ్తాల వెంకట్, రమేష్,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## హుకుంపేట మండల పరిధిలో

# సారా బట్టీలపై వరుస దాడులు

**సారా తయారికి వినియోగించే 5000 లీటర్ల బెల్లం పులుపు, మరియు సారా ధ్వంసం**

**అరకు/ అల్లూరి ఆగస్టు 01 సూర్య న్యూస్ :** అల్లూరి జిల్లా హుకుంపేట మండలం పరిధిలో గల పలు ప్రాంతాల్లో పాడేరు ఎక్సైజ్ సీఐ ఆచార్య ఆధ్వర్యంలో నేడు సారా బట్టీలు పై మెరుపు దాడులు చేపట్టారు. ఈ దాడులపై సీఐ ఆచార్య మీడియాతో మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారులు మరియు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ ఆదేశాలు డి.ఎస్.పి అహ్మద్ పర్యవేక్షణలో నేడు ఎక్సైజ్ శాఖ,ఎన్ఫోర్స్మెంట్ హుకుంపేట పోలీసులు మమేకమై మూకుమ్మడిగా హుకుంపేట మండలం తీగల వలస పంచాయతీ పరిధిలోగల రాతులుపుట్టు గ్రామ పరిసరాల్లో సారా బట్టీలపై దాడులు చేసి సారా తయారీకి సిద్ధం చేసిన 5000 లీటర్ల బెల్లం పులుపును కొంత సారాను ధ్వంసం చేయడం జరిగిందని, పోలీసులను చూడగానే సారా తయారు చేస్తున్న వారు పారిపోయారని వారిని కూడా వేగవంతంగా పట్టుకొని కేసులు నమోదు చేస్తామని తెలిపారు.





ఈ సందర్భంగా యువతకు చెపుతున్న ముఖ్య విషయం ఏమిటంటే గంజాయి సారాయి వంటి జోలికి వెళ్లి మీ జీవితాలు నాశనం చేసుకోవద్దని శ్రద్ధగా చదువుకొని బంగారు భవిష్యత్తు ఏర్పరచుకోవాలని అలాగే మీ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా గంజాయి పండించిన సారాయి తయారుచేసిన సంబంధిత తక్షణమే మాకు తెలియజేయాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడడం జరుగుతుందని తెలుపుతూ నవోదయ కార్యక్రమం ద్వారా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి మత్తు పదార్థాల వలన జరిగే నష్టాలు ప్రజలకు తెలియజేస్తామని, ఏది ఏమైనప్పటికీ ఏజెన్సీ ప్రాంతంలో గంజాయి, సారాయి వంటివి పూర్తిస్థాయిలో నిర్మూలన చేసి ఏజెన్సీ ప్రాంతంలో గంజాయి, సారా వంటి పదాలు కూడా వినపడకుండా చేయడమే ధ్యేయమని తెలిపారు. ఏదేమైనా ఈ మధ్యకాలంలో జరుగుతున్న వరుస దాడులు సంబంధిత అధికారులు పనితీరు చూస్తుంటే ఏజెన్సీ ప్రాంతంలో మత్తు పదార్థాలు అనే పేరు రాబోయే రోజుల్లో వినబడదు అనడంలో ఎటువంటి సందేహం లేదు.

## విశ్వ హిందూ పరిషత్ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడిగా

# ఎన్నికైన దేవిరెడ్డిపల్లి రాజేష్

**రాయదుర్గం ఆగస్టు 01 సూర్య న్యూస్:** విశ్వ హిందూ పరిషత్ రాయదుర్గం శాఖ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఇప్పటివరకు హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రజల్లో హిందూ




ధర్మంపై చైతన్యం నింపడం కోసం అలుపెరగకుండా పనిచేస్తూ, గో సంరక్షణ, దేవాల యాలు, వాటి సంస్కృతి సాంప్రదా యాలు పరిరక్షిస్తూ, ఆక్రమణకు గురైన మరియు నిరాదరణకు గురైన ఆలయాల విషయంలో పోరాడుతూ, పట్టణం నడిబొడ్డున బజరంగి హనుమాన్ ను స్థాపించి. ఇలా నాలుగు సంవత్సరాలుగా శక్తివంచన లేకుండా నిరంతరం పనిచేస్తూ గతంలో ఎన్నడూ లేని విధంగా విశ్వ హిందూ పరిషత్ ను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లడం జరిగింది. అంతేకాకుండా రాయదుర్గం ప్రాంత ప్రజలు విశ్వ హిందూ పరిషత్ దృష్టికి తీసుకువచ్చిన అనేక విషయాలపై స్పందించి వారితో కలిసి పోరాడి రాయదుర్గం ప్రాంత ప్రజల మన్ననలు పొందానని నమ్ముతున్నాను. రాయదుర్గం ప్రాంత ప్రజల సహాయ సహకారాలతో విశ్వహిందూ పరిషత్ కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకోవెళ్ళడం జరిగిందని తెలియజేస్తున్నాను.గత కొన్ని సంవత్సరాలుగా నా పని తీరును నిశితంగా పరిశీలించిన విశ్వ హిందూ పరిషత్ రాష్ట్రస్థాయి పెద్దలు నన్ను అభినందిస్తూ ఇటీవల నెల్లూరులో జరిగిన విశ్వ హిందూ పరిషత్ రాష్ట్రస్థాయి సమావేశంలో అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడిగా నాకు బాధ్యతలు అప్పగించిందని తెలియజేయుటకు సంతోషిస్తున్నాను. జిల్లా ఉపాధ్యక్షుడిగా విశ్వ హిందూ పరిషత్ ఆశయాల కోసం, హిందూ ధర్మ పరిరక్షణ కోసం, ప్రజల్లో హిందూ ధర్మంపై చైతన్యం నింపడం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేస్తున్నాను. గత నాలుగు సంవత్సరాలుగా నన్ను ఎంతో అభిమానించి, ఆదరించిన రాయదుర్గం ప్రాంత ప్రజలకు ఎప్పటికీ కృతజ్ఞతగా ఉంటానని తెలియచేస్తున్నాను. అలాగే నాతోపాటు చేదోడు వాదోడుగా ఉంటూ అన్ని కార్యక్రమాలలో నాకు సహకరించిన నాతోటి కమిటీ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈనెల 5వ తేదీన రాయదుర్గంలో జరిగే విశ్వ హిందూ పరిషత్ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో నియమించబోయే రాయదుర్గం నూతన అధ్యక్ష కార్యదర్శులకు కమిటీ సభ్యులకు మీ సహాయ సహకారాలు ఎప్పటిలా కొనసాగించాలని కోరుతూ దేవిరెడ్డిపల్లి రాజేష్ కోరారు.

## ప్రజల దాహార్తిని తీరుస్తున్న..

# జిసి ఐ స్వచ్ఛంద సంస్థ

**రావులపాలెం ఆగస్టు 01సూర్య న్యూస్:**

ప్రజల దాహార్తిని తీర్చేందుకు జి సి ఐ గ్లోబల్ కొలబరేషన్ ఇనిషియేషన్ అనే స్వచ్ఛంద సేవా సంస్థ కృషి అభినందనీయమని రావులపాలెం గ్రామ ఉపసర్పంచ్ గొలుగూరి ముని రెడ్డి



పేర్కొన్నారు.శుక్రవారం గ్రహ పరిధిలోని బండ్రేవు పుంత రోడ్ లో జి సి ఐ సంస్థచే ఏర్పాటు చేసిన బోర్వెలను ఈ ప్రారంభించారు. గత కొంతకాలంగా ఈ వార్డులో నీటి కొరకు అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన వాలంటరీగా పని చేసిన మెరిపే రాజు వారి ఇబ్బందులను సంస్థ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన సంస్థ నిర్వాహకులు బోర్ వెల్ ను ఏర్పాటు చేసేందుకు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం బోర్ వేసి దానిని శుక్రవారం గ్రామ ఉప సర్పంచ్ ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పట్ల సంఘటితంగా

# ఉద్యమిద్దాం

**సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ**

**జగ్గయ్యపేట ఆగస్టు01 సూర్యన్యూస్:** దేశంలో జరుగుతున్న అన్యాయాలు,అరాచకాల పట్ల సంఘటితంగా ఉద్యమించాల్సిన తరుణం ఆసన్నమైందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ పార్టీశ్రేణులకు పిలుపు నిచ్చారు.భారత కమ్యూనిస్ట్ పార్టీ యన్టిఆర్ జిల్లా ద్వితీయ మహాసభల సందర్భంగా శుక్రవారం స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద సీపీఐ ఏర్పాటు చేసిన సభలో వనజ మాట్లాడారు. దేశంలో మత రాజకీయాలు నడుస్తున్నాయని మణిపూర్ మంటలు ఇంకా ఆరలేదని అన్నారు.దేశంలో అదాని, అంబానిల హవా నడుస్తున్నదని వారి వ్యాపార సామ్రాజ్యాల విస్తరణకు ప్రభుత్వం దన్నుగా నిలుస్తున్నదని అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోడీ అమెరికా ప్రసిడెంట్ ట్రంప్ ట్రాప్ లో పడిపోయారని,ఆయన






యుద్ధం ఆపమంటే ఆపివేశారని అగ్రరాజ్యం కనుసన్నల్లోకి భారత్ లాంటి పెద్ద దేశం వెళ్లడం దారుణమన్నారు.రాష్ట్రంలో ఇటీవల వచ్చిన కూటమి ప్రభుత్వ పాలన జగన్ పాలనకంటే అధ్వాన్నంగా ఉందని అన్నారు.రాష్ట్రం,దేశం నానాటికి అప్పుల్లో కూరుకపోతుంటే కార్పోరేట్ల ఆస్తులు ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్నాయని అన్నారు.రాష్ట్రంలో లంచ గొండి తనం తాండవం చేస్తున్నదని,లంచం ఇవ్వందే పనులు జరగడం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు జల్లి విల్సన్ మాట్లాడుతూ దేశంలోనూ,రాష్ట్రం లోనూ అధ్వాన్న పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోటేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్ ,పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు. ఈసభకంటే ముందు సీనియర్ కమ్యూనిస్ట్ నాయకులు మహ్మద్ మన్సూర్ స్మారక స్థూపాన్ని రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ఆవిష్కరించారు.అనంతరం జగ్గయ్యపేట పట్టణంలో కోదాడ రోడ్డు ఆర్టిసి డిపో వద్ద నుండి యన్టిఆర్ సర్కిల్ మీదుగా కమలథీయేటర్, బస్టాండ్ మీదుగా బలుసుపాడు సెంటర్ పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సభ వేదిక వరకు సిపిఐ పార్టీ భారీ ర్యాలీ చేపట్టింది.ఈ ర్యాలీలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ,సిపిఐ యన్టిఆర్ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్,సిపిఐ జాతీయ నాయకులు అక్కినేని వనజా,మాజీ యంయల్సి జెన్ని విల్సన్,ఎఐవైయఫ్ జాతీయ కార్యదర్శి పరుచూరి రాజేంద్ర,జగ్గయ్యపేట సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ,పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు,ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, బిల్డింగ్ వర్క్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నీలకంఠం ప్రసాద్,మండల కార్యదర్శి మెటికల శ్రీనివాసరావు,సహయ కార్యదర్శులు మాశెట్టి రమేష్, షేక్ కరీం,భోగ్యం నాగులు,మహ్మద్ అసదుల్లా మరియు వివిధ కార్మిక సంఘాల నాయకులు,పార్టీ సభ్యులు, సానుభూతి పరులు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**సిపిఐ కార్యదర్శి వెంకట రాములు పిలుపు**

**వేముల జులై 01సూర్య న్యూస్:** స్థానిక కార్యాలయంలో జరిగిన సిపిఐ వేముల మండల సమితి సమావేశంలో సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు మాట్లాడుతూ సిపిఐ సంస్థాగతంగా శాఖలు, మండలాలు, పట్టణాలు, నగరాలు ఏరియాలు, జిల్లాల మహాసభలు పూర్తి చేసుకొని ఆగస్టు 20 నుండి 25 వరకు ఒంగోలులో రాష్ట్ర మహాసభలు నిర్వహించుకుంటున్నట్లు పేర్కొన్నారు. గత మూడు సంవత్సరాల కాలంలో పార్టీ ఉద్యమం, ప్రస్తుత రాజకీయ, సామాజిక సమస్యలపై చర్చించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమంపై భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ఉంటుందన్నారు. 2014 ఎన్నికల్లో నరేంద్ర మోడీ, యువ తకు ఇచ్చిన హామీ సంవత్సరానికి కోటి ఉద్యోగాలు, విదేశీ బ్యాంకుల్లో నల్ల ధనం, తీసుకువచ్చి ప్రజలకు పంచుతామన్న హామీల అమలు గాలికొదిలేశారన్నారు. మోదీ 11సంవత్స రాల పాలనలో అన్ని రంగాల్లోను విఫలం చెందారని కేవలం అదానీ, అంబానీలకు, కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెట్టడంలో సఫలం అయ్యారన్నారు. దేశంలో 1శాతం



ఉన్న బడాబాబుల చేతుల్లో 40శాతం సంపద ఉందని, 50శాతం ఉన్న ప్రజల వద్ద మాత్రం 3శాతం సంపద మాత్రమే ఉందన్నారు. కార్పొరేట్లకు మోదీ ఊడిగం చేయడం తప్ప దేశ ప్రజలకు చేసేందేమీ లేదన్నారు. దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టి లౌకిక రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేయడం, మనుస్మృతి విధానాలతో పాలన చేస్తున్నారని దుయ్యబట్టారు. దేశంలో అనేక కులాలు, మతాలకు చెందిన ప్రజలు ఐక్యంగా ఉన్నారంటే కేవలం బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగతోనే అని తెలిపారు. మోదీ, బాబు డబుల్ ఇంజన్ సర్కార్ రాష్ట్రాన్ని అప్పులు రాష్ట్రంగా మార్చారని,రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రం చేసిందేమీ లేదనీ విమర్శించారు. విద్యుత్ చార్జీల తగ్గింపు కోసం, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా, నాడు జగన్, ఆదాని చేసుకున్న సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని.. ఆగస్టు 5వ తేదీన పులివెందుల విద్యుత్ ఏడి, కార్యాలయం వద్ద జరిగే ఆందోళనను విజయవంతం చేయాలన్నారు.. ఆగస్టు 23న ఒంగోలులో జరగనున్న రాష్ట్ర మహాసభల ర్యాలీ , బహిరంగ సభలను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈశ్వరయ్య, వేముల మండల కార్యదర్శి చాంద్ బాషా, సింహాద్రిపురం మండల కార్యదర్శి అమీర్ భాష , ఓబయ్య ,సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోకులాలకు బిల్లుల చెల్లింపులో
# జాప్యం చేయరాదు

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు, ఆగస్టు 01: (సూర్య న్యూస్ ప్రతినిధి):** గోకులాల బిల్లులు చెల్లింపులలో జాప్యం చేయరాదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలో నరేగా పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాడి పశువులకు నీడ కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మినీ గోకులాల పేరుతో షెడ్ల నిర్మాణాలు చేపట్టింది. ఉపాధి హామీ నిధులతో పశు సంవర్ధక శాఖ సహకారంతో ఈ షెడ్ల నిర్మాణాలకు లబ్దిదారులను ఎంపిక చేశారు. జిల్లా వ్యాప్తంగా 2,795 మినీ గోకులాల షెడ్లు నిర్మించడమే ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. ఒక్కో షెడ్ నిర్మాణానికి సుమారు రూ.2.30 లక్షల అంచనా వ్యయంతో రూ.62.93 కోట్ల మంజూరుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. పనుల్లో పురోగతి చూపేలా షెడ్ల పనులు పూర్తికాగానే 10 రోజులలో బిల్లులు అప్లోడ్ చేయాలన్నారు. కాంట్రాక్టర్లు, పొలిటికల్ వారితో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించి పనులను పూర్తి చేయాలన్నారు. ఏమైనా మీ పరిధిలో పనులు ఇబ్బంది ఉంటే నా దృష్టికి తీసుకుని రావాలన్నారు. ఏ పనులు అయితే జరిగాయో ఆ పనులు మాత్రమే ఆన్లైన్ నందు మెటీరియల్ షీట్ నందు అప్లోడ్ చేసి ఎస్టిమేషన్ రెడీ చేయాలన్నారు. పూతలపట్టు, చౌడేపల్లి నందు ఎస్ ఈ ఇరిగేషన్ పనులపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. పోస్ట్ ఆఫీసులో జీరో అకౌంట్ ఓపెన్ చేసుకోవచ్చు అని సిస్టం వినియోగించుకో వచ్చునన్నారు. పోస్ట్ ఆఫీస్ లో చాలా ఉపయోగాలు ఉన్నాయని పోస్ట్ ఆఫీస్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి డ్వామా, డిఈ లు, ఏ ఈ లు, ఇరిగేషన్ అధికారులు, ఏపీ డీలు, ఏపీవోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## అక్రమ నిర్మాణాలు చేపడుతున్న...
# రియల్ ఎస్టేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోండి

**- కలెక్టర్, ఆర్డిఓ లకు బాధితుల విజ్ఞప్తి**

**తిరుపతి, ఆగస్టు 01 (సూర్య న్యూస్ ప్రతినిధి):** తన పల్లి మెయిన్ రోడ్డు స్వర్ణముఖి నదిపై అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని తన పల్లి ప్రజలు కలెక్టర్ ఆర్డీవోకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు శుక్రవారం వినతి పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా బాధిత తన పల్లి గ్రామ ప్రజలు మాట్లాడుతూ తన పల్లి మెయిన్ రోడ్డు సమీపంలోని శ్రీ చైతన్య కాలేజ్ వద్ద కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా స్వర్ణముఖి నదిపై ప్రధాన రోడ్డు మార్గంలో ఎటువంటి అనుమతులు లేకుండా పెద్ద పైపులు పెట్టి మట్టితో నింపి రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నారు. ఈ నిర్మాణం వల్ల నది ప్రవాహం ఎక్కువైతే మా గ్రామాలు ఆ నీటి ప్రవాహంలో కొట్టుకొని పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మా గ్రామాలకు రాకపోకలు పూర్తిగా స్తంభించి పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కలెక్టర్ ఆర్డీవో సంబంధిత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై తగిన చర్యలు తీసుకొని తన పల్లి మెయిన్ రోడ్డు భద్రతకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తన పల్లి గ్రామ బాధిత ప్రజలు ఉన్నారు.



## చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం శంఖంపల్లి పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టిన
# చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

**పాకాల, ఆగస్టు 01 (సూర్య న్యూస్ ప్రతినిధి):** చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని పాకాల మండలం శంఖంపల్లి పంచాయతీలోని ఆగస్టు 1వ తేదీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ను అవ్వ, తాత, వికలాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలకు అధికారులు, కూటమి ప్రభుత్వ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లిఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఎమ్మెల్యే పులివర్తి నాని గారు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి నెల ఒకటవ తేదిన క్రమం తప్పకుండా కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతుందని తెలిపారు.దానిలో భాగంగా శుక్రవారం శంఖంపల్లి పంచాయతీలో అధికారులతో కలిసి ఎమ్మెల్యే గారు స్వయంగా వెళ్లి లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేశారు.పాకాల మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛను 100% పూర్తి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. పెన్షన్ దారులు ఇంటి వద్దనే ఉండి పెన్షన్ తీసుకోవాలని కోరిన ఆయన ప్రజల కష్టాలను, సమస్యలు తెలిసినవారు కాబట్టే మా పెద్దాయన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెల క్రమం తప్పకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరిగుతుందని తెలియజేశారు. కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ముందుకు వెళ్తానని ప్రజలకు ఎమ్మెల్యే గారు తెలిపారు.కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం అని తెలిపిన ఆయన ప్రజా సమస్యలు ఉంటే స్థానిక నాయకుల ద్వారా కానీ మండల నాయకుల ద్వారా కానీ త్వరితగతిన పూర్తి చేయాలని నాయకులకు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండలస్థాయి అధికారులు,కూటమి ప్రభుత్వంనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయురాలని సన్మానిస్తున్న
# స్కూల్ పేరెంట్స్ కమిటీ సభ్యులు.

**వెదురు కుప్పం సూర్య న్యూస్ ప్రతినిధి ఆగస్టు1** మండలంలోని చవనపల్లి ఎంపీ యు పి స్కూల్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు తులసమ్మ మేడం ను బదిలీపై వేరే స్కూల్ కి ట్రాన్స్ఫర్ అవడంతో స్కూల్ పేరెంట్స్ కమిటీ సభ్యులు కలిసి తులసమ్మ మేడంకు ఘనంగా సన్మానం చేసి వీడ్కోలు పలికారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మా గ్రామంలో గత ఎనిమిది సంవత్సరాలుగా మా పిల్లలకు విద్యాబోధన ఎంతో చక్కగా నేర్పించి మా పిల్లలు పై చదువులకు వెళ్లే విధంగా చేసిన మా స్కూల్ టీచర్ కి మేము చేస్తున్న చిన్న సిరి సన్మానమని తెలిపారు ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు, చైర్మన్, వైస్ చైర్మన్, స్కూల్ టీచర్ షణ్ముగం ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మోసకారి జగన్ జైలుకెళ్లడం ఖాయం

**వైసీపీ కాలగర్భంలో కలిసిపోతుంది..ప్రజలు చాచి లెంపకాయ కొట్టినా వైసీపీ నాయకులకు బుద్ధి రాలేదు ... కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

**ఆత్రేయపురం ఆగస్టు01 సూర్య న్యూస్ :** అవినీతి బురదలో కూరుకు పోయిన వైసీపీ నాయకులు తమ బురదను ప్రజారంజకంగా పాలిస్తున్న కూటమి ప్రభుత్వంపై చల్లాలని చూస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మండిపడ్డారు. శుక్రవారం ఆత్రేయపురం మండలం తాడిపూడి గ్రామంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన మోసాల జగన్ అవినీతి కేసుల్లో త్వరలో జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం ప్రజారంజకంగా పరిపాలిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. 2019లో పింఛన్ల మొత్తాన్ని రూ.3000 చేస్తానని నమ్మబలికి తీరా అధికారంలోకి వచ్చాక పెంచుకుంటూ పోతాను అంటూ మోసం చేసిన ఘన చరిత్ర జగన్మోహన్ రెడ్డిదన్నారు. కూటమి అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ మొత్తాన్ని ఒకేసారి పెంచిందని, ఒకే దఫాలో రూ.7వేలు అందించిందని, నెలనెలా 4వేల రూపాయలు అందిస్తుందని అన్నారు. అమ్మ ఒడి కుటుంబంలోని అందరి విద్యార్థులకు వేస్తానని చెప్పి మోసం చేసి ఒక్కరికే వేసిన ఘనత జగన్ ది అయితే, తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. రైతు భరోసాలో సైతం జగన్ రైతుల్ని మోసం చేశారని వ్యాఖ్యానించారు. సంక్షేమ పథకాల అమలులో నాడు వైసిపి అబద్ధాలు చెబితే, కూటమి ప్రభుత్వం చెప్పింది చెప్పినట్లు అమలు చేస్తుందన్నారు. సూపర్ సిక్స్ హామీలతో పాటు తాము ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని, ఒక్కొక్క పథకాన్ని అమలు చేసుకుంటూ వస్తున్నామని రేపు అన్నదాత సుఖీభవ అమలవుతుందని, త్వరలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, నిరుద్యోగ భృతి కూడా అమలవుతాయని ఎమ్మెల్యే బండారు వ్యాఖ్యానించారు. కూటమి పాలన చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, అవాకులు చవాకులు పేలుతున్నారని వ్యాఖ్యానించారు. వైసీపీ నాయకుల మాయపు మాటలు, మోసపు మాటలు ప్రజలు నమ్మే రోజులు పోయాయన్నారు. గురువింద గింజ తన నలుపు తెలుసుకోలేనట్లు అవినీతిలో కూరుకుపోయిన వైసీపీ నాయకులు, కూటమి పాలనపై, తనపై ఆరోపణలు చేయడం, అవినీతి చక్రవర్తిగా పేరుగాంచిన వ్యక్తి ప్రభుత్వంపై, తనపై విమర్శలు చేయటం హాస్యాస్పదమన్నారు. అవినీతి చక్రవర్తి అవినీతి చరిత్ర ఏమిటో ప్రజలందరికీ తెలుసన్నారు. ఎన్ని విమర్శలు చేసిన బండారు సత్యానందరావు మౌనంగా ఉంటారు..కుక్కలు మొరుగుతున్నాయిలే అని చూస్తూ ఊరుకుంటారని అనుకోవడం ఇకనుంచి కుదరదన్నారు. అవాకులు చవాకులు పేలితే తగిన విధంగా బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కోసంపూడి రామ కృష్ణంరాజు, ముదునూరి వెంకటరాజు గబ్బర్ సింగ్, ముళ్లపూడి భాస్కరరావు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## శ్రీశైలం పూజారి నుంచి దొంగిలించిన
# నగదు రికవరీ

**శ్రీశైలం(దేవస్థానం) ఆగస్టు 01 సూర్య న్యూస్ :** శ్రీశైల మల్లన్న క్షేత్రంలో హుండీలో దొంగిలించిన నగదును పూజారి నుండి రికవరీ చేసినట్లు శ్రీశైలం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ ప్రసాదరావు తెలిపారు. సీఐ తెలిపిన వివరాలు మేరకు గత నెల 16.7. 2025 తెల్లవారుజామున హెచ్.విద్యాధర్ పరిచారకుడు స్వామివారి గర్భగుడిలోని హుండీ లో కొంత డబ్బును దొంగలించినాడని సివిఎస్ఓ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో దర్యాప్తులో భాగంగా శుక్రవారం ఉదయం జగద్గురు మఠం వద్ద పూజారిని అదుపులోనికి తీసుకొని విచారించగా విషయాలను వెల్లడించారని వివరించారు. ఇప్పటికీ గర్భగుడిలో స్వామివారిని హుండీ లో 12 సార్లు డబ్బులు దొంగిలించినట్లు పూజారి వెల్లడించినట్లు తెలిపారు. హుండీలో నుంచి మొత్తం 3,79,200 రూ. దొంగలించినట్లు తెలిపారు. ఈ దొంగలించిన సొమ్మును ఒక మోటారు సైకిల్ను, తన ఇంటి మరమ్మతులకు కొరకు కొంత సొమ్మును ఖర్చు చేసినట్లు వెల్లడించినట్లు వివరించడం జరిగింది. అతని నుండి 1,24,200 రూ నగదు రికవరీ చేశామన్నారు. నంద్యాల జిల్లా ఎస్పీ అధీరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ సూచనల మేరకు అతని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తము ఆత్మకూరు కోర్టులో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.




# ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించండి

**- డీసీహెచ్ఎస్ పద్మాంజలీదేవి**

**పెనుమూరు, ఆగస్టు01 (సూర్య న్యూస్ ప్రతినిధి):-** శుక్రవారం మండలకేంద్రం లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని డీసీహెచ్ఎస్ పద్మాంజలీదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె హాస్పిటల్ లోని పలు రికార్డులను తనిఖీచేశారు.హాస్పిటల్ కు వచ్చే రోగులకు అన్ని సమ యా లలో అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యసేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్ర మంలో హాస్పిటల్ ప్రధాన వైద్యాధికారి శ్రీదర్ బాబు,డాక్టర్ గీతాకుమారి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాధులు వాపించకుండా ప్రజల్లో...
# అవగాహన కల్పించిన వైద్యాధికారులు

**ఫ్రైడే డ్రై డే సందర్భంగా కార్యక్రమం నిర్వహణ**

**యాడికి ఆగస్టు 01సూర్య న్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని యాడికి రెండో సచివాలయం నందు జిల్లా మలేరియా అధికారి డి ఓబులు ఆదేశాను ప్రకారము బిడికల ఆఫీసర్ డాక్టర్ పరమేశ్వర్ డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. వార్డు నందు ప్రజలు ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే తప్పక పాటించాలని తెలియజేయడం జరిగింది. వార్డు నందు గల తోటలను పరిశీలించి తొట్లలోని లార్వాను తొలగించి మరియు వార్డు నందు కాలువలలో అబౌట్ స్ప్రే చేయించడం జరిగినది వార్డు నందు ప్రజలకు పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించి వార్డు నందు కాలువలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేయడం జరిగింది. అలాగే ఇంట్లోనూ నీటి తొట్లను ప్రతి శుక్రవారంశుభ్రంగా కడుక్కొని ఒక గంట ఆరబెట్టిన తర్వాత మరియు తొట్లనందు నీరు నింపుకొన్న వల్లేనని తెలియజేయడం జరిగినది. అలాగే వార్డు నందు ప్రతి ఇంటికి వెళ్లి ఫీవర్ సర్వే తనిఖీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, మేల్ సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, ఏఎన్ఎం విజయ మేరీ మేల్ హెల్త్ అసిస్టెంట్ శరత్, ఆశా కార్యకర్తలు సులోచన, సుబ్బలక్ష్మి, సునీత మొదలగు వారు పాల్గొన్నారు.



# కానిస్టేబుల్ ఫలితాలలో యాడికి వాసుల ప్రతభ

**యాడికి ఆగస్టు 01 సూర్య న్యూస్ :** ప్రభుత్వం ప్రకటించిన కానిస్టేబుల్ ఫలితాలలో యాడికి గ్రామానికి చెందిన ఇద్దరు కానిస్టేబుల్ అర్హత సాధించడం జరిగింది. వివరాల మేరకు చిన్నవేపమాను వీధి కి చెందిన నేతి బొట్టు రంగప్ప, నేతి బొట్టు లీలావతి కుమారుడు నేతి బొట్టు శ్రీనివాస్, లాలప్ప కాలనీకి చెందిన కల్లమడి కంబగిరి కుమారుడు కల్లమడి రామకృష్ణ ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ ( ఎపిఎస్పి ) విభాగానికి ఎన్నిక కావడం జరిగింది.నేతిబొట్టు శ్రీనివాస్ గత ఎనిమిది సంవత్సరాల నుండి పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతూ స్థానిక విజన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ పోటీ పరీక్షలు రాయడం జరిగింది. కల్లమడి రామకృష్ణ డిగ్రీ పూర్తిచేసుకుని కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతూ ఖాళీ సమయంలో తన తండ్రికి చేదోడుగా ఆకుతోటకు పనికి వెళుతూ ఉండేవాడు.కానిస్టేబుల్ ఫలితాల లో ఓపెన్ విభాగంలో వీరు ఎన్నిక కావడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు విజన్ ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలపడం జరిగింది.







# అడ్డగోలు తవ్వకాలు పట్టించుకోరా...!

**మట్టి, గ్రావెల్ అక్రమ తవ్వకాలపై చర్యలు ఎక్కడ...?...ఎమ్మెల్యే గారు జర లుక్కేయండి...!**

**నెల్లూరు ఆగస్టు 01 సూర్య న్యూస్:** చెరువులో అడ్డగోలుగా మట్టి, గ్రావెల్ తవ్వకాలు జరుగుతుంటే మాత్రం పట్టించుకోరు, సాగునీటిని పొలాలకు మళ్లించుకునేందుకు పనులు చేస్తుంటే అనుమతి తీసుకోవాలంటారా అంటూ , రెవెన్యూ అధికారుల తీరుపై ప్రజలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం తాళ్లపాలెం చెరువులో అడ్డగోలుగా జరుపుతున్న తవ్వకాలలో చోద్యం చూస్తూ అధికారులు ఉండిపోవడం పట్టణంలో అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.ఇది చెరువా లేక గట్టు అనే సందేహంలో ప్రజలు నిర్విరి పోయారట .. అక్రమ మట్టి తోలి సొమ్ము చేసుకుంటున్నారట కూటమి నాయకులు...ఇది విన్న కూటమిలోనే మరో వర్గ నాయకులు ముక్కును వేలేసుకుంటున్నారట ..కావలిలో గత ప్రభుత్వంలో అక్రమ గ్రావెల్ తోలుతున్నారంటూ వాట్సాప్ గ్రూపులో తప్పుడు రాతలు రాసిన కొంతమంది నాయకులు వాటా ఎంత అనే అనుమానం కలుగుతుందంట పట్నంలోని ప్రజలకు.రాత్రి సమయంలో చెరువులోనే సుమారు పదుల సంఖ్యలో ట్రాక్టర్లు జెసిబి లతో తాళ్లపాలెం చెరువును కూటమి నాయకులు తవ్వేసారట.. చెరువులో మట్టి తవ్వకాలకు అనుమతులను రెవెన్యూ అధికారులు తవ్వకందారులపై అవాజ్య ప్రేమ కనబరుస్తూ అనుమతులను రెన్యువల్ చేయడంపై ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదట..ఎమ్మెల్యే సారు తాళ్లపాలెం చెరువుపై ఓ లుక్ వెయ్యండి అంటూ పట్టణ ప్రజలు వేడుకుంటున్నారట..ఈ విషయంపై ఇప్పటి వరకు అధికారులు స్పందించలేదు.ఇక నైనా అధికారులు స్పందించి వీటిపై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.





సూర్య



## ఎన్డీఏ ప్రభుత్వం హామీలన్నీ నెరవేరుస్తోంది

**ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

**తిరుపతి ఆగస్టు 01 (సూర్య న్యూస్ ప్రతినిధి):** పెన్షన్లు సమయానికి లబ్దిదారుల ఇంటికి వెళ్ళి అందిస్తున్న ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికే దక్కిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. స్పౌజ్ పెన్షన్లను ఐదేళ్ళ తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు పునరిద్ధరించారని ఆయన చెప్పారు. రెండో డివిజన్ సచివాలయం ఒకటి పరిధిలో పెన్షన్లను ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శుక్రవారం ఉదయం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ తిరుపతిలో 18 వేల 773 మందికి 8 కోట్ల 25 లక్షలా 7 వేల 500 ల రూపాయులు ప్రతి నెలా అందిస్తున్నట్లు చెప్పారు. 2019 మే నుంచి 2024 అక్టోబర్ వరకు నిలిచిపోయిన స్పౌజ్ పెన్షనలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు లబ్దిదారులకు అందించినట్లు ఆయన తెలిపారు. తిరుపతిలో 285 మందికి స్పౌజ్ పెన్షన్లు అందుకున్నారని ఆయన చెప్పారు. సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని ఆయన తెలిపారు. శనివారం అన్నదాత సుఖీభవ పథకం తొలివిడతగా పిఎం కిసాన్ తో కలిపి ఏడు వేల రూపాయలను రైతుల ఖాతాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జమ చేయనున్నట్లు ఆయన చెప్పారు. అలాగే ఈనెల 15వ తేదీ ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనుందని ఆయన తెలిపారు. మహిళలకు ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు అందించిందని ఆయన చెప్పారు. తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి 15వేల రూపాయలు ఎన్డీఏ ప్రభుత్వం చెల్లించిందని ఆయన తెలిపారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనలో భాగంగా మెగా డిఎస్సీని నిర్వహించడంతో పాటు వివిధ శాఖల్లోని ఖాళీల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేస్తోందని ఆయన చెప్పారు. అయితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సూపర్ సిక్స్ అమలుపై అసత్య ఆరోపణలు చేస్తోందని ఆయన విమర్శించారు. పెన్షన్ ను రెండు వేల నుంచి మూడు వేలు పెంచడానికి ఐదు ఏళ్ళు తీసుకున్న వైసిపి నాయకులకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మన కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, ఎస్సీ కార్పొరేషన్ డైరక్టర్ కుమారమ్మ, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, డి.ఈ.రమణ, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**హామీలను అమలుపరిచే ఘనత కూటమి ప్రభుత్వానిదే**


**టిడిపి నాయకులు రాజేష్, అమరేంద్ర**

**గూడూరు,ఆగస్ట్01(సూర్య న్యూస్ ప్రతినిధి)** రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకులు బచ్చల రాజేష్ రెడ్డి, మేఘనూరు మాజీ సర్పంచ్ బీసీ విభాగం టిడిపి నాయకులు ముమ్మడి అమరేంద్ర యాదవులు తెలిపారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా పండగల నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని మేఘనూరు సచివాలయ పరిధిలోని అయ్యావారిపాలెంలో నిర్వహించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా భర్త పెన్షన్ పొందుతూ మృతి చెందిన భార్యకు వితంతు పెన్షన్ ను గూడూరు ఎంపీడీవో మధుసూదన్ రావు, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో టిడిపి నాయకులు రాజేష్, అమరేంద్ర, మేనకూరు కృష్ణారెడ్డి ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ గతంలో వైసీపీ ప్రభుత్వంలో అనర్హులకు పెన్షన్ పంపిణీ చేశారని అర్హులైన వారందరికీ కూటమి ప్రభుత్వంలో గత వైసిపి ప్రభుత్వం లో ఇచ్చే పెన్షన్ కన్నా ఒక్కసారిగా వెయ్యి రూపాయలు పెంచి 4000 రూపాయలను అందిస్తున్నామన్నారు. 2023 డిసెంబర్ నుండి అక్టోబర్ 2024 వరకు భర్త పెన్షన్ పొందుతూ మృతి చెందిన వారికి వితంతు పెన్షన్లను అందించి వారి కళ్ళల్లో ఆనందం చూశామన్నారు. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఓటమి ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి వైసీపీకి లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**పెనుమూరు, ఆగష్టు 01 (సూర్య న్యూస్ ప్రతినిధి):-** బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని జీడీనెల్లూరు ఎమ్మెల్యే,ప్రభుత్వవిప్ డాక్టర్ వి.ఎం.థామస్ అన్నారు.శుక్రవారం మండలంలోని తూరుప్పల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమంలో భాగంగా నూతన పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో భాగంగా సీఎం రిలీఫ్ ఫండ్ ముగ్గురుకి కలిపి పదిలక్షల ఎనభైఐదు వేల రూపాయలకు చెక్కులు పంపిణి చేసారు. అనంతరం తూరుప్పల్లి దళిత వాడలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు.ఈ సందర్భంగా ప్రజలు డ్రైనేజీ, రోడ్డుసమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే అన్నారు.కొందరు డ్వాక్రా మహిళలు చేయూత మహిళా మార్టు కోసం మా దగ్గర డబ్బులు వసూలు చేశారని,గత రెండున్నర సంవత్సరాలుగా దాదాపుగా నాలుగుకోట్ల రూపాయల వరకు టర్నోవర్ జరుగుతున్నా ఇంతవరకూ మాకు లాభాలలో వాటాకానీ,మా దగ్గర పెట్టుబడికోసం తీసుకున్న డబ్బులు కానీ ఇవ్వలేదని ఎమ్మెల్యేకి పిర్యాదు చేయడంతో స్పందించిన ఎమ్మెల్యే ఖచ్చితంగా మీ డబ్బులు మీకు తీసిస్తానని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గం ఇంచార్జి రాజేంద్రన్,జనసేన ఇంచార్జి పొన్నాయుగందర్,టీడీపీ మండలాధ్యక్షుడు రుద్రయ్య నాయుడు, టీడీపీ నాయకులు చిరంజీవిరెడ్డి, కృష్ణమూర్తినాయుడు, తలారిరెడ్డెప్ప, రాజేష్ రెడ్డి,భాస్కర్,ప్రసాద్,విశ్వనాధరెడ్డి,మనోహర్ రెడ్డి,సతీష్ రెడ్డి, అమర్నాద్, అశోక్, హరి, చిరంజీవి, పంగులూరు సురేష్ బాబు ఇంకా జనసేన నాయకులు పాల్గొన్నారు.





# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హక్కులు, ప్రయోజనాల సాధనే

# లక్ష్యంగా పని చేస్తున్నాం : ఎంపి దగ్గు మళ్ళ ప్రసాదరావు

**ఏ.పీ. సర్వతో ముఖాభివృద్ధికి కేంద్రం సహకరిస్తున్న తీరు అభినందనీయం ...చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**చిత్తూరు (ఢిల్లీ) ఆగస్టు 01( సూర్య న్యూస్ ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ హక్కులు, ప్రయోజనాల సాధనే లక్ష్యంగా.. ఏపీ కూటమి ఎంపీల బృందం పనిచేస్తుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో తెలియజేశారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీ పార్లమెంటు సమావేశాలు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ..., ఏ.పీ. సర్వతో ముఖాభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం.., శాఖల వారీగా.., అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని ఆయన శుక్రవారం ఓ ప్రకటనలో కొనియాడారు. ఇదే మోడీ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు.., ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో చిత్తూరు పార్లమెంట్ ను ప్రగతి పథం వైపు అడుగులేయించాలన్నదే తన సంకల్ప



మన్నారు. ఈ నేపథ్యంలోనే లోకసభలో ఏపీ కూటమి ఎంపీల బృందం తమ వాణిని వినిపిస్తోందన్నారు. ఏరోస్పేస్ ఇండస్ట్రీ, స్పేస్ సిటీ, పోలవరం-బనకచర్ల, హంద్రీనీవాకు సంబంధించిన అంశాలను పార్లమెంటులో లేవనెత్తి.., కార్యరూపం దాల్చేవ్విధంగా ప్రయత్నం చేస్తున్నామన్నారు. అదేవిధంగా రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులు, అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు వంటి విషయాలను ఎన్డీఏ సర్కార్ ముందుంచి, ఫలితాలను రాబట్టే దిశగా ముందుకు సాగుతున్నామని ఆయన చెప్పారు. అమరావతి అభివృద్ధికి సహకారం..,, మామిడిరైతుల సమస్యకు పరిష్కారమైన మార్గమైన మ్యాంగో బోర్డును ఏర్పాటు చేయాలనే డిమాండ్ ను కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, మామిడి రైతుల సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు, వారి కలను సాకారం చేసే దిశగా కృషి చేస్తున్నట్లు చిత్తూరు ఎంపీ వివరించారు.

## పేదరికం లో పోలీస్ ఉద్యోగం సాధించిన వినోద్ కుమార్

**వికోట, సూర్య న్యూస్ ప్రతినిధి, ఆగస్ట్ 1,** పలమనేరు నియోజక వర్గ పరిధిలోని వి కోట మండలం రాగి సంద్రం గ్రామానికి చెందిన సుబ్రమణ్యం, లక్ష్మమ్మ ల కుమారుడు సి. వినోద్ కుమార్ నేడు విడుదలైన ఆంధ్రప్రదేశ్ పోలీసు ఫలితాల్లో కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించినట్లు వినోద్ కుమార్ శుక్రవారం తెలిపారు. పేదరికం లో ఉంటూ ఇంటి వద్ద వ్యవసాయ పనులు చేసుకుంటూ పోలీసు ఉద్యోగం కోసం కష్టపడి చదివి పోలీసు ఉద్యోగ ఫలితాల్లో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించడం పట్ల వినోద్ కుమార్ ను గ్రామస్థులు, స్నేహితులు, బంధువులు తమ అభినందనలు తెలిపారు.



**ఎ పి యస్ ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం గారి ఆధ్వర్యంలో**

## ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణి పండుగ కార్యక్రమం

**కుప్పం, సూర్య న్యూస్ ప్రతినిధి, ఆగష్టు 1,** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం కుప్పం మున్సిపాలిటీ పరిధిలో గల 21 బూత్ లో లబ్ధిదారులకి ఎన్టీఆర్ భరోసా పించన్లను ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం గారు పంపిణి చేశారు.స్థానికంగా ఉన్న ప్రజల కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకొని.కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు. టీడీపీ నాయకులు మాజీ ఎంపీటీసీ వేణు గారు ,జమీర్ , జగదీష్ గారు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు .



## ఐటా ఉమెన్స్ వన్ ల్యాక్ సింగిల్స్ విన్నర్ గా లక్ష్మీ సిరి దండు

**గూడూరు,ఆగస్ట్01(సూర్య న్యూస్ ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ లో జూలై 28 నుండి ఆగస్ట్ 1 వరకు జరిగిన ఐటా (ఆల్ ఇండియా టెన్నిస్ అసోసియేషన్) ఉమెన్స్ వన్ ల్యాక్ టోర్నమెంట్లో గూడూరు పట్టణానికి చెందిన లక్ష్మీ సిరి దండు గెలు పొందారు. ఈమె క్వార్టర్ ఫైనల్స్ లో తెలంగాణకి చెందిన తానియా సా పై 6- 0, 1- 0(రిటైర్డ్) తో గెలుపొందారు. సెమీ ఫైనల్స్లో తెలంగాణకి చెందిన మనోజ్ఞ మదసు 6- 1, 2- 6, 4- 1 ( రిటైర్డ్) పై గెలుపొందింది.అదేవిధంగా ఫైనల్స్ లో తమిళనాడు కి చెందిన జోయల్ నికోల్ 6- 1, 6- 3 పై గెలుపొంది టోర్నమెంట్ విజేతగా నిలిచారు. ఈమె గతంలో పలు అంతర్జాతీయ,జాతీయ టోర్నమెంట్లో పాల్గొని పలు పతకాలను సాధించారు.




## కొత్త పేట లో వైసీపీ నుండి టీడీపీలోకి చేరికలు

**కుప్పం, సూర్య న్యూస్ ప్రతినిధి, ఆగస్టు 1,** వైఎస్ఆర్ పార్టీకి షాక్ కుప్పం మున్సిపాలిటీ కొత్తపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ అప్పు ముఖేష్ ఆధ్వర్యంలో శనివారం 67 కుటుంబాలు వైయస్సార్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరినారు. వారిని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ గారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ ప్రజలు అమితమైన ప్రేమ అభిమానాలు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పైన చూపుతున్నారని. ఆయన కూడా దానికి రెట్టింపు స్థాయిలో కుప్పం ప్రజలపై అమితమైన ప్రేమ పెట్టుకున్నారని. ఆయన చేస్తున్న అభివృద్ధిని చూసి ఈరోజు కొత్తపేటలో ఇంతమంది పార్టీలోకి చేరడం శుభ సూచికమని అభివృద్ధి, ప్రశాంతత, అవినీతి లేని పాలన కోరుకునే ప్రతి ఒక్కరు చంద్రబాబు నాయుడు గారితో నడవాలని పిలుపునిచ్చారు. రాబోయే ఆరు నెలల్లో కొత్తపేట రూపు రేఖలు మారుతాయని పేర్కొన్నారు న్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం గారు, మున్సిపల్ అధ్యక్షులు రాజకుమార్ గారు సీనియర్ నాయకులు గోపీనాథ్ గారు క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్ గారు మరియు మంజునాథ్ గారు కొత్తపేట ఇంచార్జ్ అప్పు ముకేష్ గారు టిఎన్ఎస్ఎఫ్ మునియప్ప గారు మహేంద్ర గారు తిరుమగళ్ గారు వార్డు పార్టీ అధ్యక్షులు మురళి గారు లోకేష్ గారు సుకుమార్ గారు బూత్ ఇన్చార్జులు కృష్ణ గారు రాహుల్ గారు సురేష్ గారు ఉదయ్ కుమార్ గారు తదితరులు పాల్గొన్నారు.





## 27వ వార్డు సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ

**పింఛన్లు పంపిణీ చేసిన తెదేపా నాయకులు నాలి మధుసూదన్ యాదవ్**


**గూడూరు,ఆగస్ట్01(సూర్య న్యూస్ ప్రతినిధి)** గూడూరు రెండవ పట్టణం 27వ వార్డులో సామాజిక భద్రతా పింఛన్లు ను గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ సూచనలతో స్థానిక నాయకులు నాలి మధుసూదన్ యాదవ్ వార్డులో లబ్ధి దారులకు అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా నాలి మధు సూదన్ యాదవ్ మాట్లాడుతూ 27వ వార్డు నందు నలుగురికి నూతన పింఛన్లు మంజూరు అయినవని,వాటిలో ఒకటి 15000 రూపాయలు, మిగిలినవి 4000 రూపాయల పింఛన్లు మంజూరు అయినాయని అన్నారు. ఈకార్యక్రమంలో అన్నంగి సుధాకర్, షేక్ ఆరిఫ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




# మాతమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ

**ఆలయ అభివృద్ధికి రూ.50 వేలు వితరణ**

**తిరుపతి రూరల్,ఆగస్టు 1: (సూర్య న్యూస్ ప్రతినిధి):** తిరుపతి గ్రామీణ మండలంలోని చిగురువాడ పంచాయతీ కొత్తూరు హరిజనవాడ లో వెలసిన శ్రీ మాతమ్మ కొలుపు ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం తపస్సు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో జరిపారు. అమ్మవారికి చిగురువాడ గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు వార్తాల శివ యాదవ్ కుటుంబ సభ్యులు సాంప్రదాయబద్ధంగా పట్టు వస్త్రాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే ఆలయ అభివృద్ధికి తమ సొంత నిధులు రూ.50 వేలు పినపెద్ద వెంక టరామయ్య, పెద్దలు జయరామయ్య లకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి నిరంతరం తమ వంతు సహకారాన్ని అందిస్తామన్నారు. అలాగే ప్రతి సంవత్సరం నిర్వహించే అమ్మవారి కొలుపు ఉత్సవాల్లో పట్టు వస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా ఎంచుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసులుయాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటరామయ్య,వి.బాలా యాదవ్, మల్లీశ్వర్ రెడ్డి, నాగరాజు యాదవ్, మునస్వామి, భాస్కర్ యాదవ్, నరేంద్ర,బాలా,, రఫీ, ప్రసన్న,రుద్రయ్య, బాబి, హనుమాన్ నాయక్ పాల్గొన్నారు.







EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com